మూగబోయిన ఆ స్వరం

ఇస్రో శాస్త్రవేత్త వలర్మతి మృతి..

తొలి మహిళగా ఆమె పేరిట రికార్డు..

చంద్రయాన్-3 ప్రయోగం సమయమే చివరి కౌంట్ డౌన్ 2

/manamnews
www.manamnews.com

మనం

జనం కోసం అక్షర యజ్ఞం..

అమరావతి
మంగళవారం
05-09-2023
వెల. రూ.5
● సంపుటి : 7 ● సంచిక : 242
పేజీలు : 8

AMARAVATHI | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | ANANTHAPURAM | KADAPA | HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHABUBNAGAR | WARANGAL | KHAMMAM

శ్రావణ మాసం, మంగళవారం, తిథి : షష్ఠి మ.03.46 వరకు, నక్షత్రం: భరణి, ఉ:09.00 వరకు, వర్జ్యం: సా.09.10-10.47 వరకు, దుర్ముహూర్తం: ఉ.08.33-09.23 వరకు, రాహుకాలం: మ.03.19-04.51 వరకు

అగ్రస్థానంలో విశాఖ పోర్ట్

విశాఖలో అంతర్జాతీయ క్రూయిజ్ టెర్మినల్ ప్రారంభం

టెర్మినల్‌ను ప్రారంభించిన కేంద్ర మంత్రి సోనోవాల్

పాల్గొన్న మంత్రి అమర్నాథ్, ఎంపీలు ఎంవీవీ, జీవీఎల్

పర్యాటకుల కోసం రూ.96.05 కోట్లతో నిర్మాణం

కాలుష్య రహిత విధానాలతో ఇబ్బందులు ఉండవు

అనేక రంగాల్లో గణనీయమైన ప్రగతి

9ఏళ్ల మోడీ పాలనలో దేశం పురోగతి

కేంద్ర మంత్రి సోనోవాల్

విశాఖపట్టణం, సెప్టెంబర్ 4 (మనం న్యూస్): విశాఖ పోర్టులో నూతనంగా నిర్మించిన క్రూయిస్ టెర్మినల్‌ను పోర్టులో షిపింగ్ శాఖ కేంద్ర మంత్రి సర్బానంద సోనోవాల్ ప్రారంభించారు. ప్రధాని మోదీ నేతృత్వంలో 9 ఏళ్లలో దేశంలో అనేక రంగాల్లో గణనీయమనైన అభివృద్ధి సాధించామని కేంద్ర మంత్రి సర్బానంద సోనోవాల్ అన్నారు. సాగర మాల ప్రాజెక్ట్, పోర్ట్ కనెక్టవిటీ, కోస్టల్ కమ్యూనిటీ, కోస్టల్ డెవలప్మెంట్, షిపింగ్ మీద దృష్టి పెట్టామని కేంద్ర మంత్రి అన్నారు.. విశాఖ పోర్ట్, డిసిఐ, మారి టైం యూనివర్సిటీ, వివిధ ప్రాజెక్టులపై విశాఖలో సమీక్ష నిర్వహించారు. విశాఖలో కేంద్ర మంత్రి మీడియాతో

..మిగతా 2లో

పార్లమెంట్ సమావేశాలపై కాంగ్రెస్ స్ట్రాటజీ

అనుసరించాల్సిన వ్యూహాలపై సోనియా సమీక్ష

నేడు కాంగ్రెస్ నేతలతో ప్రత్యేకంగా చర్చ

'ఇండియా' కూటమి ఎంపీలతో సమావేశం ఏర్పాటు

మరోవైపు ఇండియా నేతలతో ఖర్గే నివాసంలో చర్చలు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 4 : పార్లమెంటు ప్రత్యేక సమావేశాల్లో అనుసరించాల్సిన వ్యూహంపై కాంగ్రెస్ పార్లమెంటరీ స్ట్రాటజీ గ్రూప్ మంగళవారం సమావేశం కానుంది. దీనికి ఆ పార్టీ పార్లమెంటరీ చైర్‌పర్సన్ సోనియాగాంధీ అధ్యక్షత వహించనున్నారు. ఇదే విషయమై చర్చించేందుకు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే తన నివాసంలో 'ఇండియా' కూటమి ఎంపీలతో సమావేశం ఏర్పాటు చేశారు. ఐదు సిట్టింగ్‌లతో ఈ నెల 18 నుంచి 22 వరకు పార్లమెంటు ప్రత్యేక సమావేశాలకు ప్రభుత్వం పిలుపు నిచ్చింది. ఈమేరకు ఉభయసభల సెక్రటేరియట్‌లు నోటిఫికేషన్లు ఇచ్చాయి. ఈ ప్రత్యేక సమావేశాల్లో ప్రశ్నోత్తరాల సమయం, ప్రైవేటు మెంబర్స్ బిజినెస్ వంటివి ఉండవు. ఏడవ లోక్‌సభ 13వ సమావేశం ఐదు రోజులు జరుగుతుందని లోక్‌సభ సెక్రటేరియట్, రాజ్యసభ 261వ సమావేశాలు ఐదు రోజులు అంటే 18నుంచి 22 వరకు జరుగుతాయని రాజ్యసభ సెక్రటేరియట్ ఆ నోటిఫికేషన్‌లో పేర్కొన్నాయి. మోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఏర్పాటు చేస్తున్న పార్లమెంటు ప్రత్యేక సమావేశం ఇదే మొదటిది కావడం విశేషం. 2017 జూన్ 30న జీఎస్టీ అమలు కోసం లోక్‌సభ, రాజ్యసభ సంయుక్త సమావేశం ఏర్పాట చేసినప్పటికీ పూర్తి

..మిగతా 2లో



చంద్రయాన్ 3.. విరామ దశ

చంద్రుడిపై విక్రమ్ ల్యాండర్ పనితీరు అద్భుతం

ల్యాండర్ సేఫ్ ల్యాండింగ్‌కు మరోమారు పరీక్ష

మరోమారు పరిశీలించిన ఇస్రో శాస్త్రవేతలు

బెంగళూరు, సెప్టెంబర్ 4 : జాబిల్లిపై ప్రస్తుతానికి చంద్రయాన్ 3 పక్షం రోజుల విరామ విశ్రమ దశకు చేరుకుంది. చంద్రుడి ఉపరితలంపై పక్షం రోజుల

..మిగతా 2లో

స్టాలిన్‌ను బర్తరఫ్ చేయాల్సిందే..

ఉదయనిధి వ్యాఖ్యలపై దుమారం

ఇండియా కూటమి క్షమాపణలు చెప్పాలి

రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ మండిపాటు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 4 : సనాతన ధర్మంపై తమిళనాడు మంత్రి ఉదయనిధి స్టాలిన్ చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపుతున్నాయి. సనాతన ధర్మాన్ని డెంగీ, మలేరియాతో పోల్చి దానిని సమూలంగా నిర్మూలించాలంటూ స్టాలిన్ చేసిన వ్యాఖ్యలపై

..మిగతా 2లో

నా వ్యాఖ్యలను వక్రీకరిస్తున్నారు

సనాతన ధర్మనిర్మూలన సమర్థనీయమే

కుల విభేదాలను మాత్రమే ఖండించా.. మళ్లీ మళ్లీ అదే చేస్తా..

ఉదయ నిధి స్టాలిన్

చెన్నై, సెప్టెంబర్ 4 : సనాతన ధర్మంపై నేను చేసిన వ్యాఖ్యలపై దుమారం రేగిన వేళ తమిళనాడు మంత్రి ఉదయ నిధి స్టాలిన్ మీడియాతో మరోసారి స్పందించారు. నేను కుల భేదాలు నశించాలన్నానని, కేవలం హిందుత్వంలోనే కాకుండా అన్ని మతాల్లోనూ ఈ భేదాలు పోవాలని కోరుకుంటున్నట్లు చెప్పారు. నిన్నటి

..మిగతా 2లో

నేటి నుంచి చంద్రబాబు జిల్లాల పర్యటన

నేడు హైదరాబాద్ నుంచి బళ్లారికి చంద్రబాబు

బళ్లారిలో ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆవిష్కరించనున్న చంద్రబాబు

బాబు ష్యూరిటీ భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమం

నేడు అనంతపురం జిల్లా నుండి ప్రారంభం కానున్న పర్యటన

వివిధ వర్గాలతో చర్చా కార్యక్రమాలు, సమావేశాలు

ఏపీలో 45 రోజులపాటు చంద్రబాబు టూర్

అమరావతి, సెప్టెంబర్ 4 (మనం న్యూస్): టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు 'బాబు ష్యూరిటీ భవిష్యత్ గ్యారెంటీ' కార్యక్రమంలో భాగంగా ఈ నేటి నుంచి జిల్లాల పర్యటనలకు వెళుతున్నారు. నేటి నుంచి అనంతపురం జిల్లా రాయదుర్గం నుంచి పర్యటన ప్రారంభం అవుతుంది. 5,6,7 తేదీల్లో అనంతపురం జిల్లాలోని రాయదుర్గం, కళ్యాణదుర్గం, గుంతకల్ నియోజకవర్గాల్లో వివిధ వర్గాల ప్రజలతో చర్చా కార్యక్రమాలు, సమావేశాలు, రోడ్ షోలు, సభల్లో పాల్గొంటారు. 8, 9 తేదీల్లో కర్నూలు జిల్లాలో చంద్రబాబు నాయుడు పర్యటన ఉంటుంది. ముందుగా హైదరాబాద్ నుంచి మధ్యాహ్నం 1 గంటకు బళ్లారి చేరుకోనున్న చంద్రబాబు నాయుడు అక్కడ తెలుగు ప్రజలు ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తారు. అనంతరం రాయదుర్గం

..మిగతా 2లో

హిందూ మతంపై బురదజల్లే యత్నాలు

ఇండియా కూటమి నేతల తీరు ఆందోళనకరం

ఇండియా నేతలు హిందూ మనోభావాలను దెబ్బ తీస్తున్నారు

ఇండియా పేరు పెట్టుకోవడానికి విపక్ష కూటమికి నైతిక హక్కు లేదు

ఓటు బ్యాంకు రాజకీయాలకు ఉదయ మాటలు నిదర్శనం

ఉదయనిధి వ్యాఖ్యలపై మండిపడ్డ పురంధేశ్వరి

అమరావతి, సెప్టెంబర్ 4 (మనం న్యూస్): సన్నాతన ధర్మంపై తమిళనాడు మంత్రి ఉదయ్ నిధి స్టాలిన్ చేసిన వ్యాఖ్యలపై ఏపీ బీజేపీ చీఫ్ దగ్గుబాటి పురంధేశ్వరి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ట్విట్టర్ వేదికగా స్పందిస్తూ... భారత రాజ్యాంగం ద్వారా ప్రమాణం చేసిన మంత్రి ఉదయ్‌స్టాలిన్, సనాతాన ధర్మాన్ని దోమల నిర్మూలన చర్యతో పోల్చి నిర్మూలించాలని తన ఆకాంక్షను వ్యక్తం చేయడం హేయమైన చర్య.. రాజ్యాంగ విరుద్ధం. అదే వేదికపై, తమిళనాడులోని హిందూ మతపరమైన మరియు ధర్మాదాయ సంస్థలకు బాధ్యత వహించే పీకే శేఖర్‌బాబు ఎటువంటి అభ్యంతరం చెప్పకుండా మౌనంగా ఉండడాన్ని దేనికి సంకేతం అంటూ

..మిగతా 2లో

రాష్ట్రంలో జగనన్న విద్యుత్ కోతల పథకం

ఇక పరిశ్రమలకు కూడా కష్టకాలం వచ్చేసింది

విద్యుత్ సరఫరాలో భారీ కోతలు

వారానికోరోజు పవర్ హాలిడే ప్రకటించి పరిశ్రమల నడ్డి విరుస్తున్న ప్రభుత్వం : గంటా శ్రీనివాసరావు 2

బాబు జీవితమంతా కుట్రలు, కుతంత్రాలే

వ్యవస్థలను మేనేజ్ చేయడం వెన్నతో పెట్టిన విద్య

ఐటిశాఖనే మోసం చేసినా నోరు మెదపడం లేదు

మంత్రి గుడివాడ అమర్నాథ్ ఆరోపణలు

విశాఖపట్టణం, సెప్టెంబర్ 4 (మనం న్యూస్): చంద్రబాబు జీవితం అంతా కుట్రలు, కుతంత్రాలు, మోసాలు, వెన్నుపోటులతో సాగిందంటూ మంత్రి గుడివాడ అమర్నాథ్ ఆరోపించారు. వ్యవస్థలను మేనేజ్ చేయడంలో చంద్రబాబును మించిన వాళ్లు ఎవరూ ఉండరని వ్యాఖ్యానించారు. ఈసారి నేరుగా ఐటీ శాఖనే చంద్రబాబు ప్రజలను మోసం చేశాడంటూ, పెద్ద ఎత్తున స్కాం చేసి

..మిగతా 2లో

పంచ రథోత్సవంపై శ్రీ ప్రహ్లాద రాయలు

ఉత్సవాలకు సర్వసమర్పనోత్సవం

ముగిసిన శ్రీ రాఘవేంద్రుని 352వ సప్త ఆరాధన మహోత్సవాలు

మంత్రాలయం, సెప్టెంబర్ 4 (మనం న్యూస్) : తుంగా తీరంలో వెలసిన జగద్గురువు శ్రీ రాఘవేంద్ర స్వామి పూర్వావతారమైన

..మిగతా 2లో

మంచిమాట

కోట్లు కూడబెట్టి
కడుపునిండా
తినలేని వారి కంటే
కష్టాన్ని నమ్ముకుని
కడుపునిండా తినేవారే
అదృష్టవంతులు.

శుభోదయం

చంద్రయాన్ 3.. విరామ దశ

(మొదటిపేజీ తరువాయి)

పగటిరోజులు దాటి ఇప్పుడు చీకటి రోజుల అవస్థ ఆరంభమైంది. దీనితో ఒక్కరోజు ముందు ప్రజ్ఞాన్ రోవర్ ఆదివారం సెంచరీ కదలిక తరువాత పూర్తిగా నిద్రావస్థలోకి జారుకుంది. కాగా సోమవారం విక్రమ్ ల్యాండర్ కూడా ఇదే దశకు చేరింది. చంద్రుడిపై అత్యంత కీలకమైన ప్రయోగాలు నిర్వహించే, డేటాను, ఫోటోలను పంపించే టూల్స్ ల్యాండర్, రోవర్లు ఇప్పుడు స్లీప్ దశకు చేరాయని ఇస్రో ప్రకటించింది. చంద్రుడిపై తిరుగుతున్న ల్యాండర్‌కు ఆదేశాలు ఇవ్వడంతో మరోమారు సేఫ్ ల్యాండింగ్ ప్రక్రియను ఇస్రో శాస్త్రవేతలు పరిశీలించారు. తాజాగా విక్రమ్ ల్యాండర్‌పై ఒక చిన్న ప్రయోగం చేశారు. హాప్ ప్రయోగంలో భాగంగా ల్యాండర్‌కు ఆదేశాలు ఇవ్వగా.. అది దాని ఇంజిన్లను మండించింది. సుమారు 40 సెంటిమీటర్ల వరకు గాల్లోకి లేచి, కొద్ది దూరంలో సురక్షితంగా ల్యాండ్ అయ్యింది. ఈ ఎక్స్‌పరిమెంట్ విజయవంతమైన నేపథ్యంలో.. విక్రమ్ జాబిల్లిపై మరోసారి సాఫ్ట్ ల్యాండింగ్ అయ్యిందని ట్విటర్ మాధ్యమంగా ఇస్రో వెల్లడించింది.విక్రమ్ ల్యాండర్ చంద్రునిపై మరోసారి సురక్షితంగా ల్యాండ్ అయ్యింది. తన మిషన్‌లో భాగంగా విక్రమ్ ల్యాండర్ నిర్దేశించిన లక్ష్యాలను మించి అద్భుత పనితీరుని ప్రదర్శించింది. ఇది ఇప్పుడు హాప్ ఎక్స్‌పరిమెంట్‌ని విజయవంతంగా పూర్తి చేసింది. మేము ఇచ్చిన ఆదేశాలకు అనుగుణంగా విక్రమ్ ల్యాండర్ తన ఇంజిన్లను మండించి.. 40 సెంటిమీటర్ల వరకు గాల్లోకి లేచి, 30 నుంచి 40 సెంటిమీటర్ల దూరంలో సేఫ్‌గా ల్యాండ్ అయ్యిందని అంటూ ఇస్రో సంస్థ ట్వీట్ చేసింది. ఈ ప్రయోగం తర్వాత అన్ని వ్యవస్థలు సక్రమంగా పని చేస్తున్నాయని తెలిపింది. ర్యాంప్, ఛాస్ట్, ఇల్సా పేలోడ్స్‌ని తిరిగి అమర్చబడ్డాయని వెల్లడించింది. ఈ ప్రయోగం హ్యూమన్ మిషన్స్‌కి పనికొస్తుందని ఇస్రో చెప్పుకొచ్చింది. ఈ ట్వీట్‌కి ల్యాండర్ సాఫ్ట్ ల్యాండింగ్ వీడియోని కూడా జత చేసింది. ఇదే సమయంలో మరో ట్వీట్‌లో ఇస్రో కీలక అప్డేట్ ఇచ్చింది. విక్రమ్ ల్యాండర్ నేడు 08:00 గంటలకు స్లీప్ మోడ్‌లోకి వెళ్లనుందని.. అంతకుముందు ఛాస్ట్, రంభఎల్పీ, ఇల్సా పేలోడ్స్ కొత్త ప్రాంతంలో ప్రయోగాలు నిర్వహిస్తాయని.. సేకరించిన డేటాను భూమికి చేరవేస్తాయని తెలిపారు. ప్రస్తుతానికి పేలోడ్స్ స్విచ్ ఆఫ్ చేయబడ్డాయని, ల్యాండర్ రిసీవర్స్ మాత్రం ఆన్‌లోనే ఉంచడం జరిగిందని ఇస్రో పేర్కొంది. సోలార్ పవర్ తగ్గి, బ్యాటరీ అయిపోయాక.. ప్రజ్ఞాన్ రోవర్ పక్కనే ల్యాండర్ నిద్రలోకి జారుకుంటుందన్నారు. సెప్టెంబర్ 22వ తేదీన ఈ రెండూ తిరిగి మేల్కొంటాయని ఆశిస్తున్నామని ఇస్రో ఆశాభావం వ్యక్తం చేసింది. ఈ ట్వీట్‌కి హోప్ ఎక్స్‌పరిమెంట్‌కి ముందు, ఆ తర్వాత ల్యాండర్ ఇమేజర్1 కెమెరా తీసిన ఫోటోలను జోడించింది.

స్టాలిన్‌ను బర్తరఫ్ చేయాల్సిందే..

(మొదటిపేజీ తరువాయి)

బీజేపీ సహా హిందూ సంఘాలు మండిపడుతున్నాయి. అయితే ఉదయనిధి స్టాలిన్‌ను ప్రతిపక్షాలు వెనకేసుకు వచ్చాయి. ప్రతి వ్యక్తికి వాక్ స్వాతంత్ర్యం ఉంటుందని గుర్తు చేశాయి. సనాతన ధర్మంపై ఉదయనిధి స్టాలిన్ చేసిన వ్యాఖ్యలపై రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ మండిపడ్డారు. కాంగ్రెస్ నేతలు ఈ వ్యాఖ్యలపై ఎందుకు స్పందించడం లేదని ఆయన ప్రశ్నించారు. రాజస్థాన్‌లో బీజేపీ పరివర్తన్ యాత్ర మూడో విడత ప్రారంభం సందర్భంగా జైసల్మేర్‌లో సోమవారం జరిగిన బహిరంగ సభలో రాజ్‌నాథ్ పాల్గొన్నారు. సనాతన ధర్మాన్ని అవమానించినందుకు ఇండియా ఫ్రంట్ నేతలు క్షమాపణలు చెప్పాలని, లేదంటే దేశం వారిని క్షమించదని రక్షణ మంత్రి అన్నారు. మరోవైపు నాతన ధర్మంపై అనుచిత వ్యాఖ్యలు చేసిన తమిళనాడు మంత్రి ఉదయనిధి స్టాలిన్‌ను అరెస్ట్ చేయాలని భారతీయ జనతా పార్టీ(బీజేపీ) డిమాండ్ చేసింది. సనాతన ధర్మం సామాజిక న్యాయానికి విరుద్ ధమని ఆరోపించిన ఉదయనిధి స్టాలిన్‌ను వెంటనే మంత్రి పదవి నుంచి బర్తరఫ్ చేయాలని కేంద్ర వ్యవసాయశాఖ సహాయమంత్రి శోభా కరంద్లాజే డిమాండ్ చేశారు. సీఎం స్టాలిన్ కుమారుడు ఇలా మాట్లాడడం బాధగా అనిపించిందన్న ఆమె.. ఉదయనిధిని మంత్రివర్గం నుంచి తప్పించి కఠినచర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

నా వ్యాఖ్యలను వక్రీకరిస్తున్నారు

(మొదటిపేజీ తరువాయి)

కార్యక్రమంలో నేను ఏదైతే చెప్పానో.. దాన్నే మళ్లీ చెప్తున్నా. కులం అనేది నశించాలి. అది ఏ మతంలో ఉన్నా..' అని స్టాలిన్ అన్నారు. ఇండియా కూటమిని చూసి భాజపా భయపడుతోంది. దాన్నుంచి దృష్టి మరల్చడానికే ఇవన్నీ చేస్తోంది. ప్రధాని మోదీ పదే పదే 'కాంగ్రెస్ ముక్త్ భారత్' అంటూ ఉంటారని, అంటే కాంగ్రెస్‌ను చంపేయమని అర్థమా?'' అని ఉదయనిధి స్టాలిన్ ప్రశ్నించారు. తన వ్యాఖ్యలను బీజేపీ వక్రీకరించి తప్పుడు ప్రచారం చేస్తోందని విమర్శించారు. తనపై ఎలాంటి కేసులు పెట్టినా భయపడబోనన్నారు. మరోవైపు ఉదయ నిధి స్టాలిన్ వ్యాఖ్యలపై దేశవ్యాప్తంగా తీవ్ర దుమారం కొనసాగుతోంది. ఉదయనిధి వ్యాఖ్యలపై 'ఇండియా' కూటమి క్షమాపణ చెప్పాలని రక్షణ మంత్రి రాజ్నాథ్ సింగ్ డిమాండ్ చేశారు. ఆయన 'స్టాలిన్' కాదు 'హిట్లర్' అంటూ కర్ణాటక మాజీ సీఎం బసవరాజ్ బొమ్మై విమర్శించారు. ఉదయనిధి వ్యాఖ్యలు వ్యక్తిగత విషయమని కాంగ్రెస్ పేర్కొంది. ఎవరి మనోభావాలూ దెబ్బతీసేలా ఎవరూ వ్యవహరించకూడదంటూ పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ హితవుపలికారు.

మూగబోయిన ఆ స్వరం

బెంగళూరు/నెల్లూరు, సెప్టెంబర్ 4 (మనం న్యూస్): భారత అంతరిక్ష సంస్థ(ఇస్రో).. ఇప్పుడు ఎక్కడా విన్నా ఇస్రో పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. అయితే ఇస్రో ప్రాజెక్ట్ లాంచింగ్ సందర్భంగా కౌంట్ డౌన్ చదువుతూ ఒక మహిళ గొంతు వినపడుతుంది. కాగా, ఆ స్వరం మూగబోయింది. ఇస్రో ప్రతీ ప్రాజెక్ట్‌ల్లో కౌంట్ డౌన్ వినిపించే గొంతు ఇక మళ్లీ వినపడదు. కౌంట్ డౌన్ చదివే ఇస్రో శాస్త్రవేత్త వలర్మతి తుదిశ్వాస విడిచారు. వివరాల ప్రకారం.. వరుస విజయాలతో ఎంతో ఆనందంతో ఉన్న ఇస్రో శాస్త్రవేతల బృందంలో విషాద ఘటన చోటుచేసుకుంది. ఇస్రో ప్రయోగాలకు కౌంట్ డౌన్ వాయిస్ అందించే శాస్త్రవేత్త వలర్మతి కన్నుమూశారు. గుండెపోటుతో వలర్మతి మృతిచెందినట్టు వైద్యులు తెలిపారు. ఈ క్రమంలో ఆమె మృతి పట్ల ఇస్రో శాస్త్రవేత్తలు సంతా పం వ్యక్తం చేశారు. అయితే, శాస్త్రవేత్త వలర్మతి.. చంద్రయాన్-3 లాంచ్ సమయంలోనూ ఆమెనే స్వరాన్ని అందించారు. అదే ఆమె వాయిస్ వినిపించిన చివరి మిషన్. ఇస్రోలో ఆమెను వలర్మతి మేడం అని పిలుస్తారు. వలర్మతి మరణం నేపథ్యంలో ప్రముఖులు, ఇస్రో శాస్త్రవేత్తలు సోషల్ మీడియా ద్వారా సంతాపాన్ని తెలుపుతున్నారు.

1959లో తమిళనాడులోని అరియలూర్‌లో జన్మించిన వలార్మతి 1984లో ఇస్రోలో సైంటిస్ట్‌గా చేరారు. మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం పేరుతో ఏర్పాటు చేసిన పురస్కారాన్ని మొదటిసారిగా 2015లో వాలార్మతి అందుకున్నారు.

అగ్రస్థానంలో విశాఖ పోర్ట్

(మొదటిపేజీ తరువాయి)

మాట్లాడుతూ.. దేశ వ్యాప్తంగా 802 సాగర మాల ప్రాజెక్ట్ 5.6 లక్షల కోట్లుతో చేపట్టాం, పోర్టులు, మారిటైం బోర్డు ద్వారా ఈ అభివృద్ధి నిర్దేశిరచాం అన్నారు. ఒక్క ఏపీలోని 113 ప్రాజెక్టులకు 1.23 లక్షల కోట్లు కార్యకలాపాలు చేస్తున్నామని తెలిపారు. ఇందులో ఇప్పటికే 36 ప్రాజెక్టులు పూర్తి కాగా, వీటి విలువ 32,210 కోట్లు అన్నారు. సాగర మాల ప్రాజెక్ట్‌లో భాగంగా విశాఖ పోర్ట్ ఆధునికరణలో భాగంగా ఇంటర్నేషనల్ క్రూయిజ్ టెర్మినల్ ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. కోస్టల్ క్రూయిజ్ అభివృద్ధి చేస్తాం. జాతీయ, అంతర్జాతీయ క్రూయిజ్ కార్యకలాపాలకు అనుకులంగా ఉంటుందన్నారు. విశాఖ నుంచి చెన్నై, విశాఖ కలకత్తా, విశాఖ ముంబయి గోవాకు, విశాఖ కాండ్ల విహార యాత్ర, ప్రయాణ అవకాశాలు వస్తాయని, ద్వారా ఉపాధి అవకాశాలు వస్తాయన్నారు. వీటితో పాటు ఆయిల్ బాట్, ట్రక్ పార్కింగ్ టెర్మినల్‌ను ప్రారంభించనున్నారు. కాలుష్య రహిత నగరంగా విశాఖను తీర్చి దిద్దుతాం. కార్గో ట్రాన్స్ పోర్ట్ విస్తరిస్తున్నాము. వైజాగ్ పోర్ట్ సాంకేతిక ఆధునిక పరిజ్ఞానం అభివృద్ధి చేశామన్నారు. విశాఖ పోర్ట్‌ను మోడరనైజేషన్ మెకనైజాషన్ అభివృద్ధి పరుస్తాం. విశాఖ నుంచి 2030 నాటికి 1 మిలియన్ కంటైనర్లు రవాణా లక్ష్యం నిర్దేశిరచుకున్నట్లు కేంద్ర మంత్రి సోనోవాల్ తెలిపారు. విశాఖ పోర్ట్ అభివృద్ధి స్థానిక ప్రజల సహకారంతో సాధ్యం అవుతోంది. విశాఖను కాలుష్య రహిత నగరంగా తీర్చిదిద్దుతామని చెప్పారు. తూర్పు తీర ప్రాంతం విశాఖలో కేంద్ర షిప్పింగ్, పోర్ట్స్ మంత్రిత్వ శాఖతో పాటు టూరిజం శాఖ సంయుక్త సహకారంతో నూతనంగా నిర్మించిన క్రూయిజ్ టెర్మినల్‌ను కేంద్ర మంత్రి సర్బానంద్ సోనోవాల్ ప్రారంభించారు. సుమారు 100 కోట్ల రూపాయల నిధులతో అంతర్జాతీయ ప్రమాణాలతో ఈ టెర్మినల్‌ను ఏడాది కాలంలో నిర్మించారు. ఇప్పటికే పోర్ట్ కార్యకలాపాల్లో అగ్రగామిగా ఉన్న విశాఖ పోర్ట్ ఇకపై క్రూయిజ్ పర్యాటకులకూ సేవలందించనుంది. ఏడాది క్రితం అంతర్జాతీయ ప్రసిద్ధ కార్డిలియా క్రూయిజ్ సంస్థ విశాఖ నుంచి చెన్నైకి పాండిచ్చేరి మీదుగా అత్యంత విలావంతమైన క్రూయిజ్‌లను నడిపింది. ఆ సమయంలో టెర్మినల్ లేక, సరైన వసతులు లేక, పార్కింగ్ లేక అనేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వచ్చింది. దీంతో తొలిసారిగా తూర్పు తీరప్రాంతంలో విశాఖలో 100 కోట్ల వ్యయంతో క్రూయిజ్ టెర్మినల్‌ను నిర్మించాలని తలపెట్టింది. ఏడాది కాలం తీసుకుని నిర్మాణం పూర్తి చేసుకున్న ఈ టెర్మినల్ ను కేంద్ర పోర్టులు, షిప్పింగ్ శాఖ మంత్రి శర్బానంద సోనోవాల్ ప్రారంభించారు. ఈ టెర్మినల్ నిర్మాణంతో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న విశాఖ నగర ప్రతిష్ట మరింత పెరగనుంది. అంతర్జాతీయ విమానాశ్రయం కూడా ఉండడంతో వివిధ దేశాల పర్యాటకులు క్రూయిజ్‌లో వచ్చి విశాఖ నగరంలో పర్యటించే అవకాశం ఉంటుంది. దీన్ని దృష్టిలో ఉంచుకుని క్రూయిజ్ టెర్మినల్‌లో అన్ని ఏర్పాట్లు చేశారు. పోర్టులోని గ్రీన్ చానల్ బెర్త్‌లో 100 కోట్లతో నిర్మించిన ఈ క్రూయిజ్ టెర్మినల్‌లో క్రూయిజ్ షిప్స్‌తోపాటు భారీ కార్గో నౌకల హ్యాండ్లింగ్‌కు అనుగుణంగా తీర్చిదిద్దారు. ఒక్కసారిగా 2000 మంది పర్యాటకులకు సేవలందించే విధంగా 2,500 చదరపు మీటర్లతో టెర్మినల్ బిల్డింగ్, అడ్మినిస్ట్రేటివ్ బిల్డింగ్, ఫారిన్ ఎక్స్‌ఛేంజ్ కరెన్సీ కౌంటర్, గ్యాంగ్ వే, రెస్టారెంట్, స్పెషల్ లాంజ్, షాపింగ్, రెస్ట్ రూమ్స్, టూరిజం ఆపరేటర్స్ కౌంటర్లు ఏర్పాటు చేసే విధంగా నిర్మాణం చేశారు. క్రూయిజ్‌లో ప్రయాణించే అంతర్జాతీయ పర్యాటకుల తనిఖీల నిమిత్తం ప్రత్యేకంగా ఇమ్మిగ్రేషన్, కస్టమ్స్ క్యాబిన్స్, పర్యాటకులు సేదతీరేందుకు టూరిస్ట్ లాంజ్‌లు. ఉన్నాయి. టెర్మినల్ పార్కింగ్ ప్రాంతంలో 7 బస్సులు, 70 కార్లు, 40 బైక్‌ల పార్కింగ్ కు అవసరమైన ఏర్పాట్లు చేశారు. గంటకు 200 కిలోమీటర్ల వేగంతో వీచే బలమైన గాలులను సైతం తట్టుకునేలా షోర్ ప్రొటెక్షన్ వాల్ కూడా ఇందులో నిర్మిస్తున్నారు. సాధారణంగా రెగ్యులర్ బెర్త్ 180 మీటర్ల పొడవు కాగా, ఈ టెర్మినల్‌లో 330 మీటర్ల భారీ పొడవైన క్రూయిజ్ బెర్త్ నిర్మాణం. 5 మీటర్ల వెడల్పు, 9.50 మీటర్ల డ్రెడ్జ్ డెప్త్ తో బెర్త్ నిర్మాణం జరిగింది. అందువల్ల క్రూయిజ్ రాని సమయంలో సరుకు రవాణా చేసే భారీ కార్గో నౌకలను కూడా ఈ బెర్త్‌లోకి అనుమతించేలా డిజైన్ చేశారు. దేశంలో ప్రస్తుతం క్రూయిజ్ టూరిజం కు విస్తృత అవకాశాలు ఉన్నాయి. ప్రస్తుతం 7.1 యూఎస్ బిలియన్ డాలర్ల మార్కెట్ ఉందనీ ఒక అంచనా. వచ్చే పదేళ్లలో ఇది 12.1 బిలియన్ డాలర్లకు పెరుగుతుందని అంచనా. ప్రపంచవ్యాప్తంగా క్రూయిజ్ రంగం 1.17 మిలియన్ల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించగా దేశంలో, ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌లోనూ ఈ రంగంలో ఉపాధి అవకాశాలు పెరిగేందుకు అవకాశాలు పుష్కలంగా ఉన్నాయన్నది ఒక నివేదిక. రాష్ట్రంలోని తీర ప్రాంతాల్లో అద్భుతమైన సందర్శనీయ ప్రాంతాలు ఉన్నాయి, క్రూయిజ్ సేవలు ప్రారంభమైతే రాష్ట్రంలో ఇంటర్నేషనల్ టూరిజం గణనీయంగా పెరిగే అవకాశాలు ఉన్నాయన్న నేపథ్యంలోనే కేంద్ర టూరిజం శాఖా మంత్రిగా ఉన్న కిషన్ రెడ్డి శరవేగంగా ఈ నిర్మాణాన్ని పూర్తి చేయించారు.

విశాఖలో చరిత్రలో క్రూయిజ్ టెర్మినల్ ఓ మైలురాయి

ఈ సందర్భంగా మంత్రి గుడివాడ అమర్నాథ్ మాట్లాడుతూ.. విశాఖలో చరిత్రలో క్రూయిజ్ టెర్మినల్ ఒక మైలురాయి అని పేర్కొన్నారు. టూరిజం అభివృద్ధి చెందడానికి క్రూయిజ్ ఎంతోగానో దోహదం పడుతుందన్నారు. రాష్ట్ర అభివృద్ధిలో పోర్టులు కీలక భూమిక పోషిస్తున్నాయన్నారు. త్వరలో విశాఖకు జాతీయ, అంతర్జాతీయ క్రూయిజ్లు రాబోతున్నాయని రాజ్యసభ ఎంపీ జీవీఎల్ నర్సింహారావు అన్నారు. విశాఖ అభివృద్ధిలో కేంద్ర ప్రభుత్వ పాత్ర విశేషమైనదని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో విశాఖ మరింత అభివృద్ధి చెందబోతుందని.. ఇందుకు ప్రధాని నరేంద్ర మోదీకి ధన్యవాదాలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్, ఎంపీలు ఎంవీవీ సత్యనారాయణ, డాక్టర్ సత్యవతి, ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, విశాఖ మేయర్ హరివెంకటకుమారి, తదితరులు పాల్గొన్నారు.

బాబు జీవితమంతా కుట్రలు, కుతంత్రాలే

(మొదటిపేజీ తరువాయి)

కోట్లలో డబ్బులు కొట్టేశాడని నోటీసులు జారీ చేస్తే.. ఆయన స్పందించక పోవడం దారుణం అన్నారు. కనీసం తాను ఇది చేయలేదని కూడా అనట్లేదంటేనే.. ఆయన తప్పు చేసినట్లు అర్థం అవుతోందని వ్యాఖ్యానించారు. టీడీపీ అధినేత చంద్రబాబుకు ఐటీ శాఖ నోటీసులు ఇచ్చిన విషయంపై అనేక పేపర్లు, ఛానెళ్లలో వార్తలు వస్తున్నప్పటికీ.. ఆయన ఇప్పటికీ ఎందుకు స్పందించడం లేదో తెలియదని మంత్రి గుడివాడ అన్నారు. తనతో పాటు రాష్ట్ర ప్రజలు అందరూ బాబు సమాధానం కోసం వేచి చూస్తున్నారని అన్నారు. అలాగే చంద్రబాబు చరిత్రే ఓ చీకటి చరిత్ర అంటూ విమర్శించారు. దీని గురించి ఎవరికీ కొత్తగా చెప్పాల్సిన అవసరం లేదన్నారు. ఆయన ఆర్థికంగా, రాజకీయంగా ఎదిగినటువంటి తీరు చూస్తేనే ఈ విషయం అర్థం అవుతుందంటూ చెప్పుకొచ్చారు. తీగ లాగితే డొంకంతా కదిలినట్లు.. ఈ ఒక్క స్కాం ద్వారా చంద్రబాబు చేసిన అనేక స్కాంలు బయట పడతాయని మంత్రి గుడివాడ అమర్నాథ్ చెప్పుకొచ్చారు. వీటి నుంచి ఆయన తప్పించుకోలేరంటూ కామెంట్లు చేశారు. 118 కోట్ల స్కాం చేశారంటూ ఐటీ శాఖ మొత్తం 46 పేజీలతో ఆగస్టు 4వ తేదీన నోటీసులు జారీ చేసిందని వివరించారు. అలాగే వీటికి ఏమాత్రం సంబంధం లేకుండా చంద్రబాబు ఇన్ కమ్ టాక్స్ ఆఫీసుకు నాలుగు లేఖరు రాశారని అన్నారు. వాళ్లు నోటీసులు ఇస్తే ఈయన స్పందించి మాట్లాడాల్సింది పోయి ఈ లేఖలు రాయడం ఏటంటూ ప్రశ్నించారు. నా పేరు మీకెవరు చెప్పారు, మీరెవరు అసలు నాకు నోటీసులు ఇవ్వడానికి అంటూ చంద్రబాబు లేఖలో పేర్కొన్న విషయాలు చూస్తుంటే తనకు చాలా ఆశ్చర్యంగా అనిపిస్తోందని అన్నారు. చంద్రబాబు లేఖల ద్వారా అడిగిన అన్ని ప్రశ్నలకు ఐటీ అధికారులు సమాధానం చెప్పారని వివరించారు. ఈ కేసు నుంచి చంద్రబాబు అస్సలే తప్పించుకోలేరని స్పష్టం చేశారు. అలాగే చంద్రబాబు నాయుడు అనే వ్యక్తి స్కిల్డ్ క్రిమినల్ అని, అన్ స్కిల్డ్ పొలిటీషియన్ అంటూ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. స్కాంల ద్వారా చంద్రబాబు దోచేసిన డబ్బు మొత్తాన్ని రికవరీ చేసి రాష్ట్ర ఖజానాకు తీసుకొస్తామని వివరించారు. అలాగే ఈ కేసులో బాబుకు సహకరించిన ఆయన కుమారుడు నారా లోకేష్ పేరు కూడా నోటీసుల్లో ఉందని మంత్రి గుడివాడ అమర్నాథ్ అన్నారు. రాష్ట్రంలో టీడీపీ హయాంలో చేపట్టిన అన్ని సంక్షేమ పథకాల్లో చంద్రబాబు డబ్బును దోచేశారని ఆరోపించారు. అలాగే ఈడీ కూడా ఇందులో జోక్యం చేసుకుని ఈ కేడీని పట్టుకోవాలి అనేదే వైఎస్సార్సీపీ డిమాండ్ అంటూ మంత్రి పేర్కొన్నారు.

రాష్ట్రంలో జగనన్న విద్యుత్ కోతల పథకం

విశాఖపట్నం, సెప్టెంబర్ 4 (మనం న్యూస్): రాష్ట్రంలో జగనన్న విద్యుత్ కోతల పథకం అమలు చేస్తున్నారని, ఇక పరిశ్రమలకు కూడా కష్టకాలం వచ్చేసిందని మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు ట్విటర్ వేదికగా విమర్శించారు. విద్యుత్ సరఫరాలో భారీ కోతలు విధిస్తూ, వారానికోరోజు పవర్ హాలిడే ప్రకటించి పరిశ్రమల నడ్డి విరుస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో పరిశ్రమలపై నాలుగున్నరేళ్లుగా పిడుగులు పడుతూనే ఉన్నాయన్నారు. పరిశ్రమలను వైసీపీ ప్రభుత్వానికి డబ్బులు కట్టే సంస్థలుగానే చూస్తున్నారు తప్ప.. అవి కొన్ని లక్షల మందికి ఉపాధి కల్పిస్తున్నాయని, వాటిని కాపాడుకోవాలన్న ఆలోచనే లేదని విమర్శించారు. కరెంట్ ఛార్జీలను ఇష్టమొచ్చినట్లుగా పెంచడంతో ఫెర్రో అల్లాయిస్ పరిశ్రమలు దాదాపుగా మూతపడ్డాయని, ఇప్పుడు ఇతర పరిశ్రమలకూ అదే పరిస్థితి తీసుకొస్తున్నారని విమర్శించారు. ఇబ్బందికర పరిస్థితులు ఎదురైనప్పుడు సహజంగా పరిశ్రమలకు ఏప్రిల్, మే నెలల్లో పవర్ హాలిడే ప్రకటిస్తారు. కానీ సెప్టెంబరు తొలి వారంలోనే ఈ విధానాన్ని అమలు చేయడం వైసీపీ ప్రభుత్వ చేతకాని, అసమర్థ పాలనకు నిదర్శనం. ఇప్పుడే ఇలాంటి పరిస్థితి ఉంటే భవిష్యత్తులో ఇంకా ఎలాంటి దారుణాలు ఎదుర్కోవాల్సి వస్తుందో! సీఎం గారూ.. మీరు అధికారంలోకి వచ్చినప్పటి నుంచి 9 సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచి ప్రజలపై రూ.వేల కోట్ల భారం వేశారు. పంట చేతికి వచ్చే సమయానికి విద్యుత్ సరఫరా అస్తవ్యస్తంగా ఉందని రైతులు ఆందోళన చెందుతున్నారు.

రైతులకు ఇస్తానన్న 9 గంటల కరెంట్ను కూడా సక్రమంగా ఇవ్వకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నా రు. రాష్ట్ర విభజన తరువాత 22 మిలియన్ యూనిట్లు లోటు ఉన్న రాష్ట్రాన్ని అప్పటి సీఎం చంద్రబాబు తన అనుభవంతో సర్ ప్లస్ చేసి ప్రతి ఇంటికి 24 గంటలు, పరిశ్రమలకు 24/7 కరెంట్ అందించారు. మీరు అధికారంలోకి రాకముందు సర్ప్లస్లో ఉన్న విద్యుత్ ఇప్పుడెందు కు అస్తవ్యస్తంగా మారిందో శ్వేతపత్రాన్ని విడుదల చేయగలరా? మీ అసమర్థ పాలన వల్ల కేవలం విద్యుత్ వ్యవస్థ మాత్రమే కాకుండా అన్ని విభాగాల్లో రాష్ట్రం భ్రష్టు పట్టిపోయింది. మీరు తగిన మూల్యం చెల్లించుకునే రోజులు దగ్గరలోనే ఉన్నాయి అని ట్విటర్ వేదికగా గంటా శ్రీనివాసరావు ఆగ్రహం వ్యక్తం చేశారు.

పార్లమెంట్ సమావేశాలపై కాంగ్రెస్ స్ట్రాటజీ

(మొదటిపేజీ తరువాయి)

స్థాయిలో ఉభయ సభలు వేర్వేరుగా ఐదు రోజుల పాటు సమావేశం కానుండటం ఇదే ప్రథమం. వచ్చే ఏడాది లోక్‌సభ ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో కీలకమైన బిల్లులు ప్రవేశపెట్టవచ్చనే ఊహాగానాలు బలంగా వినిపిస్తున్నాయి. జమిలి ఎన్నికల బిల్లు, మహిళా రిజర్వేషన్ బిల్లు తెచ్చే అవకాశం ఉందని వినిపిస్తుండగా, ఈ రెండూ రాజ్యాంగ సవరణ బిల్లులు కావడంతో ఉభయసభల్లో మూడింట రెండు వంతుల మంది సభ్యుల మద్దతు అవసరమవుతుంది. పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో ఎలాంటి వ్యూహం అనుసరించాలనే అంశాలపై కాంగ్రెస్ పార్టీ కసరత్తు చేస్తోంది. సెప్టెంబర్ 18 నుంచి 22వ తేదీ వరకు ఐదు రోజులపాటు పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు నిర్వహించాలని కేంద్రం నిర్ణయించింది. పార్టీ స్ట్రాటజీ ఎలా ఉండాలి అదే దానిపై చర్చించబోతోంది కాంగ్రెస్ పార్టీ. ఇందు కోసం.. పార్టీ పార్లమెంటరీ వ్యూహ కమిటీతో కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ చైర్‌పర్సన్ సోనియా గాంధీ సమావేశం కానున్నారు. మంగళవారం సాయంత్రం 5 గంటలకు పార్లమెంటరీ స్ట్రాటజీ టీమ్‌తో భేటీ అవుతారు. పార్లమెంట్ స్పెషల్ సెషన్‌లో అనుసరించాల్సిన వ్యూహంపై.. పార్టీ పార్లమెంటరీ వ్యూహ కమిటీతో చర్చిస్తారు. ఇక, ఏఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కూడా.. ఇండియా కూటమి నేతలతో భేటీ కానున్నారు. ఇటీవల ఇండియా కూటమిలోని పలు పార్టీలు ఫ్లోర్ లీడర్లను నియమించాయి. వీరితో ఖర్గే సమావేశం కానున్నారు. రాత్రి 7గంటలకు ఖర్గే ఇంట్లో పార్లమెంట్ ఫ్లోర్ లీడర్ల సమావేశం జరగనుంది. ఈ సమావేశంలో పార్టీ స్ట్రాటజీపై కీలక చర్చలు జరపనున్నారు. పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో ఏ విధానం తీసుకోవాలని అనే దానిపై ఒక నిర్ణయానికి రానున్నారు. వన్ నేషన్‌వన్ ఎలక్షన్‌పై మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ నేతృత్వంలో కమిటీ ఏర్పాటు చేసింది కేంద్రం. దీంతో జమిలి ఎన్నికలకు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం సిద్ధమవుతోందన్న వార్తలు వినిపిస్తున్నాయి. అందుకే పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలను కూడా నిర్వహిస్తున్నారని సమాచారం. దీంతో కాంగ్రెస్ పార్టీ అలర్ట్ అయ్యింది. సోనియాగాంధీ, మల్లికార్జున ఖర్గేలు... సమావేశాలు ఏర్పాటు చేసి... పార్టీ అనుసరించాల్సిన వ్యూహాలు, పార్లమెంట్ సమావేశాల్లో లేవనెత్తాల్సిన అంశాలపై చర్చించ బోతున్నారు. జమిలి ఎన్నికలపై కమిటీ ఏర్పాటుపై కూడా వీరి సమా వేశాల్లో చర్చకు రానుంది. ఇండియా కూటమిలోని ప్రతిపక్ష పార్టీలు ముంబై సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకున్నాయి. 2024లో జరగబోయే లోక్‌సభ ఎన్నికలలో ఉమ్మడిగా పోటీ చేయాలని తీర్మానం చేసుకున్నాయి. దీంతో పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల నుంచే.. ఎన్డీయేపై కలిసికట్టుగా పోరాడాలని భావిస్తున్నాయి ప్రతిపక్ష పార్టీలు. ప్రజా సమస్యలపై కేంద్ర ప్రభుత్వాన్ని ఐక్యంగా నిలదీయాలని కార్యాచరణ రూపొందిస్తున్నాయి. ప్రభుత్వం పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో 10కి పైగా ముఖ్యమైన బిల్లులు ప్రవేశపెట్టే అవకాశం ఉందని ఆ పార్టీ వర్గాలు చెప్తున్నాయి. మరోవైపు బీజేపీ తీరును ప్రతిపక్ష పార్టీలు విమర్శిస్తున్నాయి.

16మందితో కాంగ్రెస్ ఎన్నికల కమిటీ..

ఢిల్లీ: త్వరలో ఎన్నికలు జరగనున్న వేళ కాంగ్రెస్ పార్టీ మరో కీలక కమిటీని ప్రకటించింది. ఇటీవల 84మందితో సీడబ్ల్యూసీని ప్రకటించిన కాంగ్రెస్ అధిష్ఠానం తాజాగా పార్టీ ఎన్నికల కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీలో మొత్తం 16 మంది ఉండగా.. తెలుగు రాష్ట్రాల నుంచి ఎంపీ ఉత్తమ్‌కుమార్ రెడ్డికి చోటు కల్పించారు. ఈ కమిటీని కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఏర్పాటు చేసినట్టు ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ సోమవారం రాత్రి ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

కమిటీలో సభ్యులు వీళ్లే..

కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే సారథ్యంలో ఏర్పాటైన ఈ కీలక కమిటీలో సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, అంబికా సోనీ, అధిర్ రంజన్ చౌధురి, సల్మాన్ ఖుర్షిద్, మధుసూదన్ మిస్త్రీ, ఎన్. ఉత్తమ్కుమార్ రెడ్డి, టీఎస్ సింగ్ దేవ్, కేజే జార్జ్, ప్రీతమ్ సింగ్, మహమ్మద్ జావేద్, అమీ యజానిక్, పీఎల్ పునియా, ఓంకార్ మార్కమ్, కేసీ వేణుగోపాల్ సభ్యులుగా ఉన్నారు.

నేటి నుంచి చంద్రబాబు జిల్లాల పర్యటన

(మొదటిపేజీ తరువాయి)

నియోజకవర్గంలో పర్యటనలో పాల్గొంటారు. బాబు ష్యూరిటీ భవిష్యత్‌కు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా 45 రోజుల పాటు పార్టీ కార్యకర్తలు, నేతలు ప్రచార కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ నెల 1 నుంచి మొదలైన ఈ కార్యక్రమంలో ఆయా నియోజకవర్గాల్లో కార్యకర్తలు, నేతలు పాల్గొంటున్నారు.

హిందూ మతంపై బురదజల్లే యత్నాలు

(మొదటిపేజీ తరువాయి)

ప్రశ్నించారు. సనాతన ధర్మాన్ని విచ్ఛిన్నం చేయడమే కూటమి ఉద్దేశమని ఐఎన్‌సీటీ తమిళనాడు అధ్యక్షుడు పేర్కొన్నారు. ఈ చర్యలు భారతదేశంలోని హిందూ సమాజాన్ని ఆందోళనకు గురిచేస్తున్నాయి. విపక్ష కూటమి ఇండియా అని పేరు పెట్టుకోవడానికి కనీస నైతిక హక్కు కూడా వీరికి లేదు. 2010 సంవత్సరంలో హిందూ సంస్థలను లష్కరే తొయిబా సంస్థతో రాహుల్ గాంధీ పోల్చి మాట్లాడడం అత్యంత దారుణమని కూడా పురందేశ్వరి ఈ ట్వీట్‌లో గుర్తు చేశారు. హిందువుల మనోభావాలను దెబ్బదీసే విధంగా ఇండియా కూటమిలోని నేతలు వ్యాఖ్యలు చేస్తున్నారని మండిపడ్డారు. అలాగే ఉదయినిధిని సమర్థిస్తూ కార్తిక్ చిదంబరం చేసిన వ్యాఖ్యలపై దగ్గుబాటి పురందేశ్వరి తీవ్రంగా మండిపడ్డారు.

పంచ రథోత్సవంపై శ్రీ ప్రహ్లాద రాయలు

(మొదటిపేజీ తరువాయి)

శ్రీ ప్రహ్లాద రాయలకు పంచ వాహన రథోత్సవం వైభవంగా నిర్వహించారు. శ్రీ రాఘవేంద్ర స్వామి 352వ సప్త ఆరాధన మెత్సవాలు ముగింపు సందర్భంగా, చివరి రోజు సోమవారం సర్వ సమర్పణ మెత్సవాలు పురస్కరించుకుని, పీఠాధిపతి శ్రీ సుబుధేంద్ర తీర్థులు ఆధ్వర్యంలో, శ్రీ రాఘవేంద్ర స్వామి మూల బందావనాన్నికి విశేష క్షీరాభి శేకం, ప్రత్యేక పూజలు చేశారు. అంతకు ముందు గ్రామ దేవత శ్రీ మంచాలమ్మకు ప్రత్యేక పూజలు చేసి మంగళహారతి ఇచ్చారు. సంస్థాన పూజల్లో భాగంగా శ్రీ మూల రామ దేవతలకు విశేష పూజలు నిర్వహించి దూప దీప నైవేద్యం సమర్పించి హారతి ఇచ్చారు. శ్రీ స్వామి వారి మూల బందావనాన్నికి స్వర్ణ కవచ, ప్రత్యేక పూలతో అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు. భక్తులు ముందుగా గ్రామ దేవత శ్రీ మంచాలమ్మను దర్శించుకుని, శ్రీ రాఘవేంద్ర స్వామి మూల బందావనాన్ని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు.స్వామి దర్శనార్థం వివిధ రాష్ట్రాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

రాజధాని రైతులకు కౌలు ఎప్పుడు ఇస్తారు?

- ప్రభుత్వం సమాధానాలతో రావాలి
- ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశం

అమరావతి, సెప్టెంబర్ 4 (మనం న్యూస్): కౌలు చెల్లింపుపై రాజధాని రైతులు హైకోర్టులో రిట్ అప్పీల్ దాఖలు చేశారు. ఈ వ్యాజ్యంపై సోమవారం హైకోర్టులో విచారణ జరిగింది. రైతుల తరపున సీనియర్ న్యాయవాది ఉన్నం మురళీధర్ వాదనలు వినిపించారు. ఈ ఏడాది మేలోనే రైతులకు కౌలు చెల్లించాల్సి ఉండగా, నేటి వరకూ ఇవ్వలేదని న్యాయస్థానం దృష్టికి తీసుకెళ్లారు. కౌలు మినహా, వేరే ఆధారం లేకపోవడంతో రైతులు ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కోర్టుకు వివరించారు. గతంలో పిటిషన్ వేస్తే కేవలం పిటిషనర్ రైతుకే కౌలు ఇచ్చి, మిగతా రైతులకు ఇవ్వలేదని పేర్కొన్నారు. దీని వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని న్యాయవాది మురళీధర్ వాదించారు. సీఆర్డీఏ, ప్రభుత్వం తరపు న్యాయవాదులను కౌలు ఎప్పుడు ఇస్తారని హైకోర్టు ప్రశ్నించింది. తాము ప్రభుత్వం నుంచి ఆదేశాలు తీసుకుంటామని ప్రభుత్వ న్యాయవాది చెప్పడంతో.. వచ్చే మంగళవారంలోపు ప్రభుత్వం సమాధానాలతో రావాలని కోర్టు ఆదేశించింది. కేసు విచారణను వచ్చే మంగళవారానికి వాయిదా వేసింది.

HIGH COURT
ANDHRA PRADESH

ఏం పైపల్లె వైస్ సర్పంచ్‌గా జయచంద్ర ఏకగ్రీవం

- వైయస్సార్ పార్టీ అభ్యర్థి ఏకగ్రీవం

RBK
రైతు భరోసా
శ్రీ సాయి సువర్ణ ఫీడ్స్

ఐరాల, సెప్టెంబర్ 4, మనం న్యూస్: మండలంలోని ఎం పైపల్లి పంచాయతీ వైస్ సర్పంచుగా జయచంద్ర ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. పంచాయతీ కేంద్రంలో ఆర్ఓ విశ్వనాథ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన వైస్ సర్పంచ్ ఎన్నిక కార్యక్రమం నిర్వహించారు. సర్పంచ్ జ మున, స్థానిక వైస్ ఎంపీపీ రోజా ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో జయచంద్ర పేరును ప్రతిపదించిన వారు చంద్రశేఖర్ రెడ్డి, ఆమోదించినవారు కరీ ముల్లా, వార్డు సభ్యులు అన్నపూర్ణ, రమేష్,విజయ, విజయశాంతి, లక్ష్మి పలువురు పాల్గొన్నారు. నాయకులు మునస్వామి రెడ్డి, ఆదినారాయణ రె డ్డి, చంద్ర, సంతోష్, రాజారెడ్డి అధికారులు డీడీ ఓ ప్రమీల, ప్రసాద్ పాల్గొన్నారు.

వినాయక సాగర్ ప్రారంభోత్సవానికి సిద్ధం చేయండి

- కమిషనర్ హరిత ఐఏఎస్

తిరుపతి, సెప్టెంబర్ 4, మనం న్యూస్: ఈ నెల 7న ప్రారంభిస్తున్న వినాయకసాగర్‌ను ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని తిరుపతి నగరపా లక సంస్థ కమిషనర్ హరిత ఐఏఎస్ ఆదేశాలు జారీ చేసారు. వినాయకసా గర్ వద్ద జరుగుతున్న పనులను సోమవారం తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ హరిత ఐఏఎస్ పరిశీలించారు. వినాయకసాగర్లో సుందరీకరణ లో భాగంగా జంతువుల బొమ్మలను ముఖ్యంగా అవి ఏ సైజ్లో వుంటె ఆ విధంగానే లైఫ్ సైజ్లో వుండేలా తెప్పించిన సింహం, ఏనుగు, ఎలుగు బం టు, జింక, గుర్రం, అడవి దున్న ప్రతిమలను పరిశీలిస్తూ సరైన ప్రదేశాల్లో వాటిని ఏర్పాటు చేయించాలన్నారు. నగర ప్రజలకు ఆహ్లాదాన్ని పంచేలా తీర్చిదిద్దుతున్న వినాయక సాగర్ మొదట్లో సందర్శకులను ఆకర్షించే వి .దంగా స్వాగత ఆర్చ్ వుండాలన్నారు. అదేవిధంగా పచ్చదనం పెంపు, వి ద్యుత్ వెలుగుల ఏర్పాట్లపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని త్వరితగతిన పనులు పూర్తి చేసి వినాయక సాగరను ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని ముని సిపల్ డిఈ విజయకుమార్ రెడ్డికి, కాంట్రాక్టర్ రాజశేఖర్ కు తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ హరిత ఐఏఎస్ ఆదేశాలు జారీ చేసారు.

తిరుపతిలో బిజెపి ధర్నా

తిరుపతి, సెప్టెంబర్ 4, మనం న్యూస్: తిరుపతి లోని టిటిడి పరిపా లన భవనం వద్ద బిజెపి ధర్నా నిర్వహించారు.తిరుమల తిరుపతి దేవస్థా నం మాజీ పాలకమండలి సభ్యులు భాను ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ తిరుమల తిరుపతి దేవస్థానం ధార్మిక సంస్థలులో పాలకమండలి స మావేశంలో చేసిన తీర్మానం లను ఎందుకు శ్రీ వారి భక్తులకు మరియు ప్రజలకు తెలియచేయడం లేదు అని ప్రశ్నించారు. శ్రీ వారి ఖజానాను దారి మల్లించకండి అని టిటిడి అటవీశాఖ లో జరుగుతున్న అవినీతి అక్ర మాలను అరికట్టాలని, టిటిడి నిధులను హిందూ ధార్మిక కార్యక్రమాలకు మాత్రమే వినియోగించాలి అని డిమాండ్ చేశారు.పై కార్యక్రమం లో బిజె పి రాష్ట్ర కార్యదర్శి మరియు సత్యవేడు అసెంబ్లీ కన్వీనర్ ముని సుబ్రమ ణ్యం, బిజెపి మాజీ రాష్ట అధికార ప్రతినిధి సామంచి శ్రీనివాస్, రాష్ట బి జెపి మీడియా రిలేషన్స్ ప్రతినిధి పొన్నగంటి భాస్కర్, మరియు బిజెపి రాష్ట్ర జిల్లా నాయకులు డాక్టర్ దగ్గు మాటి శ్రీహరి రావు పాల్గొన్నారు.

నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం

కుప్పం, సెప్టెంబర్ 4, మనం న్యూస్: గుడుపల్లి మండలం కొడతన పల్లి పంచాయతీ ఆవులతిమ్మనపల్లి గ్రామంలో తెలుగుదేశం పార్టీ వీరాభి మాని అయినటువంటి వెంకటేష్ మృతి చెందారు మట్టి ఖర్చులకు గాను 10 వేలు రూపాయలు అందచేసిన తెలుగుదేశం పార్టీ నాయకులు మం డల అధ్యక్షులు బాబు నాయుడు, సమన్వయ కమిటీ కన్వీనర్ చంద్రశేఖ ర్ మాజీ జడ్పీటీసీ బెటప్ప, క్లస్టర్ ఇంచార్జ్ హేమంబర్ గౌడు యూనిట్ ఇంచార్జి రమేష్ సర్పంచ్ వెంకటేష్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

కళంకారిని రాష్ట్రకళగా ప్రకటించేందుకు కృషి

- టీటీడీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు భూమన కరుణాకర్‌రెడ్డి
- ఎస్వీ శిల్పకళాశాలలో ప్రారంభమైన మూడు రోజుల వర్క్‌షాప్

THREE DAY WORKSHOP ON " TRADITIONAL SCULPTURE & ARCHITECTUR
04-09-2023 - 06-09-2023
SRI BHUMANA KARUN REDDY

తిరుపతి(టీటీడీ),సెప్టెంబర్ 4, మనం న్యూస్: కళంకారిని రాష్ట్రకళగా ప్రకటించేలా ముఖ్యమంత్రి వై ఎస్ జగన్మోహన్ రెడ్డి ని ఒప్పిస్తానని టీటీడీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు భూమన కరుణాకర్రెడ్డి చెప్పారు. ఎస్వీ సంప్రదాయ శిల్ప శిక్షణ సంస్థలో సంప్రదాయ ఆలయ శిల్పకళలు అనుబంధ అంశాలపై మూడు రోజుల వర్క్షాప్ సోమవారం ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఛైర్మన్ మాటాడుతూ శిల్పకళాశాలలో కళంకారి రెండేళ్ల సర్టిఫికెట్ కోర్సును నాలుగేళ్ల డిప్లొమా కోర్సుగా మార్చేందుకు బోర్డులో చర్చించి తగిన నిర్ణయం తీసు

SRI VENKATESWARA INSTITUTE
SCULPTURE & ARCHITECTURE (SVITSA), ALIPIRI ROAD,
THREE DAY WORKSHOP ON " TRADITIONAL SCULPTURE & AR
04-09-2023 - 06-09-2023
Chief Guest
SRI ANA KARUNAKARA REDDY, M.L
ARMA REDDY, I.D.E.S.
ARGAVI, I.A.S.,

కుంటామన్నారు. 30 వేల సంవత్సరాల క్రితమే శిల్పకళ ప్రారంభమైందని, కళల్లో శిల్పకళకు గొప్ప స్థానం ఉందని చెప్పారు. వేల సంవత్సరాల క్రితమే ఆలయాలు, ప్రార్థనా మందిరాల నుండి ఈ కళ ప్రారంభమైందన్నారు. ప్రపంచంలోని ప్రతి దేశ చరిత్రకు శిల్పకళ ఆధారభూతమైందని వివరించారు. శిల్పకళ విద్యార్థుల నైపుణ్యం గొప్పదన్నారు. 17 సంవత్సరాల క్రితం ఈ కళాశాల పరిస్థితి చూసి సామూహిక మార్పులు చేశానన్నారు. ఈ కళాశాల విద్యార్థులతో అర అడుగు, ఒక అడుగు మేర శ్రీ వేంకటేశ్వరస్వామివారి ప్రతిమలు తయారు చేయించాలని గతంలో భావించానని చెప్పారు. స్వామివారు తనకు మళ్లీ అవకాశం ఇచ్చారని చెప్పారు. ఇలాంటి విగ్రహాలు ప్రతి ఇంట్లో ఉంచుకోవడం ద్వారా స్వామివారు తమతోనే ఉన్నారన్న భావన భక్తులకు కలుగుతుందని తెలిపారు. మూడు రోజుల వర్క్షాప్ ద్వారా విద్యార్థులు తమ నైపుణ్యాన్ని మరింత పెంచుకోవాలని, శిల్పకళాకారులకు మంచి భవిష్యత్తు ఉంటుందని చెప్పారు. జేఈవో శ్రీమతి సదా భార్గవి మాట్లాడుతూ గతంలో ఛైర్మన్ కరుణాకర్రెడ్డి హయాంలోనే కళాశాలకు సొంత భవనం ఏర్పాటైందని చెప్పారు. వర్క్షాపులో పనిచేస్తున్న శిల్పులకు ధరలు పెంచారని చెప్పా రు. కోర్సు పూర్తి చేసుకున్న విద్యార్థులకు లక్ష రూపాయల ప్రోత్సాహకాన్ని కరుణాకర రెడ్డి ఛైర్మన్ గా ఉన్నప్పుడే ప్రకటించారని తెలియజేశారు. అదే బాటలోనే ప్రస్తుతం పయనిస్తూ కళాశాలను ప్రగతిపథంలో నడిపిస్తున్నామని చెప్పారు. వర్క్షాప్లు నిర్వహించి విద్యార్థులకు శిల్పకళలోని మెళకువలపై అవగాహన కల్పించామని తెలిపారు. కళాశాల ప్రారంభమైనప్పటి నుండి ఇప్పటివరకు 815 మంది విద్యార్థులను శిల్పులుగా తయారు చేసినట్టు తెలియజేశారు.శిల్పకళా ప్రదర్శన ప్రారంభం కళాశాల ఆవరణలో ఏర్పాటుచేసిన శిల్పకళాప్రదర్శనను ఛైర్మన్ ప్రారంభించారు. ఇందులో ఆలయ నిర్మాణకళ, శిలా విగ్రహాలు, సుధా(సిమెంటు) విగ్రహాలు, కొయ్య విగ్రహాలు, లోహ విగ్రహాలు, సంప్రదాయ చిత్రకళ, సంప్రదాయ కళంకారి కళ, హస్తకళా ప్రదర్శనలు ఉన్నాయి. కుమారి పి.సాయిదేవిక నిరుపయోగమైన వస్తువులతో తయారుచేసిన వివిధ కళాకృతుల స్టాల్ను సందర్శకులు ఆసక్తిగా తిలకించారు. గాజుసీసాలు, మట్టికుండలు, జ్యూట్తో తయారుచేసిన గృహాలంకరణకు ఉపయోగపడే అనేక కళాకృతులు ఈ స్టాల్లో ఉన్నాయి. ఈ కార్యక్రమంలో టీటీడీ బోర్డు సభ్యులు యానాదయ్య, విద్యాశాఖాధికారి డాక్టర్ భాస్కర్రెడ్డి, ప్రముఖ స్థపతి సంతానకృష్ణన్, శ్వేత డైరెక్టర్ శ్రీమతి ప్రశాంతి,కళాశాల ప్రిన్సిపాల్ వెంకటరెడ్డి, ఇతర అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థినులు ప్రణాళికబద్ధంగా చదివి లక్ష్యాలను చేరుకోవాలి

- ప్రిన్సిపాల్ గోపతి బాలకృష్ణమూర్తి సూచన

మదనపల్లి, సెప్టెంబర్ 4, మనం న్యూస్: విద్యార్థినులు ప్రణాళిక బద్ధంగా చదివి తాము నిర్దేశించుకున్న లక్ష్యాలను చేరుకోవాలని పట్టణంలోని స్థానిక ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ గోపతి బాలకృష్ణమూర్తి సూచించారు. సోమవారం కళాశాల ఫ్రెషర్స్ డేని ఘనంగా జరుపుకున్నారు. ముందుగా సీనియర్ విద్యార్థినులు,జూనియర్ విద్యార్థినులకు అపూర్వ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థినులు క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించి మంచి ఫలితాలు సాధించి కళాశాలకు మరియు తల్లిదండ్రులకు మంచి పేరు తెచ్చిపెట్టాలన్నారు.అదేవిధంగా సీనియర్ విద్యార్థినులు, జూనియర్ విద్యార్థినులకు మార్గదర్శకంగా నిలవాలన్నారు. ఇకపోతే అధ్యాపకులు చెప్పే పాఠాలను చక్కగా అవగాహన చేసుకుని అత్యుత్తమ ఫలితాలు సాధించాలన్నారు. విద్యార్థినులు తమ అభిరుచి మేరకు కోర్సులను ఎంచుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఇందులో భాగంగా విద్యార్థినులు చేత ప్రదర్శించబడిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆద్యంతం ఆ కట్టుకున్నాయి. అనంతరం విద్యార్థినులకు మంచి విందు భోజనం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అధ్యాపకరాలు శివ పార్వతి దేవి, శ్రీదేవి, గంగయ్య, రమణ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ సేగు రెడ్డెప్ప రెడ్డి మరి యు వాలంటీర్లు, విద్యార్థినులు పాల్గొన్నారు.

సెల్‌ఫోన్‌లో చాటింగ్ చేస్తూ ఉప ప్రధాన అర్చకుడి వికృత పూజలు...!

కాణిపాకం, సెప్టెంబర్ 4, మనం న్యూస్ : కాణిపాక దేవస్థానం లో భద్ర తా కారణాల దృష్ట్యా సెల్ ఫోన్ లను పూర్తిగా నిషేధించారు. ఆలయ సిబ్బంది, అర్చకులు సెల్ ఫోన్లు వినియోగించరాదని స్పష్టమైన ఆదేశాలు ఉన్నప్పటికీ కా ణిపాక ఉప ప్రధాన అర్చకుడు సెల్ ఫోన్ చాటింగ్ చేస్తూ స్వామివారికి చతుర్థి వ్రత పూజ చేయడం స్థానికంగా చర్చినీయ అంశమైంది. దేవస్థాన ఉన్నతాధికా రులు సిబ్బంది ఎవరు కూడా విధుల సమయంలో సెల్ ఫోన్లు వినియోగించ రాదని స్పష్టమైన ఆదేశాలు ఉన్నప్పటికీ స్థానికంగా దేవస్థానంలో పనిచేసే సి బ్బంది యతేచ్ఛగా సెల్ ఫోన్లు బహిరంగంగానే వినియోగిస్తున్నారు. దేవస్థా న ఉప అర్చక బాధ్యతలో ఉన్న ప్రధాన అర్చకుడు సైతం సెల్ ఫోన్ లో చా టిం గ్ చేస్తూనే స్వామివారికి చతుర్థి వ్రత పూజ చేయడం తో భక్తుల మనోభావాలు దెబ్బ తింటున్నాయి. మరోవైపు దేవాదాయ శాఖ కమిషనర్ సత్యనారాయణ కుటుంబ సమేతంగా స్వామి వారి సన్నిధిలో చతుర్థి వ్రతం ఆచరించేందు కు ఆదివారం విచ్చేయగా ఆయనకు పూజ చేస్తూనే ప్రధాన అర్చకుడు సెల్ ఫోన్ చాటింగ్ చేయడం భద్రత వైఫల్యానికి, ఉన్నత అధికారులు నిబద్ధతకు నిదర్శనంగా మారుతోంది. మరోవైపు కాణిపాక దేవస్థానంలోకి సెల్‌ఫోన్లు పూర్తిగా నిషేధించుకున్నామని చెప్పు కునే ఉన్నత అధికారులు తమకు అనుకూలంగా ఉన్నవారికి గర్భ గుడిలోకి సైతం సెల్‌ఫోన్లు తీసుకువెళ్లేందుకు అనుమతి స్తున్నారనేది అక్షర సత్యం. సాక్షాత్తు దేవాదాయ శాఖ కమిషనర్ ముందే కాణి పాక దేవస్థానంలో సెల్ ఫోన్లను విచ్చలవిడిగా వినియోగిస్తున్న సిబ్బందిపై అధికారులు చర్యలు ఏ మేర తీసుకుంటారో వేచి చూడాల్సిందే.

సమస్యలు పరిష్కారం చేయకపోతే పోరాటం ఉధృతం చేస్తాం

THE TAHSILDAR AND EXECUTIVE
MAGISTRATE KURNOOL RURAL

కర్నూలు, సెప్టెంబర్ 4, మనం న్యూస్ : సమస్యలు పరిష్కారం చేయకపోతే పోరాటం ఉధతం చేస్తామని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కేవీ నారాయణ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. దేశవ్యాప్తంగా పెరుగుతున్న నిరుద్యోగం నిత్యవసర సరుకుల ధరలు పెట్రోల్ డీజిల్ ధరలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా సిపిఎం పార్టీ చేపట్టిన సమరభేరి కార్యక్రమంలో భాగంగా కర్నూల్ మండలం తహసిల్దార్ కార్యాలయం ముందు మండల నాయకులు రాఘవేంద్ర అధ్యక్షతన ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ ధర్నా కార్యక్రమాన్ని ఉద్దేశించి సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కేవీ నారాయణ మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన నాటి నుండి కార్పొరేట్ ప్రైవేట్ సంస్థలకు లక్షల కోట్ల రూపాయలు రాయితీలు ఇస్తూ సామాన్య ప్రజలపై పన్నుల బారాలు మోపుతున్నారు అన్నారు. రోజురోజుకు పెట్రోల్ డీజిలు వంటగ్యాస్ నిత్యవసర సరుకుల ధరలు పెంచుతూ ప్రజల నడ్డి విరుస్తున్నారు అని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రపంచంలో ఎక్కడి లేనీ నిరుద్యోగం మన దేశంలో పెరిగే స్థాయికి బిజెపి పాలన చేస్తున్నారని అన్నారు. ప్రతి సంవత్సరం రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పిన బిజెపి ప్రభుత్వం నిరుద్యోగులను మోసం చేసింది అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలన్నిటిని కారు చౌకగా కార్పొరేట్ సంస్థలకు ఇచ్చి ఉద్యోగాలు వచ్చే అవకాశాలు లేకుండా చేస్తున్నారు అన్నారు. రాష్ట ప్రభుత్వం కేంద్ర విధానాలను అమలు చేస్తూ రాష్ట ప్రజలను యువకులను మోసం చేస్తుందని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వాల తీరు మార్చుకుని ప్రజలపై పన్నుల భారాలు తగ్గించాలని నిత్యవసర సరుకులు ధరలు తగ్గించాలని నిరుద్యోగ సమస్య పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. సిపిఎం మండల కార్యదర్శి హుస్సేన్ అయ్య మాట్లాడుతూ మండలంలో అనేక గ్రామాలకు రోడ్లు లేని పరిస్థితి ఉందని అన్నారు అనేక గ్రామాలు తాగునీటి సమస్య ఇబ్బందులు పడుతున్నాయని మరుగుదొడ్ల సమస్యతో మహిళలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. అంబేద్కర్ నగర్ పసుపల గొందిపర్ల గ్రామాలలో పేదలు గుడిసెలు వేసుకుని సంవత్సరాలు గడుస్తున్నా నేటికీ పట్టాలు ఇవ్వకుండా అభివద్ధి చేయకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని అన్నారు. కర్నూల్ రైల్వే వ్యాగన్ వర్క్ షాపును పూర్తి చేసి స్థానికులకు ఉద్యోగాలు ఇవ్వాలని తాండ్రపాడు రాయలసీమ ఆలకాలిస్ పరిశ్రమలో స్థానికులకే ఉద్యోగాలు ఇవ్వాలని అలాగే మండలంలోని సమస్యలు పరిష్కారం చేయకపోతే పోరాటాలు ఉదతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం తహసిల్దార్ గారికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు ఆంజనేయులు మత్యుంజయ శ్రీరాములు బీసన్న నరసింహ ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అబ్దుల్లా పార్టీ మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

సచివాలయ కార్యదర్శులకు వినతిపత్రాలు

కర్నూలు,సెప్టెంబర్ 4,మనం న్యూస్ : సీపీఎం పార్టీ కేంద్ర,రాష్ట కమిటీలు ఇచ్చిన పిలుపులో భాగంగా కర్నూల్ నగరంలోని 19, 20 వార్డు లలోని 47, 48, 49, 50, 51, 52,53 సచివాలయాల వార్డు కార్యదర్శిల కు సిపిఎం పార్టీ వార్డు కమిటీల ఆధ్వర్యంలో పెరిగిన నిత్యవసర వస్తువుల ధరలు, పెట్రోల్, డీజిల్, గ్యాస్, కరెంటుచార్జీలు, ఇంటి పన్ను, తగ్గిం చాలని, చెత్త పన్ను రద్దు చేయాలని, యువతకు ఉపాధి అవకాశాలు క ల్పించాలని కోరుతూ సచివాలయకార్యదర్శులకు వినతి పత్రాలు ఇవ్వడం జరిగింది. సిపిఎం పార్టీ వార్డు నాయకులు ఎస్.మాలిక్ భాషగారుఅధికా రులకుసమస్యలను వివరిస్తూ పెరిగిన నిత్యవసర వస్తువులధరలు, పెట్రో ల్, డీజిల్, గ్యాస్ ధరలు విపరీతంగా పెరిగి సామాన్య మధ్యతరగతి ప్రజ లు కొని తినలేని పరిస్థితుల్లో ఆర్థికంగా కొట్టుమిట్టాడుతున్నారు. కింటమ్ బియ్యం ధర గతంలో ఆరు నెలల కిందట 4,400/- ఉండగా ప్రస్తుతం కింటము 6000/- రూపాయలకు చేరుకుంది .ఈ ధరలను అదుపు చే యడంలో ప్రభుత్వం ఘోరంగా విఫలం చెందిందని అత్యవసర వస్తువుల ధరలుతగ్గించాలనిప్రభుత్వాన్నికోరుతున్నాం.కరెంటుచార్జీలనువిపరీతంగా పెంచి వాడిన దానికంటే అదనంగా కరెంటు చార్జీలు వేస్తున్నారు. ఇంధన సర్చార్జీలు పేరుతో, ట్రూ ఆఫ్ చార్జీల పేరుతో ప్రజల పైన వేల కోట్ల రూపాయలు భారాలు వేస్తున్నారు. ఇది చాలా దుర్మార్గమని సిపిఎం పార్టీగా వ్యతిరేకిస్తున్నాం. ఇంటి పన్నును అద్దె విలువ ఆధారంగా కాకుండా మా ర్కెట్ విలువ ఆధారంగా సంవత్సరానికి ఒకసారి 15% పన్ను పెంచే వి ధంగా చట్టం చేసి దీనికి తోడు చెత్త పన్ను కట్టాలని ప్రజలపీడించి పన్ను లు వసూలు చేస్తున్నారు. అధిక ధరలు, పన్నుల భారాలతో ప్రజలు ఉక్కి రి బిక్కిరి అవుతున్నారు. యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించి, ప్రభు త్వ కాళీ పోస్టులన్నీ వెంటనే భర్తీ చేయాలి, ప్రజలను కష్టాల గురి చేయడ మేతప్పబిజెపి, వైయస్సార్,ప్రభుత్వాలుప్రజలయొక్కకష్టసుఖాలు గురించి పట్టించుకోవటం లేదు. కనక ప్రజల సమస్యలను పై అధికారుల దష్టికి, ప్రభుత్వం దష్టికి తీసుకువెళ్లి పరిష్కారం దిశగా కషి చేయాలని వారు కోరారు. సచివాలయ అడ్మిన్లు మాట్లాడుతూ మీరు ఇచ్చిన అర్జీని ప్రభుత్వం దష్టికి తీసుకువెళ్లి సమస్యల పరిష్కారం కొరకు కషి చేస్తామని వారు హా మీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీవార్డునాయకులు ఎన్. శివకష్ణ ,నరసింహ,స్వాములు,రాజు, చాకలి మహేష్, మొదలగువా రు వారు పాల్గొన్నారు.

మొగిలిగిలేశ్వర స్వామి ఆలయంలో సర్వ దోష నివారణ పూజలు



బంగారుపాళ్యం, సెప్టెంబర్ 4, మనం న్యూస్: స్వయముగా వె లిసియున్న శ్రీ ముగిలేశ్వర స్వామి ఆలయంలో సోమవారం ఉద యం 7.30. గంట నుండి 9 గంటల వరకు సర్పదోష నివారణ పూజలను నిర్వహించినట్లు ఆలయ వంశపా ధర్మకర్త ఎంబి విజయ్ కుమార్ నాయనవారు. ఆలయ కార్య నిర్వహణ అధికారి ఆలయ అ ర్చకులు. దండుపాన్ని గురువులు. రెడ్డప్ప గురుకుల. అష్టేశ్వర్ గురు వులు. సోమేశ్వర గురుకుల వారి ఆధ్వర్యంలో ఆలయాల సుబ్రపరి చి ఆలయానికి తరలివచ్చిన భక్తులకు ప్రత్యేక పూజలు అభిషేకలు నిలిచారు. సోమవారం కాడముతో ఆలయంలో భక్తులు కిటకిటలా డింది. ఆలయానికి వచ్చిన భక్తులకు ఆలయ సిబ్బంది మధు కుమారు పలువురు వారి ఆలయానికి వచ్చిన భక్తులకుపసుపు కుంకు మ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు భక్తులు పాల్గొన్నారు.

చంద్రగిరి ప్రభుత్వ బాలుర కళాశాలలో సరస్వతి విగ్రహ ప్రతిష్ట

చంద్రగిరి, సెప్టెంబర్ 4, మనం న్యూస్ : చంద్రగిరి ప్రభుత్వ బాలుర కళాశాల ఆవరణలో జ్ఞానం ప్రసాదించే చదువుల తల్లి శ్రీ సరస్వతీ దేవీ విగ్రహ ప్రతిష్ఠ అత్యంత వేడుకగా జరిగింది. సోమ వారం ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తుడా ఛైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి పాల్గొని పూజలు చేశారు. ఈ సందర్భంగా ప్రత్యేకం గా నిర్వహించిన హోమం, సరస్వతీ పూజా కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. తాను చదువుకున్న ప్రభుత్వ పాఠశాలలో సరస్వతీ దేవి విగ్రహ ఏర్పాటుకు సంకల్పించిన విగ్రహ నిర్మాణ దాత పార్లపల్లి చంద్రశేఖర్ రెడ్డిని మోహిత్ రెడ్డి అభినందించారు. కళాశాల ఆవరణలో సరస్వతి దేవి విగ్రహం ప్రతిష్టించడం ఎంతో శుభ పరిణామం అన్నారు. సర్వ విద్యా స్వరూపాయా సాపల్య దేవీ సరస్వతి సంగీతం, సాహిత్యం, మేధస్సు, ప్రతిభ, స్మృతి, వ్యాఖ్యానం, బోధనా శక్తి, సందేహ నివారణ శక్తి తదితరులు సరస్వతీ రూపాలే అని వివరించారు. సరస్వతీ నమస్తుభ్యం. అంటూ ఆయన విద్యార్థులతో కలిసి స్తుతించారు. పాఠశాల ప్రధా నోపాధ్యాయులు విజయ, నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మహమ్మద్ ఖాన్‌కు జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు

మదనపల్లి, సెప్టెంబర్ 4, మనం న్యూస్: మదనపల్లె పట్టణా లలోని జడ్పీ ఉన్నత పాఠశాల లో ఇంగ్లీష్ టీచర్ గా పని చేస్తున్న పఠాన్ మహమ్మద్ ఖాన్ కు జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవా ర్డు లభించింది. మంగళవారం జిల్లా కేంద్రం రాయచోటిలో జరిగే ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలలో ఆయన జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఈ అవార్డును అందుకోనున్నారు. కాగా ఆయనకు అవార్డు రావడం పట్ల పలువురు ఉపాధ్యాయులు ఆయనను అభినం దించారు

ప్రజలపై మోపుతున్న భారాలు విద్యుత్ చార్జీల పెంపునకు వ్యతిరేకంగా ధర్నా

CPM
నిత్యావసర సరుకుల ధరలు తగ్గించాలని
నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని
పెంచిన పెట్రోలు, డీజిల్, వంటగ్యాస్, ఆర్టీసి చార్జీలు, కరెంట్ చార్జీలు తగ్గించాలని
కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై - సిపియం
సమరభేరి - ధర్నా
భారత కమ్యూనిస్టు పార్టీ(మార్కిస్టు)
నగర కమిటీలు, కర్నూలు.

కర్నూలు, సెప్టెంబర్ 04, మనం న్యూస్: కేంద్ర, రాష్ట్ర ప్రభు త్వాలు మోపుతున్న బారాలకు వ్యతిరేకంగా కలెక్టర్ కార్యాలయం ముందు సిపిఎం పార్టీ ఓల్డ్ సిటీ కార్యదర్శి ఎం రాజశేఖర్ అధ్యక్షతన ధ ర్నా కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమాన్ని నిర్దేశించి సిపిఎం పార్టీ కేం ద్ర కమిటీ సభ్యులు ఎంఏ గఫూర్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడా రు. కేంద్రంలో నరేంద్ర మోడీ రెండోసారి అధికారంలోకి వచ్చాక నిత్యవ సర వస్తువుల ధరలు వంటగ్యాస్ ధరలు విపరీతంగా పెంచారని అదేవిదంగా సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు భర్తీ చేస్తామని నిరుద్యోగులకు మాట ఇచ్చి ఉన్న ఉద్యోగాలు తొలగించే పనులు నిమగ్నం అయ్యాడని విమర్శించారు. పెట్రోల్ డీజిల్ ధరలు ఏ దేశంలో పెరుగనంతగా మనదేశంలో పెంచిన ఘనత నరేంద్ర మోడీకే దక్కుతుందని తెలియజేశారు. అంతర్జాతీయంగా క్రూడయిల్ ధరలు తగ్గుతున్నప్పటికీ అదే స్థాయిలో పెట్రోల్ డీజిల్ ధరలు తగ్గించాల్సింది పోయి మన దేశంలో పెట్రోల్ డీజిల్ ధరలు ఆకాశాన్ని తాకే విధంగా పెరుగుతున్నాయని దీనికి కారణం నరేంద్ర మోడీ విధానాలే తప్ప మరొకటి కాదని విమర్శించారు. రష్యా ఉక్రెయిన్ యుద్ధ కాలంలో రష్యా నుండి అతి తక్కువ ధరకు కొనుగోలు చేసిన క్రూడ్ ఆయిల్ ఆదోని కంపెనీకి కట్టబెట్టారే తప్ప ప్రజలకు ఏమాత్రం మేలు చేయలేదని దుయ్యబట్టారు. విశాఖ ఉక్కును ఆనాడు విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అని అనేక ప్రాణాల బలిదానం గావించి పోరాటాల ద్వారా సాధించుకుంటే ఈనాడు నరేంద్ర మోడీ ఆంధ్ర ప్రజల పోరాట విలువలను తుంగలో తొక్కి కార్పొరేట్ శక్తులకు అమ్మకానికి పెట్టాడని, ఈ ఉక్కు పరిశ్రమను నిలబెట్టుకోవడానికి ఒక్క మాటైనా మాట్లాడని జగన్మోహన్ రెడ్డికి ఈ రాష్ట్ర ప్రజల పట్ల ఆయనకున్న ప్రేమ ఏ పార్టీలో అర్థం చేసుకోవాలని ప్రజలకు వివరించారు. జగన్మోహన్ రెడ్డి సొంత జిల్లా అయిన కడపలో బ్రాహ్మణి ఉక్కు పరిశ్రమకు శంకుస్థాపన చేసి సాధించలేని ఉత్తర కుమారుడు జగన్మోహన్ రెడ్డి అని చురకలాంటించారు. నరేంద్ర మోడీ ని వ్యతిరేకిస్తే అప్పులకు అనుమతి ఇవ్వడెమోనని భయంతో అదే విధంగా పాత కేసులు తిరగదు జైలుకు పంపుతాడని కేంద్ర ప్రభుత్వ విధానాలను తూచా తప్పకుండా అమలు చేస్తున్న దద్దమ్మ ముఖ్యమంత్రి ఎవడైనా ఉన్నాడు అంటే ఆయనే మన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని గంటపదంగా చెప్పొచ్చన్నాడు. మనదేశంలో మణిపూర్ రాష్ట్రం రావణకాష్టంలా రగిలిపోతుంటే (రోమ్ నగరం తగలబడిపోతుంటే రాజు ఫీడేల్ వాయించుకుంటూ కూర్చున్నట్లు) విదేశీ పర్యటనలో మునిగితేలుతూ ఉండడం ఎంతవరకు సబబు అని ప్రశ్నించారు. నూతన విద్యా విధానం పేరుతో పాఠ్యాంశాలలో మూఢవిశ్వాసాలను చొప్పించేవిధంగా జ్యోతిష్య శాస్త్రాన్ని చేరుస్తున్నాడని దుయ్యబట్టాడు. నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చాక ప్రభుత్వ రంగ సంస్థల్ని సర్వనాశనం చేశాడని అందుకే నరేంద్ర మోడీకి ఈ దేశాన్ని పరిపాలించే అర్హత ఒక్క క్షణం కూడా లేదని 2024 ఎన్నికల్లో నరేంద్ర మోడీని ఇంటికి సాగనంపుతారని హెచ్చరించారు. సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యురాలు వి నిర్మల, సిపిఎం పార్టీ న్యూ సిటీ కార్యదర్శి టి రాముడు మాట్లాడుతూ ఈ దేశంలో చెత్త ముఖ్యమంత్రి ఎవడైనా ఉన్నాడు అంటే చెత్తపై పన్ను వేసిన చరిత్ర పుటల్లోకి ఎక్కిన ఘనత జగన్మోహన్ రెడ్డికి మాత్రమే దక్కుతుందని అందుకే ఆయన చెత్త ముఖ్యమంత్రి అని విమర్శించారు. 2002 సంవత్సరంలో తెలుగుదేశం పార్టీ ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు హయాంలో విద్యుత్ ఛార్జీలు పెంచితే వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో హైదరాబాద్ బషీర్బాగ్ దగ్గర పెద్ద పోరాటం నిర్వహిస్తే ఆ పోరాటంలో కలిసి వచ్చిన ఘనత వైయస్ రాజశేఖర్ రెడ్డి కి ఉందని ఆ ఘనత తను జగన్మోహన్ రెడ్డి పాదాలతో తుడిచివేసి కరెంటు చార్జీలు పెంచి వైయస్ రాజశేఖర్ రెడ్డికి అప్పకీర్తి తెచ్చిన తనయుడని చురకలాంటించారు. ఒకవైపున ధరల భారం, మరోవైపు పన్నుల భారం, ఇంకో వైపు విద్యుత్ భారం ఇన్ని ఇన్ని బారాలు ప్రజలపై మోపడం, కార్పొరేట్ శక్తులైన ఆదానీ అంబానీలకు సబ్సిడీల పేరుతో లక్షల కోట్లు దోచిపెట్టడం ఇది నరేంద్ర మోడీ ప్రభుత్వం యొక్క ఘనత అని అందుకే 2024 ఎన్నికల్లో రాష్ట్రంలోని జగన్మోహన్ రెడ్డిని కేంద్రంలోని నరేంద్ర మోడీని చిత్తుచిత్తుగా ఓడించి అధిక బారాల భారీ నుండి నుండి బయటపడాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ పౌర సంక్షేమ సంఘం జిల్లా కన్వీనర్ ఎరిగినేని పుల్లారెడ్డి ,నగర నాయకులు ఎం నాగరాజు, సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు అలివేలమ్మ, విజయ్ నగర కార్యదర్శి వర్గ సభ్యులు అబ్దుల్లా, సాయిబాబా, సుధాకరప్ప, నరసిహులు, నగర కమిటీ సభ్యులు, మహ్మద్ రఫీ, హుశేన్ భాషా, ఉస్మాన్, మల్లీ, కాజా, మాభాష,మైముద్, బాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

ఉర్దూ వర్సిటీ పాలక మండలి ఏర్పాటు

కర్నూలు, సెప్టెంబర్ 04, మనం న్యూస్ : డాక్టర్ అబ్దుల్ హక్ ఉర్దూ విశ్వవిద్యాలయం పాలకమండలిని ఏర్పాటు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వ ఉన్నత విద్యాశాఖ ప్రధాన కార్యదర్శి జె. శ్యామల రావు గారు జీఓ ఎంఎస్ నంబర్ 79 ను జారీ చేశారు.ఈ విషయం అందరికీ తెలిసిందే.పాలక మండలి సభ్యులుగా విద్యావేత్త ఉస్మానియా కళాశాల కరస్పాండెంట్ అజ్రా జావీద్ ,పారిశ్రామివేత్త ఎన్. నవీద్ పర్వేజ్ ,న్యాయవాది జి.ఎండీ.ఇబ్రహీంను నియమించినట్లు ఉర్దూ వర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బాయినేని శ్రీనివాసులు తెలిపారు. వీరు మూడేళ్లపాటు పాలక మండలి సభ్యులుగా కొనసాగుతారని పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఉస్మానియా కళాశాల కరస్పాండెంట్ అజ్రా జావీద్ , ఎమ్మెల్యే స్వగహంలో కర్నూలు ఎమ్మెల్యే హాఫిజ్ ఖాన్ని,సీనియర్ లీడర్ మొయిజ్ ఖాన్ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువా,బొకేలతో సత్కరించారు. అలాగే తిరిగి కర్నూలు ఎమ్మెల్యేని సత్కరించి మిఠాయి తినిపించి వారికి శుభాకాంక్షలు తెలిపారు.అజ్రా జావీద్ మాటాడుతూ ఈ అవకాశం కల్పించిన రాష్ట్ర ప్రభుత్వం, సీఎం వై.ఎస్. జగన్మోహన్ రెడ్డికి, ఎమ్మెల్యే హాఫిజ్ ఖాన్కి పేరుపేరునా కతజ్ఞతలు తెలుపుతూ ఎల్లప్పుడూ సేవలు అందించేందుకు ముందుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సామీఉద్దీన్, ఉస్మానియా కళాశాల లెక్చరర్లు, వైస్సార్సీపీ ముఖ్యనాయకులు పాల్గొన్నారు.

ఎస్సి, ఎస్టీ, బిసి, మైనార్టీల హక్కుల వేదిక ఏర్పాటుకు సిద్ధం

ఎమ్మిగనూరు, సెప్టెంబర్ 04, మనం న్యూస్ : అన్ని పార్టీల అతీతంగా ఎమ్మిగనూరు నియోజకవర్గంలో ఎస్సి, ఎస్టీ, బిసి, మైనార్టీల హక్కుల ఐక్యవేదిక ఉంటుందని ఐక్య వేదిక సంఘం నాయకులు కె.ఎండి.ఫరూక్,అడ్వీకేట్ జహీర్ అహ్మద్, మాజరుల హక్, గుడికల్ దేవదాస్,ఖిబుల్లా సోహెల్, ఎరుకల ఈరన్న, వాల్మీకి నాయకులు మలన్న,మైనారిటీ నాయకులు పర్లాపల్లి నూర్ అహ్మద్, రెహమాన్, బాషా, మాల నాయకుడు మహాత్మలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి ఎస్సి,ఎస్టీ,బిసి,మైనార్టీల కోసం అనేక కార్యక్రమాలు, పథకాలు అమలు చేసినప్పటికీ ఇంకా ఆ వర్గాలలో పేదరికం పోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. సమాజంలో ఎస్సీ, ఎస్టీలే అత్యంత నిరుపేదరికం అనుభవిస్తున్నారని, వారి అభ్యున్నతే లక్ష్యంగా ప్రభుత్వాలు పని చేయాల్సి వుందన్నారు. రాజకీయాలకతీతంగా ఎమ్మిగనూరు నియోజకవర్గంలో ఎస్సీ, ఎస్టీ వర్గాల అభివద్ధి, సంక్షేమం కోసం అందరం కలిసి ఆలోచించి విధానం రూపొందించుకోవాలని, దీనిని పకడ్బందీగా అమలు చేసుకోవాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ఆర్థిక వద్ధి రేటు దేశంలోనే అత్యధికంగా వుందని, ఈ ఫలితం రాష్ట్రంలో పేదరికం నిర్మూలన కోసం ఉపయోగపడాలన్నది తమ లక్ష్యమని అన్నారు. పట్టణ ప్రాంతాల్లో ఉండే ఎస్సి, ఎస్టీ, బిసి, మైనార్టీల కోసం ఒక ప్రణాళిక, సెమీ అర్బన్ లో ఉండే ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీల కోసం ఏం చేయాలి, గ్రామీణ ప్రాంతాల్లో వుండే వారికోసం ఎలాంటి వ్యూహం అనుసరించాలి. అనే విషయంపై ఆలోచించి మూడు ప్రాంతాల్లో నివసించే వారి జీవన స్థితిగతులు వేర్వేరుగా వుంటాయి కాబట్టి ఈ మూడు ప్రాంతాల వారి కోసం ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టి మన హక్కులను సాధించు కోవాలని కోరారు.

ప్రజలపై భారాలేయడంలో పోటీ పడుతున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు

- సిపిఎం జిల్లా కార్యదర్శి గౌస్ దేశాయ్

దేవనకొండ, సెప్టెంబర్ 04, మనం న్యూస్: దేశ ప్రజానీకంపై భారాలు వేయడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పోటీ పడుతున్నాయని పేద ప్రజలను కొట్టి పెద్దలకు దోచిపెడదామనే సిద్ధాంతాన్ని ప్రభుత్వాలు పాటిస్తున్నాయని వీటికి వ్యతిరేకంగా సిపిఎం నికరమైన పోరాటం చేస్తుందని ధరలు, బారాలు తగ్గించే వరకు పోరాడుతామని సిపిఎం జిల్లా కార్యదర్శి డి గౌస్ దేశాయ్ పేర్కొన్నారు.స్థానిక తాసిల్దార్ కార్యాలయం ముందు సిపిఎం పార్టీ కేంద్ర కమిటీ పిలుపు మేరకు ధర్నా కార్యక్రమాన్ని అశోక్ అధ్యక్షతన నిర్వహించారు ఈ సందర్భంగా గౌస్ దేశాయ్, బి వీర శేఖర్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా తాము అధికారంలోకి వస్తే వంద రోజుల్లో ధరలు అరికడతామని పేద ప్రజలపై భారాలు లేకుండా పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు తగ్గిస్తామని అంతర్జాతీయ మార్కెట్ కనుగుణంగా చమురు ధరలు ఉంటాయని పేర్కొన్న బిజెపి అధికారం లో కి వచ్చిన తర్వాత ఇబ్బడి ముబ్బడిగా పేదలపై పెనుబారాలేస్తున్నాయని గత తొమ్మిది సంవత్సరాల కాలంలో పేదలపై విపరీతమైన భారాలు పడ్డాయని పేర్కొన్నారు తొమ్మిది సంవత్సరాల క్రితం ఉన్న రేట్లకి ఈ రోజున రేట్లకి వంద శాతానికి పైగా రేట్లు పెరిగాయని దీని ప్రజల గమనించాలని విజ్ఞప్తి చేశారు ఒకే దేశం ఒకే పన్ను పేరుతో జిఎస్టిని తీసుకురావడం ద్వారా చిన్న వ్యాపారస్తుల గొంతు నిలిమేశారని గ్రామీణ ప్రాంతాల వ్యాపారాన్ని కూడా కార్పొరేట్ అధిపతులు కట్టబెట్టారని పేర్కొన్నారు దేశ ప్రజలపై బారాల గురించి ఆలోచించుకోకుండా కులం, మతం పేరుతో దేశ ప్రజలను విడగొట్టి దుర్మార్గంగా పాలిస్తూ మరొకసారి అవకాశం కోసం బిజెపి ఆర్రులు చేస్తుందని విమర్శించారు ఏటా రెండు కోట్లు ఉద్యోగాలు ఇస్తామన్న ఉద్యోగాలను వదిలి మాట మరిచి ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేయడం ద్వారా చిన్న వ్యాపారస్తులను బజారు పాలు చేస్తున్నారని విమర్శించారు రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వానికి అడుగులకు మడుగులొత్తుతు కార్పొరేట్ సేవలో తరిస్తుందని అన్ని రకాల సేవల్ని కార్పొట్లకు అప్పజెప్పిడం పేదలకు రైతులకు జీవనాధారంను ఉచిత విద్యుత్ పై కన్నేసి ఉచిత విద్యుత్ను రైతులకు దూరం చేయాలని చూస్తుందని విమర్శించారు తొమ్మిది గంటలు నాణ్యమైన విద్యుత్ ఇస్తామన్న మాటలు గాలి మాటలుగా మిగులుతున్నాయని గ్రామీణ ప్రాంతాల్లో గంటా, రెండు గంటలు కూడా నికరంగా కరెంటు ఇవ్వలేకపోతున్నారని విమర్శించారు ధరలు, నిరుద్యోగం ప్రత్యేకించి కరెంటు చార్జీలు పేదలకు పెనుబారంగా మారాయని, ఈ ప్రభుత్వాలకు బుద్ధి చెప్పాల్సిన సమయం ఆసన్నమైందని సిపిఎం పోరాటాలకు అండగా నిలవాలని వారు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సూరి, యూసుఫ్, రాయుడు, రాముడు, మహేంద్ర, సుంకన్న కౌలుట్ల స్వామి ,ఓంకార్, లక్ష్మిరెడ్డి, రాజశేఖర్ రెడ్డి, సుధాకర్, ఏలియా, లింగన్న, వీరేంద్ర ,రామాంజనేయులు వివిధ గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

నిత్యావసర ధరలు తగ్గించాలని ధర్నా

బేతంచేర్ల, సెప్టెంబర్ 04, మనం న్యూస్: కేంద్రంలోని మతోన్మాద మోడీ ప్రభుత్వం నిరుద్యోగ సమస్యను పరిష్కరించడంలో ధరలను అదుపు చేయడంలో ఘోరంగా విఫలమైందని సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి వైబి వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి ఈశ్వరయ్యలు తెలిపారు పట్టణంలోని మండల తహసిల్దార్ కార్యాలయం ముందు సిపిఎం నాయకులు ధర్నా నిర్వహించారు అంగన్వాడి వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యవర్గ సభ్యురాలు జి.శోభారాణి అధ్యక్షతన ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది అనంతరం సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి వైబి వెంకటేశ్వర్లు, సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ఈశ్వరయ్య, సిపిఎం పార్టీ సీనియర్ నాయకులువై ఎల్లయ్య, రైతు సంఘం మండల నాయకులు సుబ్బరాయుడులు మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రభుత్వం గద్దెనెక్కిన మొదలు ప్రజా వ్యతిరేక విధానాలను అమలు చేస్తూ కార్పొరేట్లకు, బడా పెట్టుబడిదారులకు లక్షల కోట్ల రూపాయలు రాయితులు ఇస్తూ పేద ప్రజలపై పన్ను బారాలు మోపుతుందన్నారు. ఈ విధానాలను వైఎస్ఆర్సిపి పార్టీ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం వ్యతిరేకించకుండా మోడీకి భజన చేస్తూ ఆ విధానాలను అమలు చేస్తున్నారని విమర్శించారు. 450 రూపాయలు ఉన్న గ్యాస్ సిలిండర్ ధర 1200 రూపాయలకు పెరిగిందన్నారు. పెట్రోల్ డీజిల్ ధరలు అంతులేకుండా పెరుగుతూనే ఉన్నాయని విద్యా వైద్యం కోసం వేల రూపాయలు ఖర్చు పెట్టవలసి రావడంతో ప్రజలు అప్పుల పాలై వడ్డీ కొరలో చిక్కుకుపోయి అప్పులు తీర్చలేక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు అన్నారు. నేడు యువత డిగ్రీ, పీజీలు చదివిన వారు ఉద్యోగాలు రాక కూలి పనులు చేస్తున్నారన్నారు. మోడీ 2014 ఎన్నికల సందర్భంగా సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చి గద్దెనెక్కారు. కానీ ఆచరణలో సంవత్సరానికి రెండు లక్షలు ఉద్యోగాలు కూడా కల్పించలేక పోవడం సిగ్గుచేటు అన్నారు. గ్రామీణ ప్రాంతంలో వ్యవసాయ కూలీలకు ఉపాధి కల్పిస్తున్న గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని వామపక్షాల కషి వలనే సాధించుకున్నాం ఈ పథకాన్ని కూడా క్రమేపీ ఎత్తేయాలని చూస్తుందన్నారు. జగన్మోహన్ రెడ్డి ఎన్నికల సందర్భంగా ప్రజల ఆశీస్సులతో అధికారంలోకి రాగానే ధరలు తగ్గిస్తానని విద్యుత్ చార్జీలను తగ్గిస్తానని హామీ ఇచ్చారన్నారు. ఇప్పుడు అధికారంలోకి వచ్చిన తర్వాత ట్రూ ఆఫ్ చార్జీలు, సర్ చార్జీలు, కస్టమర్ చార్జీలు, ఫిక్స్ చార్జీలు, ఎలక్ట్రిసిటీ డ్యూటీ మొదలగు పేర్లతో రెట్టింపు బారని ప్రజలపై మోపుతున్నారని వారు విమర్శించారు. కావున కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే అధిక ధరలు తగ్గించి ప్రజలపై భారాలు తగ్గించాలని వారు డిమాండ్ చేశారు.అనంతరం మండల తహసిల్దార్ నరేంద్ర నాథ్ రెడ్డికి పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రం సిపిఎం నాయకులు ఇవ్వడం జరిగింది. సిపిఎం నాయకులు ఎస్ కే భాష, రసీదు, సంజీవ నాయుడు, గుల్జార్బి, నాగలక్ష్మి, వెంకటలక్ష్మి, రహంతుల్లా, రాజబాబులు సిపిఎం నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

అను మంత్రాలయం మఠంలో మహా రథోత్సవం వేడుకలు

మంత్రాలయం, సెప్టెంబర్ 4 మనం న్యూస్) :మండల పరిధిలోని అను మంత్రాలయం (తుంగభద్ర గ్రామం) లో శ్రీ రాఘవేంద్ర స్వామి 352 వ సప్త ఆరాధన మెత్సవాలు సందర్భంగా, పీఠాధిపతి శ్రీ సుబుధేంద్ర తీర్థులు ఆధ్వర్యంలో, సోమవారం మహా రథోత్సవం వేడుకలు ఘనంగా జరిగాయి. అంతకు ముందు శ్రీ రాఘవేంద్ర స్వామి బందావనాన్నికి విశేష పూజలు నిర్వహించారు. అనంతరం తుంగభద్ర గ్రామంలోని శ్రీ మఠం చేరుకున్న పీఠాధిపతులు శ్రీ సుభుదేంద్రతీర్థులకు, మఠం మేనేజర్ కుర్డి నాగేష్ ఆచార్ ఘనంగా స్వాగతం పలికారు. పీఠాధిపతులు శ్రీ రాఘవేంద్ర స్వామి బందావనాన్నికి విశేష పూజలు చేసి మంగళహారతి ఇచ్చారు. అనంతరం మహా రథోత్సవంలో ఉత్సవ మూర్తి శ్రీ ప్రహ్లాద రాయలను ఆశీనులను చేసి మఠం ఆవరణంలో అశేష భక్తులు, గ్రామ ప్రజల మధ్య ఘనంగా ఊరేగించారు.

కుక్కను తప్పించబోయి, ఆటో బోల్తా

- తొమ్మిది మందికి భక్తులకు గాయాలు

కోసిగి, సెప్టెంబర్ 04, (మనం న్యూస్): మండల కేంద్రమైన కోసిగి శివారు ప్రాంతంలో ఉరుకుంద రోడ్డు నందు ఆటో బోల్తా పడి ఒకే కుటుంబానికి చెందిన 9మందికి గాయాలు అయ్యాయి . శ్రావణమాస మూడవ సోమవారం కావడంతో ఉరుకుంద ఈరన్న స్వామి దర్శించుకునేందుకు కోసిగి గ్రామం సిద్ధప్ప పాళ్యం వీధికి చెందిన ఈరన్న కుటుంబసభ్యులు 10 మంది స్థానికంగా ఉన్న ఒక ఆటోను బాడుగకు మాట్లాడుకుని కోసిగి నుండి ఉరుకుంద కు బయలు దేరారు. అయితే కొంతదూరం వెళ్ళాక ఆటోకు కుక్కలు అడ్డం రావడంతో కుక్కలను తప్పించ బోయి పక్కనే ఉన్న కల్వర్టు కు ఆటో ఢీ కొట్టి బోల్తా పడింది.ఇందులో 9 మందికి గాయాలు కాగా ముగ్గురికి తీవ్ర గాయాలు కావడం జరిగింది.ఇందులో వీరేశ్ అనే వ్యక్తి కాలు విరిగిపోగా, ఈరన్న తలకు మరో మహిళకు గాయాలు అయినట్లు తెలిసింది. వెంటనే మూడు అంబులెన్స్ లలో కోసిగి అసుప్రతికి తరలించి ప్రథమ చికిత్స చేసి ఆదోని ఆసుపత్రికి తరలించారు.

గిరిజన సంక్షేమ శాఖ మంత్రి రాజన్నదొరపై ఆరోపణలు చేస్తే సహించేది లేదు

- ట్రైబల్ స్టూడెంట్ ఫెడరేషన్ (టీ ఎస్ ఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు రాగిరి చంద్రప్ప

కర్నూలు,సెప్టెంబర్ 4,మనం న్యూస్ : రాష్ట్ర గిరిజన శాఖ మంత్రి, డిప్యూటీ సీఎం పీడిక రాజన్న దొర నిజాయితీ పరుడని ట్రైబల్ స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు రాగిరి చంద్రప్ప తెలిపారు . నీతి నిజాయితీలకు మారుపేరుగా గిరిజన ప్రజల మన్ననలు పొందుతున్న రాజన్న దొరపై నిరాధారమైన ఆరోపణలు చేస్తే సహించబోమని స్పష్టం చేసారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి సహకారంతో అనునిత్యం గిరిజనాభివద్ధికి పరితపిస్తూ, గిరిజనులను ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా అభివద్ధి చేయాలని తపిస్తున్న రాజన్న దొరపై స్థాయికి మించి అవాకులు చెవాకులు మాట్లాడితే తీవ్రపరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. గతంలో టీడీపీ ప్రభుత్వం గిరిజనాభివద్ధిని పూర్తిగా విస్మరించిందని విమర్శించారు. రాష్ట్రంలో గిరిజనాభివద్ధి కార్యక్రమాలను పారదర్శకంగా ముందుకు తీసుకుపోవడంలో కీలకపాత్ర పోషిస్తున్న రాజన్న దొరను నైతికంగా దెబ్బ తీయాలన్న కుట్ర పూరితమైన ఆలోచనలతోనే టీడీపీ నేతలు ఇలాంటి నిరాధారమైన ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. టీడీపీ నేతలకు నీతి నిజాయితీ ఉంటే రూ.118 కోట్లు రుపాయలు దిగమింగి ఐటీ అధికారులకు దొరికిన గజదొంగ చంద్రబాబు నాయుడు అవినీతిని గురించి సమాధానం చెప్పాలని నిలదీసారు.

రైతు సంఘం రాష్ట్ర నాయకుడు టి.రామకృష్ణకు ఘన నివాళి

ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం

కర్నూలు,సెప్టెంబర్ 4,మనం న్యూస్ : రైతు సంఘం రాష్ట్ర నాయకుడు టి.రామకృష్ణ వర్ధంతి కార్యక్రమం నగరంలోని స్థానిక కార్మిక కర్షక భవన్లో జరిగింది. సోమవారం జరిగిన ఈ కార్యక్రమంలో మొదటటి రామకష్ణ చిత్రపటానికి పూలమాలవేసి జోహార్లు అర్పించారు. అనంతరం ఏపీ రైతు సంఘం కర్నూలు ప్రధాన కార్యదర్శి జి రామకష్ణ మాట్లాడుతూ టీ రామకష్ణ ఏడవ వర్ధంతి సందర్భంగా ఆయన రైతులకు చేసినటువంటి సేవలను కొనియాడారు. జిల్లాలో రైతు ఉద్యమం కోసం మంచి కషి చేశాడని ప్రధానంగా పట్టు రైతులు, సీడు రైతుల కోసం అహర్నిశలు పనిచేశాడని ఆయన గుర్తు చేశారు. ఆత్మకూర్ తాలూకా పాములపాడు మండలం లింగాలలో జన్మించిన టి రామకష్ణ తన చిన్నతనం నుండే వామపక్ష రాజకీయాల వైపు మళ్లీ దోపిడీ సమాజానికి వ్యతిరేకంగా అనేక ఉద్యమాలు చేశాడని ఆయన గుర్తు చేశారు. రాష్ట్ర స్థాయిలో రైతు వాణి పత్రిక కోసం, సహాయ కార్యదర్శిగా కూడా పనిచేసే రైతులకు తన సేవలు అందించాడన్నారు. దోపిడీ లేనటువంటి సమాజం రావాలని కోరుకున్న వాడు రామకష్ణ అని, అలాంటి సమాజం కోసం రైతు సంఘం కార్యకర్తలందరూ పని చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం సీనియర్ నాయకులు జి ఆంజనేయులు, రైతు సంఘం కర్నూలు మండల కార్యదర్శి మత్యుంజయ, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు హుస్సేనయ్య, వి.వెంకటేశ్వర్లు, సిఐటి యునాయకులు మధు, ఎల్లగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఆర్జే రత్నాకర్ జన్మదిన వేడుకలు

- గజమాలతో సత్కరించిన సామకోటి ఆదినారాయణ

గోరంట్ల, సెప్టెంబర్ 04, మనం న్యూస్ : శ్రీ సత్యసాయి జిల్లా కేంద్రమైన పుట్టపర్తిలో సోమవారం శ్రీ సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్ట్ సభ్యులు ఆర్జే రత్నాకర్ 53వ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా రత్నాకర్ జన్మదినాన్ని పురస్కరించుకుని రత్నాకర్ నివాసం వద్ద పెద్ద ఎత్తున ప్రజాప్రతినిధులు, అధికారులు అనధికారులు అభిమానులు ప్రజలు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీ సత్యసాయి జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యదర్శి సామకోటి ఆదినారాయణ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా తయారు చేయించిన భారీ గజమాలను క్రేన్ సహాయంతో సత్కరించి ఘనంగా సన్మానిస్తూ, కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సామకోటి ఆదినారాయణ మాట్లాడుతూ. రత్నాకర్ పలకరింపు ఓ ప్రేమానురాగంతో ఉంటుందని, ఆయన చిరునవ్వు ఓ ధైర్యంగా, కరువు జిల్లాకు భరోసాను నింపిన కారుణామయడు రత్నాకరని, జనహదయనేత, ప్రజా సేవకుడు ఎల్లవేళలా ప్రజల కోసం పరితపించే సేవమూర్తి, నిస్వార్ధం సేవకుడు, మంచి తనానికి నిలువుటద్దం రత్నా కర్ అని, స్నేహస్వాభావి, సమజాశ్రేయస్సు కోసం అహర్నిశలు పరితపించే ప్రేమికుడని సేవేమార్గం ప్రేమే లక్ష్యంతో ఎంతో మందికి సహాయ సహకారాలు అందించిన సేవా మూర్తి అని, అందరూ బాగుండాలి అందులో మనం ఉండాలి అనే భావంతో ముందుకుసాగుతున్న మెన్నతమైన మాతమూర్తి రత్నాకర్ అని కొనియాడారు. శ్రీ భగవాన్ సత్యసాయి బాబా వారి దివ్య ఆశీస్సులు మీపై ఎల్లవేళలా ఉండాలని మనసారా కోరుకుంట్టున్నానని మరొక్కసారి హదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్నామని సామకోటి ఆదినారాయణ తెలిపారు. ఈ కార్యక్రమంలో బేకరీ నాయుడు, కేశాని ఆదినారాయణ, మాదినేనిమురళి, రాజు, వెంకట్రాముడు తదితరులు పాల్గొన్నారు.

తాగునీరు శుద్దీకరణ కేంద్రాన్ని పరిశీలించిన మంత్రి

బళ్ళారి, సెప్టెంబర్ 04, మనం ప్రతినిధి : రాష్ట్ర యువజన సేవా క్రీడా విభాగం, ఎస్టి సంక్షేమ శాఖ మంత్రి బి నాగేంద్ర బళ్లారి సమీపంలో సంగనకల్లు గ్రామం వద్ద తాగునీరు ప్యూరిఫైయర్ చేసే కేంద్రాన్ని సందర్శించి పరిశీలన జరిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నగరానికి ఇది సరఫరా చేసే తాగునీరు పరిశుభ్రతతో కూడి ఉండేందుకు అవసరమయ్యే అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. మీరు స్టార్ట్ చేసే కేంద్రాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రపరచాలని, తాగునీరు సరఫరా చేసే సమయంలో ఒకటికి రెండుసార్లు పరిశీలన జరిపి మీరు సరఫరా చేయాలన్నారు. కలుషిత నీరు తాగునీటిలో కలవకుండా ఉండేందుకు అవసరమయ్యే అన్ని చర్యలు పాటించాలి అన్నారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో జిల్లా అధికారి ప్రశాంత్ కుమార్ మిశ్రా, సిటీ కమిషనర్, జి ఖలీల్ సాబ్, తాగునీటి సరఫరా కేంద్రం ఇంజినీర్లు సిబ్బంది పాల్గొన్నారు.

కూలిన బ్రిడ్జి వెంటనే నిర్మించాలి : సిపిఎం

- హెచ్ఎల్‌సి కాలువ మీద కూలిపోయిన బ్రిడ్జి
- ఇదేనా మీరు రైతులకు ఇచ్చే భరోసా
- పొలాల్లోకి వెళ్ళేందుకు రాస్తా లేక ఇబ్బందులు పడుతున్న రైతులు
- నియోజకవర్గ నాయకులారా ఒక్కసారి ఇటువైపు చూడండి



బుక్కరాయసముద్రం, సెప్టెంబర్ 04, మనం న్యూస్ : మండల కేంద్రంలోని సంజీవపురం గ్రామంలో రైతులు పొలాల్లోకి వెళ్లే బ్రిడ్జి కూలిపోవడంతో నానా అవస్థలకు గురి అవుతున్న పట్టించుకునే నాయకులే కరువయ్యారని సిపిఎం నాయకులు విమర్శిస్తున్నారు. రైతు ప్రభుత్వం అని చెప్పుకునే అధికార పార్టీ నేతలకు సంజీవపురం గ్రామంలో రైతుల పడుతున్న కష్టాలు మరి కనిపించడం లేదా లేక వినిపించడం లేదా, ఎన్నికల సమయంలో రైతే రాజు రైతు లేకపోతే దేశం లేదు అంటూ రైతే దేశానికి వెన్నుముక ఇలాంటి ఉపన్యాసాలు దంచి కొట్టడమే గాని రైతుల పడుతున్న కష్టాలు గానీ ఇబ్బందులు గాని ఎవరికి పట్టవా? నియోజకవర్గం నాయకులారా సంజీవ పురం గ్రామంలో రైతులు పొలాల్లోకి వెళ్లడానికి దారి లేక ఎంత ఇబ్బంది పడుతున్నారో ఒక్కసారి వచ్చి చూడండి బ్రిడ్జి నిర్మాణం కోసం అవసరమైనంత నిధులు మంజూరు చేసేలా చూసి రైతులను ఆదుకోండి పొలాల్లోకి వెళ్లాలంటే కాలువలో నుంచే వెళ్లే పరిస్థితి నుండి రైతులను తప్పించండి ఇప్పటికైనా మీ మనసు కరగకుంటే సిపిఎం ఆధ్వర్యంలో రైతన్నలకు బాసటగా ఆందోళనలో చేపట్టాల్సి వస్తుందని వారు హెచ్చరించారు.

ప్రభుత్వ వైద్య సేవలను ప్రజల్లోకి తీసుకెళ్లండి

- సీఎం జగన్ నాయకత్వంలో వైద్యరంగానికి పెద్దపీట
- ముఖ్యమంత్రి చొరవతో ఇప్పటికే సర్వజనాస్పత్రి విస్తరణ పనులు
- మెరుగైన వైద్య సదుపాయాలు కల్పించడమే మా లక్ష్యం
- అనంతపురం ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి స్పష్టీకరణ
- సూపర్‌స్పెషాలిటీ ఆస్పత్రి వద్ద క్రిటికల్ కేర్ సెంటర్‌కు శంకుస్థాపన
- 8 నెలల్లో పనులు పూర్తి చేయాలని అధికారులకు ఆదేశం
- సేవలను ప్రజలు వినియోగించుకోవాలి : ఎంపీ రంగయ్య

అనంతపురం, సెప్టెంబర్ 04. మనం న్యూస్: ప్రభుత్వ సర్వజనాస్పత్రి, సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రుల్లో అందుతున్న వైద్య సేవలను ప్రజల్లోకి మరింతగా తీసుకెళ్లాలని అనంతపురం ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి సూచించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం వైద్యరంగానికి పెద్దపీట వేస్తున్నట్లు చెప్పారు. సోమవారం నగరంలోని సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి వద్ద 50 పడకల సామర్థ్యంతో రూ.23.75 కోట్ల నిధులతో క్రిటికల్ కేర్ సెంటర్‌కు ఎంపీ రంగయ్య, జెడ్పీ చైర్‌పర్సన్ గిరిజమ్మ, మేయర్ మహమ్మద్ వసీంతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనంత మాట్లాడుతూ పేదవాడికి జబ్బు చేస్తే ముందుగా చూసేది ప్రభుత్వ ఆస్పత్రుల వైపేనని. అందుకే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వైద్య రంగాన్ని బలోపేతం చేస్తున్నాయన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ప్రత్యేక చొరవ వల్ల ఇప్పటికే నాడు-నేడు కార్యక్రమం కింద రూ.300కోట్లతో సర్వజనాస్పత్రి విస్తరణ పనులు జరుగుతున్నాయన్నారు. ఇందుకోసం ఆర్అండ్‌బి, ఇరిగేషన్‌కు సంబంధించి స్థలాలను స్వాధీనం చేసుకున్నామన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సూపర్‌స్పెషాలిటీ ఆస్పత్రిని ప్రజలకు అందుబాటులోకి తెచ్చినట్లు తెలిపారు. ఇక్కడ ఏడు రకాల సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని, 500కు పైగా మేజర్, మైనర్ ఆపరేషన్లు నిర్వహించినట్లు చెప్పారు. సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రితోపాటు సర్వజనాస్పత్రిలో మెరుగైన వైద్య సదుపాయాలను అందుబాటులోకి తెస్తున్నామని అన్నారు. గతంలో వైద్య చికిత్సల కోసం కర్నూలు, బెంగళూరు, హైదరాబాద్ వెళ్లే పరిస్థితి ఉండేదని, కానీ ఇక్కడ కూడా క్రిటికల్ కేసులకు చికిత్స అందుతోందన్నారు. ఈ విషయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. తాజాగా శంకుస్థాపన చేసిన క్రిటికల్ కేర్ సెంటర్‌ను ఎనిమిది నెలల్లో పూర్తి చేసి వినియోగంలోకి తీసుకురావాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. అనంతపురం ఎంపీ రంగయ్య మాట్లాడుతూ.. ప్రైవేట్ ఆస్పత్రుల్లో వైద్యం అందుకోవాలంటే లక్షలు ఖర్చు చేసుకోవాల్సిన పరిస్థితి ఉందన్నారు. కానీ జగన్ మోహన్‌రెడ్డి నాయకత్వంలో నేడు ప్రభుత్వ ఆస్పత్రుల్లో మెరుగైన వైద్య సదుపాయాలు అందుబాటులోకి వచ్చాయన్నారు. అత్యాధునిక సౌకర్యాలు కల్పిస్తున్నామన్నారు. క్లిష్ట పరిస్థితుల్లోనూ వైద్యం అందుతోందని చెప్పారు. సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిలోని సేవలను ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. అనంతరం సూపరింటెండెంట్ డాక్టర్ కేఎస్ఎస్ వెంకటేశ్వరరావు, ఇతర వైద్యులతో సమావేశమయ్యారు. ప్రజలకు మెరుగైన వైద్యం అందించే విషయంలో ఎక్కడా నిర్లక్ష్యం వద్దని ఎమ్మెల్యే అనంత సూచించారు. ఎలాంటి సమస్య ఉన్నా తన దష్టికి తీసుకురావాలని, అందరూ సమిష్టిగా పని చేయాలని తెలిపారు. కార్యక్రమంలో సర్వజనాస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కేఎస్ఎస్ వెంకటేశ్వరరావు, మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ శ్రీదేవి, ఆర్ఎంఓ డాక్టర్ పద్మజ, అకడమిక్ వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ సుబ్రమణ్యం, అడ్మినిస్ట్రేషన్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ సౌజన్య కుమార్, ఏపీఎంఎస్ఐడీసీ ఈఈ మహబూబ్, డీఈ శ్రీనివాసులు నాయుడు, నర్సింగ్ సూపరింటెండెంట్ మంజు, గ్రేడ్-2 నర్సింగ్ సూపరింటెండెంట్ రజని, కార్పొరేటర్ సంపంగి రామాంజినేయులు, వైసీపీ మహిళా విభాగం నగర అధ్యక్షురాలు కష్ణవేణి పాల్గొన్నారు.

రైతాంగాన్ని నట్టేట ముంచిన వైసిపి

- సిపిఎం పోతులయ్య

రాప్తాడు, సెప్టెంబరు 04, మనం న్యూస్ : పంట నష్టపరి హారాన్ని అందించి రైతులను వెంటనే ఆదుకోవాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి పోతులయ్య తెలియజేశారు. సోమవారం రాప్తాడు మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ముందు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. అనంతరం తాహసిల్దార్ లక్ష్మీనరసింహులుకు రైతాంగ సమస్యలను వెంటనే పరిష్కరించాలని వినతిపత్రం అందజేశారు. ఈ సంధర్భంగా మాట్లాడుతూ. వైసీపీ ప్రభుత్వం రాష్ట్ర రైతాంగాన్ని నట్టేట ముంచిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. పంట నష్ట పరిహారం ఇన్సూరెన్స్‌లు అరా. కొరా అందించి చేతులు దులుపుకుంది అని అన్నారు. డ్రిప్ 90% సబ్సిడీ ఇవ్వడంలో విఫలమైంది. పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించడంలో విఫలమైంది. ఇలా చెప్పుకుంటూ పోతే వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఇప్పటివరకు ఒక్క మండలంలో కూడా 100 మంది రైతులు బాగుపడిన దాఖలాలు లేవన్నారు. రైతుల కోసం ప్రవేశపెట్టిన పథకాలను అమలు చేయడంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి విఫలమయ్యారు అనడంలో సందేహం లేదన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం పంటలు సాగుచేసి ఎండిపోయిన రైతులకు కనీసం ఎకరాకు రూ.50,000 ఇవ్వాలి. విత్తనం వేయలేని రైతులకు ఎకరాకు రూ.30,000 ఇవ్వాలి. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా ప్రస్తుతం అమలవుతున్న 100 రోజుల పనిని రెండు వందల రోజులకు పెంచాలి. వ్యవసాయానికి 9 గంటల విద్యుత్ ఇవ్వాలి. విద్యుత్ ఛార్జీలు తగ్గించాలి. స్మార్ట్ మీటర్లను రైతుల మోటార్లకు బిగించరాదు. సర్దుబాటు చార్జీలు రద్దు చేయాలి. రూ .400కే గ్యాస్ ఇవ్వాలి. సంవత్సరానికి మూడు సిలిండర్లు ఉచితంగా ఇవ్వాలి. నిత్యావసర వస్తువుల ధరలను తగ్గించాలి. పెట్రోల్, డీజిల్ ధరలను నియంత్రించాలి.ప్రజాపంపిణీ ద్వారా కందిపప్పు, నూనె, ఇతర సరఫరా పునరుద్ధరించాలని ఏపీ రైతు సంఘం డిమాండ్ చేస్తోందన్నారు. లేనిపక్షంలో రైతులు ప్రజలు వైసిపి ప్రభుత్వానికి చరమగీతం పాడుతారని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చంద్రశేఖర్ రెడ్డి గాండ్లపర్తి పోతలయ్య సుబ్బారెడ్డి రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

పోలీసు స్పందనకు 85 ఫిర్యాదులు

- విచారణ జరిపి చట్ట పరిధిలో న్యాయం చేస్తాం
- జిల్లా ఎస్పీ రఘువీర్ రెడ్డి

నంద్యాల ప్రతినిధి. సెప్టెంబర్ 04. మనం న్యూస్: నంద్యాల జిల్లా బొమ్మల సత్రం వద్ద గల జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన స్పందన కార్యక్రమంలో ఫిర్యాదిదారుల నుంచి నంద్యాల జిల్లా ఎస్పీ రఘువీర్ రెడ్డి 85 ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా నలుమూలల నుండి విచ్చేసిన ఫిర్యాదిదారుల సమస్యలను జిల్లా ఎస్పీ గారు అడిగి తెలుసుకుని సంబంధిత అధికారులతో స్వయంగా ఫోన్ లో మాట్లాడి చట్టపరిధిలో ఫిర్యాదిదారుల సమస్యలను సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు.చట్ట పరిధిలో చట్టపరంగా ఉన్న సమస్యలకు తక్షణమే పరిష్కారం చూపాలని, స్పందన ఫిర్యాదులను మళ్ళీ పునరావతం కాకుండా చూడాలని, స్పందన పిర్యదుల పట్ల నిర్లక్ష్యం గా వ్యవహరించరాదని సంబంధిత పోలీసు అధికారులతో ఫోన్ లో మాట్లాడి పరిష్కారం చూపాలని ఆదేశించారు.

ఫిర్యాదులలో కొన్ని

ఉమ్మడి కుటుంబంకు సంబంధించి 1.35 ఎకరాల భూమి ఉంది. నేను కూలి పనుల నిమిత్తం బెంగళూరుకు వలస వెళ్లి తిరిగి వచ్చేసరికి నా రెండవ కుమారుడుపూల. లక్ష్మన్న మాకు తెలియకుండా మొత్తం భూమిని అమ్మి ఎవరికి చెప్పుకుంటారో చెప్పుకో అని మమ్మల్ని చంపుతానని నా కుమారుడు పూల. లక్ష్మన్న బెదిరిస్తున్నాడని మరియు అన్యాయంగా కొనిన నల్లగట్ల భాస్కర్ రెడ్డి పైన, అమ్మిన పూల లక్ష్మన్న పైన చట్టపరమైన చర్యలు తీసుకొని మాకు న్యాయం చేయండని బత్తులూరు గ్రామానికి చెందిన పూల. సుబ్బమ్మ జిల్లా ఎస్పీ కి ఫిర్యాదు చేశారు. కాంట్రాక్ట్ పద్ధతిలో రెవెన్యూ విభాగంలో, వెటర్నరీ విభాగంలో, హెల్త్ విభాగంలో ఉద్యోగాలు ఇప్పిస్తామని నమ్మించి దాదాపు 5 మంది నుండి పది లక్షల రూపాయలు తీసుకుని కర్నూలుకు చెందిన మూర్తి మోసం చేసి నాడని మాకు న్యాయం చేయండి అని అబెలం కు చెందిన సునీత జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేశారు. డోన్ టౌన్‌కు చెందిన పవన్, కమలేష్,చంపత్ లాల్ అనువ్యక్తులకు 05 లక్షలు అప్పుగా ఇచ్చాను. కొద్ది రోజులు వడ్డీ బాగానే ఇచ్చారు. తర్వాత డబ్బులు అడుగగా అక్కడినుండి పారిపొయ్యారు. తర్వాత వారు వచ్చి మీ అప్పుకు బదులుగా మీ షాపులో పనిచేసి అప్పు కడతామనగా మేము నమ్మి షాపులోని స్టాక్ అప్పజెప్పగా వారు దానితో పారిపోయ్యారని నాకు న్యాయం చేయండి అని డోన్ పట్టణానికి చెందిన నాజీమ జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేశారు. నంద్యాల జిల్లా ప్రజలకు తెలియజేయడం ఏమనగా పోలీస్ స్పందన ఫిర్యాదుల గురించి సమాచారం తెలుసుకోవడానికి, మరియు సెంట్రల్ కంప్లైంట్ సెల్ గురించిన సమాచారం తెలుసుకొనుటకు శాంతిభద్రతలకు సంబంధించిన విషయాల కొరకు నంద్యాల జిల్లా ఎస్పీని సంప్రదించాలి లేదా మాట్లాడాలి అనుకున్న ఫిర్యాదుదారులు 9154987020 నంబర్‌కు ఫోన్ చేసి గాని లేదా మీ యొక్క సమస్యలకు సంబంధించిన ధ్రువపత్రమును వాట్సాప్ ద్వారా గాని తెలియజేయవచ్చును. దూర ప్రాంతాలనుండి వచ్చువారు వ్యయప్రయాసలతో జిల్లా పోలీసు కార్యాలయానికి రాకుండా ఈ సదుపాయం ఉపయోగించుకోవాలని మీ యొక్క సమస్యలకు సంబంధించిన ధ్రువపత్రమును వాట్సాప్ ద్వారా గాని తెలియజేయాలని వాటిపై ప్రత్యక శ్రద్ధ తీసుకోవడం జరుగుతుందని ఎస్పీ తెలియజేశారు. నంద్యాల జిల్లా ఎస్పీ స్పందకు వచ్చిన ఫిర్యాదిదారులకు ఓంకారం ధేవస్థానం వారిచే భోజన వసతి ఏర్పాటు చేసినారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ గారితో పాటు నంద్యాల డిఎస్పీ మహేశ్వర్ రెడ్డి, స్పెషల్ బ్రాంచ్ డిఎస్పీ జె. వి సంతోష్ , ఎస్ఐ హరినాద్ రెడ్డి పాల్గొన్నారు.

నిత్యావసర సరుకుల రేట్లు తగ్గించాలని సీపీఎం డిమాండ్

పత్తికొండ, సెప్టెంబర్ 04. మనం న్యూస్ : కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల విధానాలను నిరసిస్తూ పెంచిన విద్యుత్,నిత్యవసర వస్తువుల ధరలు తగ్గించాలని, నిరుద్యోగాన్ని నిర్మూలిం చాలని,సోమవారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పత్తికొండ మండల కేంద్రంలోని తసిల్దార్ కార్యాలయం ఎదురుగా ధర్నా నిర్వహించి అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని తాసిల్దార్ ప్రసాదుకు సమర్పిం చారు ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి రంగారెడ్డి సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు దస్తగిరి,వెంకటే శ్వర రెడ్డి, సురేంద్ర,గోపాల్, సిద్దయ్య గౌడ్, నాయకులు పెద్ద కాశి, రాముడు, అప్పన్న, నడిపి మాణిక్యం, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

తొలగించిన ఓటర్ల జాబితా పునః పరిశీలన ప్రక్రియ పక్కాగా చేపట్టాలి

- జిల్లా కలెక్టర్ పి అరుణ్ బాబు

పెనుకొండ, సెప్టెంబర్ 04, మనం న్యూస్ : తొలగించిన ఓటర్ల జాబితా పునః పరిశీలన ప్రక్రియ పక్కాగా చేపట్టాలని జిల్లా కలెక్టర్‌హా పి.అరుణ్ బాబు అధికారులకు సూచించారు. జనవరి 6 2022 నుంచి ఆగస్టు 31 2023 వరకు తొలగించిన ఓటర్ల జాబితా పునః పరిశీలనలో భాగంగా జిల్లా కలెక్టర్‌హాపి. అరుణ్ బాబు సోమవారం మధ్యాహ్నంహా పెనుకొండ మండలంలోని వెంకటరెడ్డిపల్లి పొలింగ్ స్టేషన్ నంబర్ 167, 168, కొండంపల్లి పోలింగ్ స్టేషన్ నంబర్ 187 నందు గల సుగాలి అనిత బాయ్, చౌలి బాయ్ ఇళ్లను జిల్లా కలెక్టర్ స్వయంగా తనిఖీ చేశారు. బిఎల్‌వోలు మీ ఇంటిని సందర్శించారా లేదా నూతన ఓటర్లను గుర్తించారా లేదా అని వాకబ్ చేశారా అని కలెక్టర్ అడిగారు. వారు సంతప్తికరంగా సమాధానం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పెనుకొండ సబ్ కలెక్టర్ కె.కార్తిక్, స్పెషల్ ఆఫీసర్ పద్మమ్మ, తహశిల్దార్ స్వర్ణలత, మున్సిపల్ కమిషనర్ వంశీకృష్ణ భార్గవ్, ఎలక్షన్ డిప్యూటీ తహశీల్దార్ హనుమంతు, ఎలక్షన్ సీనియర్ అసిస్టెంట్ గణేష్ కుమార్ పాల్గొన్నారు.

బళ్లారిలో నేడు ఎన్‌టిఆర్ విగ్రహావిష్కరణ చేయనున్న మాజీ సీఎం చంద్రబాబు

బళ్ళారి, సెప్టెంబర్ 4, మనం ప్రతినిధి : విశ్వవిఖ్యాత నటసార్వభౌమ, నందమూరి తారక రామారావు (ఎన్.టి.ఆర్) విగ్రహావిష్కరణ నేడు మంగళవారం నగరంలోని కమ్మభవన్ ఎదుట ఆంధ్రప్రదేశ్ మాజీ, ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ నాయకుడు నారా చంద్రబాబు నాయుడు చేతులు మీదుగా జరుగుతుందని కమ్మ మహాజన సంఘం అధ్యక్షుడు ముండ్లూరి, అను కుమార్ తెలిపారు. ఏపీలోని తెనాలి పట్టణంలో 7 అడుగుల విగ్రహాన్ని, బంగారు వన్నెతో రూపొందించిన ఈ విగ్రహాన్ని చంద్రబాబు నాయుడు ఆవిష్కరిస్తారని తెలిపారు. ఉదయం హైదరాబాద్ నుంచి విమాన మార్గాన త్వరగా సమీపంలోని జిందాల్ ఎయిర్పోర్టుకు చేరుకుంటారని, అక్కడి నుండి రోడ్డుమీద వాహనాల్లో బాలాజీ క్యాంపు చేరుకొని అక్కడ నూతనంగా రూపొందించిన శివ దేవస్థానాన్ని ప్రారంభిస్తారు అన్నారు. అనంతరం బళ్ళారి నగరం చేరుకొని కమ్మ భవనం ఎదుట ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ చేస్తారన్నారు. కార్యక్రమా రాష్ట్ర మంత్రి బి నాగేంద్ర, బళ్లారి సిటీ ఎమ్మెల్యే నారా భరత్ రెడ్డితో పాటు, ప్రముఖులు, కమ్మ సమాజం నాయకులు అధిక సంఖ్యలో పాల్గొంటారని తెలిపారు. ఈ సందర్భంగా యువ నాయకులు నేతత్వంలో బైక్ ర్యాలీ కార్యక్రమం కూడా జరుగుతుందని వివరించారు.

స్పందన అర్జీదారులకు రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో అన్నదానం

నంద్యాల ప్రతినిధి, సెప్టెంబరు 04. మనం న్యూస్: ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా ప్రెసిడెంట్ కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రతి సోమవారము స్పందన అర్జీదారులకు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నరు. అందులో భాగంగా సోమవారం. రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్నిజడ్పీ సీఈవో సుబ్బారెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటరమణ, ప్రభుత్వ ఆస్పటల్ సూపర్డెంట్ డాక్టర్ ప్రసాద్ రావు, ఏపీడి ఏసుదాసు తదితరులు ముఖ్య అతిథులుగా హాజరై 200 మంది స్పందన అర్జీదారులకు అన్నం పంపిణీ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌బి సిసిడిస్టిక్ కోఆర్డినేటర్ విజయకుమార్, రెడ్ క్రాస్ డిఎఫ్ఓ రాజు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

స్వీకరించిన అర్జీలను సత్వరమే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలి

- ఇంఛార్జి కలెక్టర్ నారపురెడ్డి మౌర్య

కర్నూలు, సెప్టెంబర్, 04, మనం న్యూస్ : జగనన్నకు చెబుదాం – స్పందన కార్యక్రమం ద్వారా స్వీకరించిన అర్జీలను సత్వరమే నాణ్యతతో పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఇంఛార్జి కలెక్టర్ నారపురెడ్డి మౌర్య సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం జిల్లా పరిషత్ మీటింగ్ హాలులో ప్రజా సమస్యల పరిష్కార వేదిక ''జగనన్నకు చెబుదాం–స్పందన'' కార్యక్రమంలో ప్రజల నుంచి వచ్చిన వినతులను ఇంఛార్జి కలెక్టర్ నారపురెడ్డిమౌర్య అర్జీలను స్వీకరించారు. ఈ కార్యక్రమానికి జిల్లాస్థాయి అధికారులు, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మండలస్థాయి అధికారులు పాల్గొన్నారు. ఇంఛార్జి కలెక్టర్ నారపు రెడ్డి మౌర్య మాట్లాడుతూ పిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు. క్షేత్ర స్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేసి అర్జీదారుడు సంతప్తిచెందేలా నిర్ణీత గడువులోపు అర్జీలను బియాండ్ ఎస్ఎల్ఏలోకి వెళ్లకుండా తప్పనిసరిగా పరిష్కరించాలని ఆదేశించారు. ల్యాండ్ లింకేజేస్‌కు సంబంధించి ఆధార్ సీడింగ్, మ్యూటేషన్స్‌కు సంబంధించి ఫార్మ్ 8 జనరేట్‌ను త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని తహాశీల్దార్లను ఆదేశించారు. అదే విధంగా మండలాల్లో ఉన్న పోలింగ్ స్టేషన్ల తనిఖీ 31వ తేది ఆగస్టు నుంచి జరుగుతుందని సంబంధిత ఏఈఆర్ఓ/తహాశీల్దార్లు ఫిజికల్ వెరిఫికేషన్ చేసి సెప్టెంబరు 15వ తేదిలోపు తనిఖీ నివేదిక అందజేయాలన్నారు. రేషన్ బియ్యం సరఫరా చేసే ఎండియూ ఆపరేటర్లు ఇంటింటికీ వెళ్లి బియ్యం సరఫరా చెయ్యడం లేదన్న ఫిర్యాదులు ఎక్కువగా వస్తున్నాయని, అందుకుగాను సంబంధిత మండలాల తహాశీల్దార్లు నెల ఒక సారి ఎండియూ ఆపరేటర్లతో సమీక్షలు నిర్వహించుకొని రేషన్ బియ్యం సజావుగా ఇంటింటికి చేరేలా చర్యలు తీసుకోవాలని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా తహాశీల్దార్లను జిల్లా ఇంచార్జి కలెక్టర్ ఆదేశించారు.

ప్రజా సమస్యల పరిష్కార వేదిక ''జగనన్నకు చెబుదాం- స్పందన'' కార్యక్రమంలో కొన్ని వినతులు...

ఓర్వకల్లు మండలం లొద్దిపల్లె గ్రామ నివాసి సి. మద్దిలేటి, నాకు బొడుమానుపల్లి గ్రామ పొలిమేరలో సర్వే నెంబర్ 20/2, 20/3 లలో 2 ఎకరాల 37 సెంట్లు భూమి కలదు. నా భూమిని అన్ లైన్ లో నమోదు చేయించాలని కోరుతూ అర్జి సమర్పించారు. సి.బెళగల్ మండలం కొత్త కోట గ్రామ నివాసి వడ్డే చిన్న ఆంజనేయులు నాకు సర్వే నెంబర్ 71/1 లో 50 సెంట్ల భూమి కలదు. నా భూమిని ప్రభుత్వ భూమిగా నమోదు చేశారు, అలా కాకుండా నా భూమిని నా పేరు మీదనే నమోదు చేయించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. వెల్దుర్తి మండలం రత్నపల్లి గ్రామము నివాసి మాదిగ హనుమంతుడు నాకు సర్వే నెంబర్ 1194 పైకి 3 ఎకరాల భూమి కలదు ఈ భూమిపై 30 సంవత్సరాల నుండి అనుభవంలో ఉన్నాను మేము ఎస్సి కులస్తులం నాకు పాస్ పుస్తకాలు ఇప్పించాలని కోరుతూ అర్జి సమర్పించారు. నందవరం మండలం టి సోమలగూడూరు గ్రామ నివాసి ఎం ప్రసాద్, నాకు సర్వే నెంబర్ 122/3లో 2 ఎకరాల 7 సెంట్ల భూమి కలదు, ఈ భూమి గత 30 సంవత్సరాల నుంచి అనుభవంలో ఉన్నది ఈ భూమిలో డి పట్టా నుండి పట్టా భూమి గా మార్పించాలని కోరుతూ అర్జి సమర్పించారు.

ప్రధాన కార్యదర్శికి ఘన స్వాగతం పలికిన జిల్లా ఉన్నతాధికారులు

కర్నూలు, సెప్టెంబర్ 04, మనం న్యూస్: మంత్రాలయ శ్రీ. రాఘవేంద్ర స్వామి 352వ ఆరాధనోత్సవాలలో పాల్గొనను న్న సందర్భంగా సోమవారం ఉదయం కర్నూలు పోలీసు అతిథి గహానికి చేరుకున్న రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.కె. ఎస్. జవహర్ రెడ్డికి జిల్లా ఇంఛార్జి కలెక్టర్ నారపురెడ్డి మౌర్య, డిఐజి సెంథిల్ కుమార్, జిల్లా ఎస్పీ జి.కష్ణకాంత్, సెబ్ అదనపు ఎస్పీ కష్ణకాంత్ పటేల్, మున్సిపల్ కమీషనర్ భార్గవ్ తేజ, డిఆర్ఓ నాగేశ్వరరావు, ఆర్డీవో హరి ప్రసాద్ తదితరులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఆయన పోలీసు అతిథి గహం నుండి మంత్రాలయానికి బయలుదేరి వెళ్లారు.

కౌతాళంలో నూతన పింఛన్లను పంపిణీ చేసిన వైసీపీ నాయకులు

కౌతాళం, సెప్టెంబర్ 04, (మనం న్యూస్): సియం జగనన్న ఈనెల 1వ తేదీన నూతనంగా పింఛన్లు పంపిణీ కార్యక్రమం అట్టహాసంగా చేపట్టారు.మంత్రాలయం ఎమ్మెల్యే వై బాలనాగిరెడ్డి మరియు యువనేత ప్రదీప్ రెడ్డి, ఆదేశాల మేరకు మండల కన్వనర్ దేశాయ్ ప్రహల్లాద ఆచారి మండల కేంద్రమైన కౌతాళంలో నూతనంగా మంజూరైన పింఛన్లు 37 మందికి అనగా అవ్వ తాతా, వికలాంగులకు మరియు వితంతువులకు నూతన పింఛన్లు పంపిణీ కార్యక్రమంలో సర్పంచ్ పాల్ దినకర్, పంచాయితీ కార్యదర్శి అంజినేయులు, ఉప సర్పంచ్ సక్రి తిక్కాయ,వైస్ ఎంపిపి బుజిస్వామి, మాజీ సర్పంచ్ అవతారం,సమద్ భాష, ఉమాపతి,రాజ్ అహమ్మద్, భీమేష్, రామకష్ణ, వీరేష్ ఈ కార్యక్రమంలో నాయకులు,కార్యకర్తలు. తదితరులు పాల్గొన్నారు

పార్లమెంట్ సమావేశాలలో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలి

- ఎమ్మార్పీఎస్ నాయకుల డిమాండ్

పత్తికొండ, సెప్టెంబర్ 04, మనం న్యూస్ : పార్ల మెంటు సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకష్ణ మాదిగ పిలుపు మేరకు ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంట్లో బిల్లు ప్రవే శపెట్టాలని అన్ని రాజకీయ పార్టీలు మద్దతు ఇవ్వాలని జరగబోయే పార్లమెంట్ సమావే శంలో బిజెపి ఎస్సీ వర్గీకరణ చేయాలని డి మాండ్ చేస్తూ సోమవారం కర్నూలు జిల్లా పత్తికొండలోని ఎమ్మార్పీఎస్ నాయకులు అన్ని పార్టీల నాయకులకు వినతి పత్రం ఇస్తూ జిల్లా నాయకులు రాముడు, తాగూర్ ఎంఎస్‌పి మండల అధ్యక్షుడు మనోహర్ మాదిగ ఎమ్మార్పీఎస్ పత్తికొండ మండల అధ్యక్షుడు ఈశ్వరయ్య అదేవిధంగా అనిల్ ఏలియా రాజు రవి ధను సూరి బాలన్న హనుమన్న బాబు పాల్గొనడం జరిగింది రౌండ్ టేబుల్ సమావేశానికి అన్ని పార్టీలు నాయకులు మద్దతు ఇవ్వాలని వారు కోరారు.

రాహుల్ గాంధీ ఇండియా కూటమికి భయపడి గ్యాస్ ధర తగ్గించిన మోడీ

- జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు యం సుధాకర్ బాబు

కర్నూలు, సెప్టెంబర్ 04, మనం న్యూస్: రాహుల్ గాంధీకి ఇండియా కూటమికి భయపడి మోడీ దాదాపు 1200 రూపాయలు ఉన్న గ్యాస్ ధరను 200 రూపాయలు తగ్గించారని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఎం సుధాకర్ బాబు విమర్శించారు. సోమవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన డిసిసి కార్యవర్గ సమావేశంలో సుధాకర్ బాబు గారు మాట్లాడుతూ దేశంలో ముస్లిం మైనార్టీకు ఎస్టీలకు రక్షణ లేకుండా పోతుందని దీనికి ఉదాహరణ మణిపూర్ ఉదంతమే కారణమని,రాహుల్ గాంధీ గారి భారత్ జోడో పాదయాత్ర తర్వాత దేశంలో ప్రజా స్పందన చూసి మోడీకి నిద్ర పట్టడం లేదని, మోడీ పగటి కలలు కంటూ రాహుల్ గాంధీ పార్లమెంట్ సభ్యత్వం రద్దు చేయించారని, ఇల్లు ఖాళీ చేయించాడని ఈ సంఘటనలపై సుప్రీంకోర్టు మొట్టికాయలు వేసిందని, ఈ దేశంలో ఉన్న మైనార్టీలను ఎస్టీలను ఊచకోత కోసి వారికి ఈ దేశంలో స్థానం లేకుండా చేయాలని చూస్తున్నారని ఒకే దేశం, ఒకే ఎన్నిక అనేది ఒక స్టంటు అని ఇది ప్రజాస్వామ్య దేశంలో సాధ్యం కాదని మోడీకి తెలుసని సరిగ్గా ఎన్నికలు జరిగితే మోడి ఓడిపోతాడని అన్ని ప్రచార సాధనాల ద్వారా తెలుసుకున్న మోడీ ఎన్ని జిమ్మిక్కులు చేసినా రాహుల్ గాంధీ గారిని ప్రధాని కాకుండా ఆపలేడని దేశంలో ఎవరి నోట విన్న రాహుల్ గాంధీ అంటున్నారని, రాహుల్ గాంధీ మాట్లాడే మాటలకు మోడీకి తూటాలుగా తగ్గుతున్నాయని మోడీ తప్పు చేశాడు కాబట్టి రాహుల్ గాంధీ గారి వంక ధైర్యంగా చూడలేక పోతున్నారని మోడీ ఎన్నికలు వస్తే ప్రజలు గుర్తుకు వస్తారని గ్యాస్ ధర తగ్గించడం ఎన్నికల స్టంట్ అని కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలలో గ్యాస్ ధర 500 రూపాయలకు ఇస్తుంటే 950 ఇవ్వడం ఏంటని అదే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే దేశ ప్రజలకు గ్యాస్ సిలిండర్ 500 కి ఇస్తారని, మోడీ రాహుల్ గాంధీకి, కాంగ్రెస్ పార్టీకి భయపడి 200 రూపాయలు గ్యాస్ ధర తగ్గించారని దేశంలో యువతలో రాహుల్ గాంధీ పై సానుభూతి పెరిగిందని రాహుల్ గాంధీ లాంటి యువకుడు ప్రధాని కావాలని దేశ యువత కోరుకుంటున్నారని ఒకప్పుడు 65 సంవత్సరాలు దాటిన వారు ఎన్నికల నుండి విరమించుకోవాలని మోడీ అన్నాడని, దానికి కట్టుబడి ఉండాలని మీ గురువు అద్వానీ గారిని పక్కన పెట్టిన మహా ఘనుడివి అని అమిత్ షా ఒక హత్య కేసులో జైలు శిక్ష అనుభవించి వచ్చిన అతనికి దేశానికి రె మంత్రి చేయడం దేశ ప్రజలు చేసుకున్న కర్మ అని సుధాకర్ బాబు విమర్శించారు. ఈ కార్యక్రమంలో నగర కాంగ్రెస్ అధ్యక్షులు జాన్ విల్సన్ డిసిసి ప్రధాన కార్యదర్శి కె సత్యనారాయణ గుప్త ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు ఎన్‌సిహెచ్ బజారన్న ఆదోని ఇంచార్జ్ దేవిశెట్టి ప్రకాష్ కోడుమూరు ఇంచార్జ్ దామోదరం రాధాకష్ణ రాష్ట్ర కార్యదర్శి చిప్పగిరి లక్ష్మీనారాయణ ఓబీసీ సెల్ జిల్లా చైర్మన్ కాసిం వలి డిసిసి ఉపాధ్యక్షులు ఎన్ చంద్రశేఖర్ సీనియర్ నాయకులు నీలకంఠప్ప మైనారిటీ సెల్ జిల్లా అధ్యక్షులు నూర్ అహ్మద్ మైనారిటీ సెల్ సిటీ అధ్యక్షులు షేక్ ఖాజా హుస్సేన్ మహిళా కాంగ్రెస్ సిటీ అధ్యక్షురాలు ఎస్ ప్రమీల డాక్టర్ సెల్ అధ్యక్షులు అమరేంద్ర రెడ్డి డిసిసి కార్యదర్శులు లాజరస్ రియాజ్ ఎజాస్ మహేంద్ర బాబు అమానుల్లా కాంగ్రెస్ నాయకులు కోఆర్డినేటర్లు బోయ కామయ్య మల్లారెడ్డి విక్టర్ జయకుమార్ జోసఫ్ నోయల్ కాంగ్రెస్ నాయ కులు వసి బాషా నాగ శేషు మిన్నెల మహిళా కాంగ్రెస్ నాయకులు సాయి భార్గవి అయ్యమ్మ మొదలగు వారు పాల్గొన్నారు

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెంచిన ధరలు తగ్గించాలని ధర్నా

భారత కమ్యూనిస్టు పార్టీ(మార్క్సిస్టు)
CPM
నందికొట్కూరు

నందికొట్కూరు టౌన్, సెప్టెంబర్ 04. (మనం న్యూస్): నందికొట్కూరు పట్టణంలో సోమవారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పెంచిన విద్యుత్, పెట్రోల్, డీజిల్, వంట గ్యాస్, నిత్యవసర సరుకుల ధరలు తగ్గించాలని నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, బిఆర్ఆర్ నగర్ గుడిసె వాసులకుపట్టాలు ఇవ్వాలని సిపిఎం పార్టీ కార్యాలయం నుండి పటేల్ సెంటర్ మీదుగా తాసిల్దార్ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి ధర్నా చేయడం జరిగింది .కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పెంచిన ధరలు తగ్గించకపోతే ఆందోళన కార్యక్రమం దశలవారుగా చేపడతామని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం నాగేశ్వరావు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమానికి సిపిఎం పార్టీ మండల నాయకుడు పి పక్కిరి సాబ్ అధ్యక్షత వహించగా ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం నాగేశ్వరావు ,సిపిఎం నాయకులు కే భాస్కర్ రెడ్డి, గోపాలకష్ణ బేస్తరాజు మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్ర మోడీ ఎన్నికల ముందు సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని, ధరలు వంద రోజుల్లో అదుపు చేస్తామని చెప్పిన నరేంద్ర మోడీ ప్రభుత్వం తొమ్మిది సంవత్సరాల కాలంలో ఉద్యోగాలు ఇవ్వకపోగా లక్షలాది పరిశ్రమలు మూతపడి ఉన్న ఉద్యోగాలను తొలగిస్తున్నారని వారు ఆరోపించారు, ధరలను అదుపు చేయకపోగా 400 గ్యాస్ సిలిండర్ను 1200 పెంచడం, పెట్రోల్, డీజిల్ ధరలు 70 నుంచి 115 కు పెంచడం ,నిత్యవసర సరుకులు ధరలు,కూరగాయల ధరలు సామాన్య, పేద మధ్యతరగతి ప్రజలకు అందుబాటులో లేకుండా పెట్టుబడుదారులు, వ్యాపారస్తులు ఆహార ధాన్యాలను గోధుమల్లో నిల్వచేసి కత్తిమ కొరత సష్టించి ధరలు విచ్చలవిడిగా పెంచి సొమ్ము చేసుకుంటున్న పాలక ప్రభుత్వాలు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని వారు ఆరోపించారు, విద్యుత్ రంగాన్ని నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రైవేటీకరణ చేస్తే ఆంధ్ర రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి మోడీ తీసుకున్న నిర్ణయాలను తూచి తప్పకుండా రాష్ట్రంలో అమలు చేస్తున్నారని పారారపించారు, రైతులకు బోర్లకు మీటర్లు బిగించడం, ఇళ్లకు స్మార్ట్ మీటర్లు బిగించబోతున్నారని వారు తెలియజేశారు, విద్యుత్తు రంగాన్ని ప్రైవేటుకులను చేయడం మూలంగా రైతులకు ఇస్తున్న ఉచిత విద్యుత్తు మరియు దళితులకు, గిరిజనులకు 200 వరకు ఇస్తున్న ఉచిత విద్యుత్తు భవిష్యత్తులో రద్దవుతుందని వారు తెలియజేశారు బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి నగర్ కాలనీలో 15 సంవత్సరాల నుంచి గుడిసెలు వేసుకున్న పేదలకు పట్టాలని కాలనీలో రోడ్లు మంచినీటి పైప్లైన్ విద్యుత్ సౌకర్యం కల్పించాలని వారు కోరారు సోమవారం స్పందన కార్యక్రమంలో పాల్గొనని అధికారులను సస్పెండ్ చేయాలని వారి డిమాండ్ చేశారు, గుడిసె వాసుల సమస్యలు వెంటనే పరిష్కరించకపోతే భవిష్యత్తులో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని వారు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో బేస్తరాజు సోడా బిబి ఆంజనేయులు నాగన్న కొంగర వెంకటేశ్వర్లు కష్ణ ఏసురత్నం రామిరెడ్డి నరసింహ రామకష్ణ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

25 లోపు ఓటర్ల జాబితాలో అన్ని మార్పులు చేర్పులు చేసే విధంగా చర్యలు చేపట్టండి

- రాష్ట్రఎన్నికల ప్రధాన అధికారి ముఖేష్ కుమార్ మీనా

National Conference of PwD Icons for Accessible Elections
सुगम्य चुनाव के लिए दिव्यांग आईकॉन्स के साथ राष्ट्रीय सम्मेलन
PwD App
Conference Hall - Vth Block
DISTRICT COLLECTORATE

కర్నూలు, సెప్టెంబర్ 04, మనం న్యూస్ : సెప్టెంబర్ 25 లోపు ఓటర్ల జాబితాకి సంబంధించిన అన్ని మార్పులు, చేర్పులు చేసే విధంగా చర్యలు చేపట్టాలని అన్ని జిల్లాల కలెక్టర్లను రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముఖేష్ కుమార్ మీనా అదేశించారు.సోమవారం విజయవాడ ఎన్నికల ప్రధాన అధికారి కార్యాలయం నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లతో రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముఖేష్ కుమార్ మీనా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముఖేష్ కుమార్ మీనా మాట్లాడుతూ సెప్టెంబర్ 25 లోపు ఓటర్ల జాబితాకి సంబంధించిన అన్ని మార్పులు, చేర్పులు చేసే విధంగా చర్యలు చేపట్టాలని అన్ని జిల్లాల కలెక్టర్లను రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముఖేష్ కుమార్ మీనా అదేశించారు. పెండింగ్ లో ఉన్న ఇంటింటి సర్వే, జంక్ క్యారెక్టర్స్‌ను సవరించి పరిష్కరించే వాటికి సంబంధించి కొన్ని జిల్లాలో ఇంకా పెండింగ్‌లో ఉన్నాయని వాటిని పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. 06.01.2022 నుండి 31.03.2023 వరకు ఓట్లను తొలగించిన వాటికి సంబంధించిన రీవెరిఫికేషన్ సెప్టెంబర్ 7 వ తేది నాటికి పూర్తి చేయాలని అన్నారు. రేషనలైజేషన్ ఆఫ్ పోలింగ్ స్టేషన్లకు సంబంధించిన పనులు పెండింగ్ లేకుండా చూసుకోవాలని అన్నారు. ఎఫ్ ఎల్ సి వర్క్‌షాప్ సెప్టెంబర్ 15 వ తేదీన విజయవాడలో ఎన్నికల సంఘం నిర్వహిస్తుందని, అందుకు గాను కలెక్టర్ ఒక సీనియర్ అధికారిని ఎఫ్ ఎల్ సి సూపర్‌వైజర్‌గా నియమించడంతో పాటు సంబంధిత సమావేశానికి కలెక్టర్లు, ఎఫ్ ఎల్ సి సూపర్‌వైజర్‌లు తప్పకుండా హాజరు కావాలన్నారు. క్లెయిమ్‌లు మరియు అభ్యంతరాలను అప్‌లోడ్ చేయడంలో ప్రతివారం నిర్వహిస్తున్న రాజకీయ పార్టీ ప్రతినిధుల సమావేశాల మినిట్స్ అప్లోడ్ చేయడంలో పురోగతి సాధిస్తున్నారని తెలిపారు.కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా ఇన్చార్జి కలెక్టర్ నారపురెడ్డి మౌర్య, మున్సిపల్ కమిషనర్ భార్గవ్ తేజ,డిఆర్ఓ నాగేశ్వరరావు, ఈఆర్ఓ మల్లికార్జునుడు, ఎన్నికల సూపరింటెండెంట్ మురళి తదితరులు పాల్గొన్నారు.

కోతిరాళ్ల ఉప సర్పంచ్‌గా నాగరాజు ఏకగ్రీవ ఎన్నిక

పత్తికొండ, సెప్టెంబర్ 04, మనం న్యూస్ : మండల పరిధిలోని కోతి రాళ్ల మజర గ్రామ పంచాయతీ కనకదిన్నె గ్రామానికి చెందిన ఉప్పర నాగరాజును ఉప సర్పంచ్‌గా మంగళవారం కోతిరాళ్ల సర్పంచ్ ఆంజనేయ,ఎన్నికల రిటర్నింగ్ అధికారి సూర్యనారాయణ ఆధ్వర్యంలో వార్డ్ మెంబర్ల తీర్మానంతో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా పంచా యతీ కార్యదర్శి ఎం మునిస్వామి ఆధ్వ ర్యంలో ఎన్నిక నిర్వహించారు. సర్పంచ్ ఆంజనేయ మాట్లాడుతూ సర్పంచ్ ఎన్నికల్లో గతంలో రెండున్నర సంవత్సరాలు ఉపసర్పంచ్‌గా పనిచేసిన వారు రాజీనామా చేయడంతో కొత్తగా కనకదిన్నె గ్రామానికి చెం దిన ఉప్పర నాగరాజును వార్డు మెంబర్ల ఏ కగ్రీవ తీర్మానంతో ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు. ఎన్నిక సందర్భంగా గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగ కుండా సీఐ మురళీమోహన్ ఆధ్వర్యంలో భద్రత ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు ప్రభాకర్ రెడ్డి, గొల్ల రామాంజ నేయులు,బయటిగేరి పెద్ద గిడ్డయ్య, సెక్రటరీ శీను, సచివాలయ పోలీస్ సువర్ణ, వాలం టరీ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలపై ధరల భారాన్ని తగ్గించాలి : సిపిఎం

కరెంట్ చార్జీలు తగ్గించాలి. నిత్యావసర వస్తువుల ధరలు తగ్గించాలి.
నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలి.
సిపియం పార్టీ ఆధ్వర్యంలో సమరభేరి - ధర్నా
భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు), మండల కమిటీ, వెల్దుర్తి

వెల్దుర్తి, సెప్టెంబర్ 04, (మనం న్యూస్): సిపిఎం కేంద్ర కమిటీ పిలుపుమేరకు వెల్దుర్తి మండల కేంద్రంలోనీ పాత బస్టాండ్ నందు సోమవారం సిపిఎం జిల్లా నాయకులు నగేష్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా నాయకులు నగేష్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ విధానాల వల్ల భారీగా నిత్యవసర వస్తువుల ధరలు, ముడి సమురు ధరలు తగ్గిన పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలు విద్యుత్ చార్జీలు పెరిగి ప్రజలకు తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులను సష్టిస్తుందని తెలిపారు. తక్షణమే భారీగా పెంచిన నిత్యవసర వస్తువుల ధరలను విద్యుత్ చార్జీలను తగ్గించాలని, మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇవ్వాలని, ఒక యూనిట్కి ఒక రూపాయికే విద్యుత్ సరఫరా చేయాలనిడిమాండ్ చేశారు.కేంద్రంలో రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేయాలని, దేశవ్యాప్తంగా 33% ఉపాధి లేక తీవ్రమైన ఇబ్బందులకు గురవుతున్న యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలనిఅన్నారు.వెల్దుర్తి మండలంలో తీవ్రమైన కరువులో కూరుకుపోయిన పచ్చిమిర్చి పత్తి రైతులను ఆదుకోవాలని కోరారు. అనంతరం ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కారం చేయాలని కోరుతూ సిపిఎం సిఐటియు మండల నాయకులు తాసిల్దార్ కి వినతి పత్రం సమర్పించారు.ఈ కార్యక్రమంలో రాజు,కే. రాముడు, మారెన్న, బద్రి సత్యం, దేవరాజు, వెంకటరాముడు, అనిల్, సంజీవ, మద్దయ్య, బాషా శీను, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వాలు ఇప్పటికైనా క్రీడలకు ప్రాధాన్యత ఇవ్వాలి

- టి.జి భరత్

కర్నూలు, సెప్టెంబర్ 04మనం న్యూస్ : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇప్పటికైనా క్రీడలకు ప్రాధాన్యత ఇవ్వాలని కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి టి.జి భరత్ అన్నారు. నగరంలోని ఎస్.ఎల్.ఎన్ గార్డెన్స్లో నిర్వహించిన 11 వ నేషనల్ లెవల్ ఓపెన్ కరాటే ఛాంపియన్ షిప్..2023 పోటీల ముగింపు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఓవర్ ఆల్ ఛాంపియన్ గా మొదటి స్థానంలో ఆంధ్రప్రదేశ్ జట్టు నిలవగా రెండవ స్థానంలో కర్ణాటక జట్టు నిలిచింది. విజేతలకు టి.జి భరత్ చేతుల మీదుగా ట్రోఫీలు అందించారు. అనంతరం టి.జి భరత్ మాట్లాడుతూ మన దేశంలో క్రీడలకు ప్రాధాన్యత లేదన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు క్రీడలకు ప్రాధాన్యత ఇస్తామని చెబుతున్నప్పటికీ చేసిందేమీ లేద న్నారు. బడ్జెట్ కేటాయింపులు ఉండవని, మౌలిక సదుపాయాలు కూడా కల్పించలేక పోతున్నారన్నారు. క్రీడల విషయానికొస్తే ఇతర దేశాలతో పోలిస్తే మనం సిగ్గు పడాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. తమ వంతుగా తమ టిజివి గ్రూప్స్ నుండి క్రీడలకు అవసరమైన సహకారం అందిస్తున్నామని.. ప్రభుత్వాలు పట్టించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. వేల కోట్ల రూపాయలు ఉన్న బీసీసీఐతో కేంద్ర ప్రభు త్వం చర్చిచి క్రికెట్‌తో పాటు ఇతర క్రీడలను అభివృద్ధి చేసేందుకు ముందుకు వస్తే బాగుంటుందన్నారు. ఇక ఈ పోటీలు నిర్వహించిన జి.కె.ఎం.ఎ. ఏపీ అసోసియేషన్ నిర్వాహకులను ఆయన అభినం దించారు. కర్నూల్లో చాలా అసోసియేషన్లు ఉన్నప్పటికీ క్రీడల నిర్వహణలో వీరు మాత్రం ప్రత్యేకమైన గుర్తింపు తెచ్చుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ టీం కోచ్ కీర్తన్, నేషనల్ బాడీ ప్రెసిడెంట్ ప్రేమ్, స్టేట్ బాడీ మెంబర్స్ హరి కిషన్, మహబూబ్, గోపి, నిర్వాహకులు జగదీష్, క్రీడాకారులు పాల్గొన్నారు.

విద్యుత్ చార్జీలు తగ్గించి యువతకు ఉపాధి కల్పించాలి

ఓర్వకల్లు, సెప్టెంబర్ 04, (మనం న్యూస్): నిత్యావసర వస్తువుల ధరలు, విద్యుత్ చార్జీలను వెంటనే తగ్గించి నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి నాగన్న డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో, మండల నాయకుడు మధుసూదన్ అధ్యక్షతన ధర్నా నిర్వహించి, నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నాగన్న మాట్లాడుతూ ఆగస్టు 30 నుండి సెప్టెంబర్ 4వ తేదీ వరకు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో కరపత్రాల పంపిణీ, సంతకాల సేకరణ, సచివాలయాల ఎదుట నిరసనలు, మండల కార్యాలయాల ఎదుట ధర్నా కార్యక్రమాల కోసం పిలుపునివ్వడం జరిగిందన్నారు. అందులో భాగంగా స్థానిక తహసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించినట్లు తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యుత్ చార్జీలతో పాటు పెట్రోల్, డీజిల్, గ్యాస్, నిత్యావసర సరుకుల ధరలన్నింటిని విపరీతంగా పెంచుతూ సామాన్య పేద ప్రజలపై పెనుబారాలను మోపుతున్నారని మండిపడ్డారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అప్పుల కోసం బిజెపి ప్రభుత్వం తానా అంటే తందానా అంటూ కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న విధానాలను ఏ రాష్ట్రంలో లేని విధంగా ఏపీలో అమలుపరుస్తున్నారని విమర్శించారు. వ్యవసాయ మోటార్లకు మీటర్లు బిగించడం, ప్రజల నుంచి చెత్త పన్ను వసూలు, ఇళ్లకు స్మార్ట్ మీటర్లు పెట్టడం వంటి ప్రయత్నాలు చేయడమే ఇందుకు నిదర్శనమన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విధానాల వల్ల అన్ని రంగాల వారు ఇప్పటికే తీవ్రంగా నష్టపోయారని, దీనికి తోడు ప్రస్తుతం వర్షాలు సక్రమంగా కురవక రైతులు, వ్యవసాయ కూలీలు పనులు లేక ఆర్థికంగా ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలను మానుకొని, ప్రజా అనుకూల విధానాలను అవలంబించాలన్నారు. లేనిపక్షంలో రాబోవు ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెబుతారన్నారు. అనంతరం ఉప తహసిల్దార్ సతీష్ కు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల నాయకుడు సుధాకర్, డివైఎఫ్ఐ నాయకుడు మహేష్, కెవిపిఎస్ నాయకుడు కష్ణుడు, పార్టీ సభ్యులు మల్లేష్, మాసుం భాష, సలాం భాష, బషీర్, రోషన్న, ఆకుల మధు, వెంకటేశ్వర్లు, హమాలీ కార్మిక సంఘం నాయకుడు ఎల్లరాజు, వ్యాకాసం నాయకుడు రామస్వామి పాల్గొన్నారు.

రాఘవుడి సేవాలో రాష్ట్ర చీఫ్ సెక్రటరీ జవహర్ రెడ్డి

మంత్రాలయం, సెప్టెంబర్ 04, మనం న్యూస్ : ఆధ్యాత్మికక్షేత్రం మంత్రాలయం రాఘవేంద్రస్వామి దర్శనార్థం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా. కే.యస్ జవహర్ రెడ్డి కుటుంబ సభ్యులతో సోమవారం వచ్చారు. వీరికి మఠం ఏఏఓ మాధవ్ శెట్టి, మేనేజర్లు యస్కే శ్రీనివాసరావు, వెంకటేష్ జోషి, సహయ మేనేజర్ ఐపి నరసింహ మూర్తి, జోనల్ మేనేజర్ శ్రీపతి ఆచార్ లు పూలమాలలు వేసి ఘన స్వాగతం పలికారు. ముందుగా గ్రామ దేవత మంచాలమ్మను దర్శించుకొని, మంగళహారతి ఇచ్చారు. రాఘవేంద్రస్వామి మూల బందావనాన్ని దర్శించుకున్నారు. వీరికి పీఠాధిపతులు సుభుదేంద్ర తీర్థులు శేషవస్త్రం కప్పి, ఫల మంత్రాక్షితలు, రాఘవేంద్రస్వామి మెమోంటో ఇచ్చి ఆశీర్వదించారు. అంతకుముందు మంత్రాలయంకు చేరుకున్న డా .కే యస్ జవహర్ రెడ్డికి మంత్రాలయం వైకాపా రాష్ట్ర యువజన సభ్యులు వై. ప్రదీప్ రెడ్డి పద్మనాభ తీర్థ వసతి గహంలో బోకే అందజేసి స్వాగతం పలికారు. అనంతరం గోశాల, ఏక శిలారామ విగ్రహా తయారీ ప్రాంతాన్ని, నూతన వసతి గహాలను పీఠాధిపతులు సుభుదేంద్ర తీర్థులతో కలిసి సందర్శించారు. వీరికి వెంట జిల్లా ఎస్పీ కష్ణకాంత్ , ఆదోని సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్, ఎమ్మిగనూరు డిఎస్పీ సీతారామయ్య, సిఐ శ్రీ నివాసులు, తహశీల్దార్ చంద్రశేఖర్, ఎస్ఐ వేణుగోపాల్ రాజ్, ఎంపిడివో మణి మంజరి, మాధవరం ఎస్ఐ కిరణ్ బాబు, సర్పంచ్ భీమయ్య, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు .

మహానందిలో హైకోర్టు న్యాయమూర్తి

మహానంది, సెప్టెంబర్ 04, మనం న్యూస్. మహానంది పుణ్యక్షేత్రంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి డివిఎస్ సోమయాజులు, శర్వాని దంపతులు పూజలు నిర్వహించారు. సోమవారం స్వామివార్ల దర్శనార్థమై వచ్చిన వారికి ఆలయ ముఖమండపం వద్ద ఈఓ చంద్రశేఖర రెడ్డి, వేదపండితులు, అర్చకులు స్వాగతం పలికారు. అనంతరం శ్రీకామేశ్వరి దేవి సహిత మహానందీశ్వర స్వామివార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయ ఆనవాయితీ ప్రకారం కళ్యాణ మండపంలో వేదపండితుల ఆశీర్వచనం మధ్య స్వామివార్ల ఫొటోను,ప్రసాదాలను అందజేసి కండువాతో సన్మానించారు. వారి వెంట నంద్యాల తాలూకా సి ఐ రవీంద్ర, తదితరులు పాల్గొన్నారు.

ఫిర్యాదులను నాణ్యతతో వేగవంతంగా పరిష్కరించండి

- జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్

స్పందన
ప్రజా సమస్యల పరిష్కార వేదిక

నంద్యాల ప్రతినిధి, సెప్టెంబర్ 04. మనం న్యూస్: జగనన్నకు చెబుదాం – స్పందన ఫిర్యాదులను ప్రజలు సంతప్తి చెందేస్థాయిలో నాణ్యతతో నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్ సంబంధిత ధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని వైఎస్సార్ సెంటినరీ హాలులో ప్రజా ఫిర్యాదుల స్వీకరణ స్పందన కార్యక్రమంలో కలెక్టరుతోపాటు డిఆర్వో పుల్లయ్య తదితర జిల్లాధికారులు ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులను స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్ మాట్లాడుతూ జగనన్నకు చెబుదాం – స్పందన కార్యక్రమం ద్వారా స్వీకరించిన ఫిర్యాదులను ప్రజలు సంతప్తి చెందేస్థాయిలో నిర్ణీత గడువులోగా వేగవంతంగా పరిష్కరించాలని అధికారులను సూచించారు. ప్రజా విజ్ఞప్తులను క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ జరిపి పరిష్కరించాలన్నారు. అర్జీదారులు సంతప్తి చెందే స్థాయిలో పరిష్కరించకపోతే మళ్లీ రీఓపెన్ అయ్యే అవకాశముందన్నారు. జగనన్నకు చెబుదాం ఆడిట్లో ప్రజలు అసంతప్తి చెందిన కేసులు, రీఓపెన్ దరఖాస్తులపై ప్రత్యేక దష్టికి సారించి పరిశీలించాలన్నారు.ప్రజా సమస్యల పరిష్కార వేదికలో కొన్ని వినతులు 1) నంద్యాల మండలం చాపిరేవుల గ్రామస్థులకు గవర్నమెంట్ వారు 1972 వ సంవత్సరములో ఎస్సీ,ఎస్టీ, బీసీ, బీసీ – ఈ వారికి మొత్తం 32 సభ్యులకు పాండురంగాపురం గ్రామంలో సర్వే నంబర్ 349/1 లో 8.50, 349/2లో 3.88 ఏకరాలు గల భూమిని డీ పట్టాగా చేయించి ఇచ్చినారని. మేము అప్పటినుండి ఆ భూమిని సాగు చేసుకొంటున్నామని అయితే భూమికి సంబంధించిన పత్రాలు, ఆన్లైన్ నందు పేర్లు గాని, పట్టాదారు పాసుపుస్తకాలు గాని లేవు. మా కుటుంబాలు ఈ భూముల పైనే ఆధారపడి జీవిస్తున్నామని మాపై దయవుంచి ఈసీ, ఆర్వోఆర్, ఆన్లైన్ లో మా పేర్ల మీద పట్టాదారు పాసుపుస్తకాలు ఇప్పించగలరని కోరుతూ జిల్లా కలెక్టర్కు దరఖాస్తు సమర్పించుకున్నారు.2) నంద్యాల పట్టణం నూనెపల్లెకు చెందిన బి.శశికళ నంద్యాల ఎమ్మార్వో కార్యాలయంలో జులై నెలలో లీగల్ హైర్ సర్టిఫికేట్ కోసం అప్లై చేస్తే ఇంత వరకు రాలేదని నాపై దయ వుంచి లీగల్ హైర్ సర్టిఫికేట్ ఇప్పించగలరని కోరుతూ జిల్లా కలెక్టర్కు దరఖాస్తును సమర్పించుకున్నారు.3) పాములపాడు మండలం కొత్త భానకచెర్ల గ్రామ వాస్తవ్యుడు శ్రీనివాసులు తన కుమారుడు అనారోగ్య కారణంగా మరణించాడని, నా భార్యకు కూడా ఆరోగ్యం సరిగా లేదని.... కూలీ పనులు చేసుకుంటున్న నాకు ఇంకా ఇద్దరు పిల్లలు ఉన్నారని... పోషణ నిమిత్తం ప్రభుత్వం తరుపున ఆర్థిక సహాయం అందించగలరు అని కోరుతూ జిల్లా కలెక్టర్కు దరఖాస్తు ను సమర్పించుకున్నారు.ఇంకా ఈ కార్యక్రమంలో 142 మంది అర్జీదారులు తమ సమస్యల పరిష్కారానికి జిల్లా కలెక్టర్ కు అర్జీలు సమర్పించారు. ఈ సమస్యలన్నీ విథిన్ ఎస్ఎల్వే లోగా పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ ఆదేశాలు జారీ చేశారు. జిల్లా రెవెన్యూ అధికారి పుల్లయ్య, ఇతర జిల్లా. దికారులు పాల్గొన్నారు.

పోస్టులు భర్తీ చేయాలని కళ్లకు గంతలు కట్టుకొని నిరసన

పత్తికొండ సెప్టెంబర్ 04, మనం న్యూస్: పత్తి కొండలో ఉన్నటువంటి పుచ్చకాయల మాడ రోడ్డులో ఉన్న ఏపీ మోడల్ పాఠశాల మరియు కళాశాల విద్యార్థులకు బోధించడానికి ఉపాధ్యాయులు ఏర్పాటు చేయాలని ఏ ఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో సోమవారం ఆర్డీవో కార్యాలయం ముందర కళ్లకుగంతలు కట్టు కొని నిరసన తెలియజేస్తూ ఆర్డిఓ మోహన్ దాస్కి వినతి పత్రం అందజేయడం జరిగింది ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపా ధ్యక్షుడు అల్తాఫ్ ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయ కులు మోహన్ మాట్లాడుతూ పత్తికొండలో ఏపీ మోడల్ స్కూల్ లో మరియు కాలేజీల్లో విద్యార్థులకు బోధించడానికి బోటనీ మాథె మాటిక్స్ జోయోలాజి ఇంగ్లీష్ టీచర్ లేరు అని తక్షణమే టీచర్స్ నియమించాలని ఎన్నోసార్లు అధికారులకు వినతి పత్రాలు అందించిన ఏక్కడ వేసిన గొంగళి అక్కడే ఉంది అని ఆగస్టు 28వతేదీన ఆర్డీవో కార్యాలన్నీ ముట్టడించిన అధికారులు స్పందించడం లేదని దాదాపుగా విద్యా సంవత్సరం మొదలై నాలుగు నెలలు కావస్తున్నా కూడా ఏపీ మోడల్ స్కూల్లో ఉపాధ్యాయుల పోస్టులు భర్తీ చేయలేకపోవడం చాలా సిగ్గుచేటు ఈ నిర్లక్ష్యానికి ముఖ్యంగా పత్తికొండ విద్యాశాఖ మొద్దు నిద్ర అని చెప్పవచ్చు జూన్ నెల నుంచి ఎంఈఓ, ఎమ్మార్వో, ఆర్డీవోకి వినతి పత్రాలు అందించినప్పటికీ ఆ వినతి పత్రాలు చెత్త బుట్టలోకి పోతున్నాయి తప్ప విద్యార్థుల పట్ల ప్రత్యేక దష్టి పెట్టి విద్యార్థుల సమస్యలు పరిష్కారం చేద్దామన్న ఆలోచన అధికారులకు పట్టడం లేదు,అని వీలై నంత త్వరగా ఉపాధ్యాయులను నియ మించాలని ఆర్డీవో కలెక్టర్ దష్టికి తీసుకొని పోయిన ఉపాధ్యాయులను ని యమించక పోవడం బాధాకరమైన విషయ మని వారు తెలిపారు వినతి పత్రం అందిం చిన అనంతరం ఆర్డీవో మాట్లాడుతూ కలెక్టర్ దష్టికి మీరు ఇచ్చిన వినతి పత్రం తీసుకొని పోయామని త్వరలోనే ఉపా ధ్యాయులను నియమిస్తారని చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ పట్టణ కార్యదర్శి రమేష్ మండల సహాయ కార్యదర్శి అహ్మద్ మండల ఉపాధ్యక్షులు హరి నాయకులు విష్ణు జావిద్ శివ హరి తదితరులు పాల్గొన్నారు

గోనెగండ్ల మండలాన్ని కరువు మండలంగా ప్రకటించి రైతులను ఆదుకోవాలి

సమరభేరి - ధర్నా
భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు)

గోనెగండ్ల, సెప్టెంబర్ 04, (మనం న్యూస్): మండల కేంద్రమైన గోనెగండ్లలోని స్థానిక ఎంపీడీవో కార్యాలయం ముందు భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్) ఆధ్వర్యంలో సోమవారం పెంచిన నిత్యావసర వస్తువుల ధరలను, విద్యుత్ చార్జీల భారాన్ని తగ్గించాలని, త్రాగు సాగు నీటి సమస్యలను పరిష్కరించి, గహాల పెండింగ్ బిల్లులు తక్షణమే ఇవ్వాలని, ప్రధానంగా గోనెగండ్ల మండలాన్ని కరువు మండలంగా ప్రకటించి రైతులను ఆదుకోవాలని కోరుతూ ధర్నా నిర్వహించారు.సిపిఎం మండల నాయకులు మారేష్ అధ్యక్షతన జరిగిన ధర్నా కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎండి ఆనంద్ బాబు, మండల కేంద్ర శాఖ కార్యదర్శులు కరుణాకర్, దండు ఖాజా లు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా రోజురోజుకు పెరుగుతున్న నిత్యవసర వస్తువుల ధరలకు అదుపు లేకుండా ఆకాశాన్ని అంటుతున్నాయన్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారం చేపట్టినప్పుడు 450 రూపాయలు ఉన్న వంట గ్యాస్ సిలిండర్ ధర ప్రస్తుతం 1200కు చేరిందని, ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం 200 రూపాయలు వంటగ్యాస్ సిలిండర్ ధర తగ్గించి డబ్బాలు కొట్టుకుంటుందన్నారు. అలాగే పెట్రోల్, డీజిల్ ధరలు రోజురోజుకీ ఆకాశాన్ని అంటుతున్నాయని, మేము అధికారంలోకి వస్తే విద్యుత్ చార్జీలు తగ్గిస్తామన్న రాష్ట్ర పాలకులు ఇచ్చిన మాటను గాలికి వదిలేసి ఇప్పటికీ 9 సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచారని విమర్శించారు. ప్రస్తుతం ట్రూ ఆఫ్ చార్జీలు, సర్ఛార్జీలు, కస్టమర్ చార్జీలు వంటి పేర్లతో రెట్టింపు భారాన్ని సామాన్య ప్రజలపై మోపడం బాధాకరమన్నారు. దేశంలో మరియు రాష్ట్రంలో యువత ఉద్యోగ ,ఉపాధి అవకాశాలు కరువై డిగ్రీ, పీజీ, పీహెచ్డీలు చదివిన యువత కూడా నేడు ఇతర రాష్ట్రాలకు వలస వెళ్లి కూలి పనులు చేస్తున్నారన్నారు. గోనెగండ్ల మండలంలో సరైన సమయంలో వర్షాలు రాక మండలంలోని రైతులు సంపూర్ణంగా నష్టపోయారని, గోనెగండ్ల మండలాన్ని కరువు మండలంగా ప్రకటించి రైతులను ఆదుకోవాలన్నారు. మండలంలో గాజు లదిన్నె ప్రాజెక్టు ఉన్న గోనెగండ్ల మండలానికి మాత్రం తాగు సాగు నీటి కరువు తప్పడం లేదని, కావున గాజులదిన్నె ప్రాజెక్టు నీటిని మండల ప్రజానీకానికి త్రాగు సాగునీటి కోసం కేటాయించాలని డిమాండ్ చేశారు. అలాగే మండలంలోని వివిధ గ్రామాల్లో రహదారులు, మురుగు కాలువలను నిర్మించి పెండింగ్ గహాల బిల్లులను గ్రామాల్లోని పారిశుధ్య సమస్యలను స్మశాన సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ మండల అధ్యక్షులు మాదన్న, కాటికాపరు సంఘం నాయకులు మల్లికార్జున రంగన్న, చర్మకారుల సంఘం నాయకులు చెవిటి రంగన్న, నాయకులు జి. రంగన్న, నరసింహుడు, దేవన్న, గిడ్డయ్య, మాణిక్యం, రంగన్న లతోపాటు గ్రామ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

విద్య వైజ్ఞానిక తరగతులను విజయవంతం చేయాలి

- క్లస్టర్ యూనివర్సిటీ వీసి సాయి గోపాల్ చేతుల మీద పోస్టర్ విడుదల
- పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి బి. మహేంద్ర బాబు

కర్నూలు, సెప్టెంబర్ 04, మనం న్యూస్ :ఈ నెల 8,9,10 తేదీలలో తిరుపతి నగరంలో జరుగు రాష్ట్ర విద్యా వైజ్ఞానిక తరగతులను విజయవంతం చేయాలని పీ.డీ.ఎస్.యూ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.మహేంద్ర బాబు పిలుపునిచ్చారు.సోమవారం స్థానిక కర్నూల్ పట్టణంలో క్లస్టర్ యూనివార్సిటీ నందు వైస్ ఛాన్సలర్ (వీసి) సాయి గోపాల్ చేతులు మీదుగా పోస్టర్ విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి బి. మహేంద్ర బాబు మాట్లాడుతూ పీ డీ ఎస్ యూ నిర్మాత కామ్రేడ్ జార్జిరెడ్డి జన్మించిన చిత్తూరు జిల్లా కేంద్రంలో తిరుపతి నగరంలో రాష్ట్ర విద్య వైజ్ఞానిక తరగతులు జరుగుతున్నాయని అన్నారు. మొదటిరోజు జార్జిరెడ్డి స్వగ్రామమైన చల్లవారిపల్లె నుండి ఎస్వీ యూనివర్సిటీ వరకు జార్జి రెడ్డి స్మారక బైక్ ర్యాలీ నిర్వహిస్తున్నామని ఈ ర్యాలీకి ముఖ్య అతిథులుగా జార్జిరెడ్డి సహచరులు ప్రదీప్ గారు, జార్జిరెడ్డి మూవీ హీరో డైరెక్టర్ హాజరైతారని అన్నారు. అదేవిధంగా 9,10 తేదీలలో తిరుపతి నగరంలో రాజకీయ క్లాసులో నిర్వహిస్తున్నామని అన్నారు. కేంద్రంలో మోడీ ప్రభుత్వం విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేయడానికి జాతీయ విద్యా విధానాన్ని ప్రవేశపెట్టిందని ఈ విద్యా విధానం ద్వారా విద్య కాసాయికరణ ప్రైవేటీకరణ చేస్తూ విద్య వ్యవస్థను నాశనం చేయడానికి పూనుకున్నాడని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ విద్యా విధానాన్ని అమలు చేస్తూ 3,4,5 తరగతులను విలీనం చేయడం ద్వారా 4200 ప్రాథమిక పాఠశాలలో మూసివేశారని అన్నారు. రాష్ట్రంలో ఏకోపాధ్యాయ ఉన్న పాఠశాలలు 9602 ఉన్నాయని అన్నారు. విశ్వవిద్యాలయంలో ప్రొఫెసర్ లేక విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. మెడికల్ విద్యను వ్యాపారంగా చేస్తున్నటువంటి జీవో నెంబర్ 107,108 రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న విద్య వ్యతిరేక విధానాలపై చర్చించి భవిష్యత్ కార్యచరణ రూపొందించు కోవడం కోసం రాష్ట్ర విద్య వైజ్ఞానిక తరగతులు జరుగుతున్నాయని ఈ తరగతులను జయప్రదం చేయాలని కోరుచున్నాము. ఈ కార్యక్రమంలో పీ డీ ఎస్ యూ జిల్లా ఉపాధ్యక్షులు రమణ కుమార్, నాయకులు అస్లాం, వీరేష్, రెహానా, సునీత, ప్రసాద్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఎల్.నగరం ఉప సర్పంచుగా షేక్ మహబూబ్ బాష

వెల్దుర్తి, సెప్టెంబర్ 04, మనంన్యూస్ వెల్దుర్తి మండల పరిధిలోనీ ఎల్. నగరం ఉప సర్పంచు గామూడవ వార్డు మెంబర్ షేక్ మహబూబ్ బాష ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు అధికారులు తెలిపారు. ఈమేరకు సోమవారం ఎన్నికల రిటర్నింగ్ అధికారులు,పంచాయతీ సిబ్బంది మహబూబ్ బాషాకు ధ్రువీకరణపత్రం అందజేశారు. అనంతరం కొత్తగా మంజూరు అయిన పింఛన్లను ఉప సర్పంచ్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. వైకాపా మద్దతుదారుడిగాఏకగ్రీవంగా ఎన్నికైన ఉప సర్పంచుకు మండల, గ్రామ స్థాయి అధికారులు, పంచాయతీ ఉద్యోగులుసన్మానించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు మాజీ జెడ్పిటిసి దేశాయి సమీర్ రెడ్డి ,విస్తరణ అధికారి నరసింహులు, పంచాయతి సెక్రటరీ దేవమ్మ, వైసిపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

సమాజ దేవాలయానికి నిజమైన రక్షకుడు

గోనెగండ్ల, సెప్టెంబర్ 04, (మనం న్యూస్): సమాజంలో దేనినైనా సాధించాలంటే అది కేవలం విద్య వలనే సాధ్యం కనుక ఆవిధ్యను అందించి అజ్ఞానమనే చీకటిలో ఉన్నవారిని విజ్ఞానమనే దారిని చూపి విద్యార్థుల జీవి తాలలో వెలుగులు నింపే గురువుల పూజించుకోవలసిన అవశ్యకత అందరిపై ఉందని యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి యస్. నరసింహులు అన్నారు. సోమవారం స్థానిక మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థిలో ఉన్న ప్రతిభా పాటవాలను గుర్తించి వాటికి మెరుగులు దిద్ది విద్యార్థుల ఉన్నతమైన భవిత్యానికి బాటలు వేసి నిరంతరం తనను తాను మలచుకుంటూ,పాఠాలు నేర్చుకుంటూ ఉండే ఉపాధ్యాయులు విద్యార్థులను భావి భారత పౌరులుగా తయారుచేసే ఉపాధ్యాయ వత్తి అంటే ఎంతో ఇష్టమని భావించి పుష్పాలలాగా పరిమలించే చిన్నారుల నవ్వులతో గడపడం అంటే ఇంకా ఇష్టమని చెప్పి ఉపాధ్యాయునిగా ఉపాధ్యాయ రంగంలో నికి ప్రవేశించి ఉపాధ్యాయ వత్తికే వన్నె తెచ్చిన మహనీయులు డాక్టర్ సర్వేపల్లి రాధాకష్ణన్.సర్వేపల్లి రాధాకష్ణన్ కీ ఉపాధ్యాయ వత్తిపై ఉన్న మక్కువకు చిహ్నంగా ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 5వ తేదీన ఉపాధ్యాయ దినోత్సవం జరుపుకుంటున్నామన్నారు.ఒకప్పుడు తల్లిదండ్రుల తర్వాత గురువునే తండ్రిగా భావించే పరిస్థితి అని ఇప్పుడు గురువంటే విలువలేని పరిస్థితికీ నేటి సమాజం వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ ఆధునిక యుగంలో గురువులను బరువుగా భావించి తమ భవిష్యత్తును నాశనం చేసుకుంటున్న సమాజం ఇప్పటికైనా మేల్కొని మెరుగైన సమ సమాజ స్థాపనకు వారదిగా ఉండే గురువులను పూజించుకోవలసిన అవసరం ఎప్పటికైనా ఉందని తెలుసుకోవాలన్నారు. విద్యార్థుల మంచి భవిష్యత్తుకు తోడ్పడుతూ విద్యారంగం పరంగా, భావోద్వేగ పరంగా, సామాజికంగా, ప్రవర్తన పరంగా విద్యార్థులకు ఎన్నో విషయాలు బోధించి విద్యార్థి సర్వతోముఖాభివద్ధికి మార్గ నిర్దేశం చేస్తున్న ఉపాధ్యాయులందరికి ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను అన్నారు.

తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తేనే ఆంధ్ర రాష్ట్ర అభివద్ధి

- హొళగుంద పట్టణంలో తెలుగుదేశం పార్టీ ''భవిష్యత్ కు గ్యారంటీ'' కార్యక్రమం
- వర్షంలోనూ కార్యక్రమం కొనసాగించిన నాయకులు, కార్యకర్తలు

హొళగుంద, సెప్టెంబర్ 04, మనం న్యూస్:ఆంధ్ర రాష్ట్రం అభివద్ధి చంద్రబాబునాయుడుతోనే సాధ్యమని, విజన్ ఉన్న నాయకుడు చంద్రబాబు అని హొళగుంద మండల తెలుగుదేశం పార్టీ నాయకులు అన్నారు. సోమవారము నాడు వర్షాన్ని సైతం లెక్కచేయకుండా హొళగుంద మండలం టిడిపి కన్వీనర్ డాక్టర్ తిప్పయ్య ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు''భవిష్యత్ కు గ్యారంటీ'' కార్యక్రమం చేపట్టారు.ఈ కార్యక్రమంలో భాగంగా హొళగుంద పట్టణంలో పలు కాలనీలలో పర్యటించి ఇంటింటికి తిరిగి తెలుగుదేశం పార్టీ మినీమేనిఫెస్టోను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా నాయకులు మా ట్లాడుతూ వైసిపి ప్రభుత్వం సంక్షేమం పేరుతో రాష్ట్ర అభివృద్ధిని గాలికి వదిలేసిందని, ఆంధ్ర రాష్ట్రం అభివద్ధి చెందాలంటే చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో లెగుంద మండల కన్వీనర్ తిప్పయ్య, సిబిఎన్ ఆర్మీ మోయిన్,సీనియర్ నాయకులు గాదిలింగ, జుమ్మ సలీం, తిప్పన్న, నూర్, రమంజీ, గోవిందు,మల్లయ్య, యువ నాయకులు మంజునాథ్ గౌడ్, సురేష్ గౌడ, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు కోట్ల యూత్, తెలుగుదేశం పార్టీ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

భారత ఓపెనర్ల జోరుకు వరుణుడు బ్రేక్.. ఓవర్లను కుదిస్తారా..?

భారత్, నేపాల్ మ్యాచ్‌కు మరోసారి వరుణుడు అంతరాయం కలిగించాడు. టీమిండియా ఇన్నింగ్స్ ఆరంభమైన రెండు ఓవర్లకే వర్షం మొదలైంది. ఈసారి చినుకులు పెద్దగా పడుతున్నాయి. దాంతో, స్టేడియం మొత్తాన్ని సిబ్బంది కవర్లతో కప్పేశారు. ఓపెనర్లు రోహిత్ శర్మ(4), శుభ్మన్ గిల్(12) ధాటిగా ఇన్నింగ్స్ ప్రారంభించారు. లక్ష్యం చిన్నదే అయినప్పటికీ రన్రేట్ దృష్టిలో పెట్టుకొని మొదటి ఓవర్ నుంచి నేపాల్ బౌలర్లపై విరుచుకు పడ్డారు. అయితే.. వర్షం కారణంగా ఓవర్లను కుదించే అవకాశం ఉంది. ఒకవేళ మ్యాచ్ రద్దు అయితే.. ఇరుజట్లకు చెరొక పాయింట్ కేటాయిస్తారు. మొదట బ్యాటింగ్ చేసిన నేపాల్ 230 పరుగులు చేసింది. యువ ఓపెనర్ అసిఫ్ షేక్ (58) అర్ధ శతకంలో జట్టు భారీ స్కోర్కు బాటలు వేశాడు. చివర్లో సొంపల్ కమీ (48) ధనాధన్ ఇన్నింగ్స్తో జట్టు స్కోర్ 200 దాటించాడు. 48వ ఓవర్లో షమీ కమీని ఔట్ చేశాడు. అదే ఓవర్లో సందీప్ లమిచానే (9) రనౌటయ్యాడు. చివరి వికెట్గా వచ్చిన లలిత్ రాజ్బన్షీ(0)ని సిరాజ్ బౌల్ చేయడంతో నేపాల్ 230 రన్స్కు పరిమితమైంది. భారత బౌలర్లలో జడేజా, సిరాజ్ మూడేసి వికెట్లు పడగొట్టారు.

ఫీల్డింగ్‌లో అట్టడుగున మన జట్టే

ఆసియా కప్‌లో నేపాల్తో జరిగిన మ్యాచ్లో టీమ్ ఇండియా పేలవమైన ఫీల్డింగ్ చేసింది. అపార అనుభవం ఉన్న ఆటగాళ్లు సైతం.. కొత్త కుర్రాళ్లలా తడబడి ప్రత్యర్థికి ఇతోధిక సాయం చేశారు. విరాట్ కోహ్లీ, శ్రేయస్ అయ్యర్, ఇషాన్ కిషన్ సులువైన క్యాచ్లు వదిలేసి విమ ర్శల పాలవ్వగా.. మిగిలిన వాళ్లు కూడా మైదానంలో పెద్దగా ఆకట్టుకో లేకపోయారు. తొలి 5 ఓవర్లలోనే నేపాల్ బ్యాటర్లు ఇచ్చిన మూడు క్యాచ్లు నేలపాలు చేశారు. దీంతో ఆ జట్టు మంచి స్కోరు చేయగలిగింది. ఇప్పుడు అనే కాదు 2019 వన్డే ప్రపంచ కప్ తర్వాత ఇతర జట్లతో పోల్చుకుంటే.. టీమ్ ఇండియా ఫీల్డింగే పేలవంగా ఉన్నట్లు గణాంకాలు చెబుతున్నాయి.

క్యాచ్ జారవిడిచిన కోహ్లీ

ఈ జాబితాలో 75.1 శాతంతో భారత్ తొమ్మిదో స్థానంలో ఉంది. చేతిలోకి వచ్చిన క్యాచ్లు కూడా వదిలేస్తారనే ముద్ర పడ్డ పాకిస్థాన్ ఈ జాబితాలో రెండో స్థానంలో ఉండటం గమనార్హం. 82.8 శాతం క్యాచ్లు పట్టే సామర్థ్యంతో ఇంగ్లండ్ అగ్రస్థానంలో ఉంది. పాకిస్థాన్ (81.6 శాతం), న్యూజిలాండ్ (80.9 శాతం) వరుసగా ద్వితీయ, తృతీయ ప్లేస్లో నిలిచాయి. బంగ్లాదేశ్ కూడా (75.8 శాతం) భారత జట్టు కంటే మెరుగైన స్థానంలో ఉండటం కొసమెరుపు. వన్డే ప్రపంచ కప్ ప్రారంభానికి ఇంకా నెల రోజుల వ్యవధి మాత్రమే ఉండగా.. మన వాళ్ల ఫీల్డింగ్ మేనేజ్మెంట్తో పాటు అభిమానులను కలవరపెడుతోంది.

భారత్ ఘన విజయం

పల్లెకెలె: ఆసియాకప్ 2023లో టీమిండియా తొలి విజయాన్నందుకుంది. నేపాల్తో సోమవారం జరిగిన మ్యాచ్లో డక్వర్త్ లూయిస్ ప్రకారం 10 వికెట్ల తేడాతో గెలుపొందింది. ఈ విజయంతో రోహిత్ సేన సూపర్-4కు అర్హత సాధించింది. వర్షం అంతరాయం కలిగించిన ఈ మ్యాచ్లో భారత ఓపెనర్లు రోహిత్ శర్మ(59 బంతుల్లో 6 ఫోర్లు, 5 సిక్సర్లతో 74 నాటౌట్), శుభ్మన్ గిల్(62 బంతుల్లో 8 ఫోర్లు, సిక్సో 67 నాటౌట్) అజేయ హాఫ్ సెంచరీలతో రాణించారు. ఈ మ్యాచ్లో టాస్ ఓడి బ్యాటింగ్కు దిగిన నేపాల్ 48.2 ఓవర్లలో 230 పరుగులకు కుప్పకూలింది. ఓపెనర్ ఆసిఫ్ షేక్(97 బంతుల్లో 8 ఫోర్లతో 58) హాఫ్ సెంచరీతో సత్తా చాటగా.. సోంపల్ కమీ(56 బంతుల్లో ఫోర్, 2 సిక్సర్లతో 48) తృటిలో శతకాన్ని చేజార్చుకున్నాడు. మరో ఓపెనర్ కుశాల్ భుర్టెల్(25 బంతుల్లో 3 ఫోర్లు, 2 సిక్సర్లతో 38) కీలక ఇన్నింగ్స్ ఆడాడు. భారత బౌలర్లలో మహమ్మద్ సిరాజ్(3/61), రవీంద్ర జడేజా(3/40) మూడేసి వికెట్లు తీయగా.. మహమ్మద్ షమీ, హార్దిక్ పాండ్యా, శార్దూల్ ఠాకూర్ తలో వికెట్ తీసారు. భారత ఆటగాళ్ల చెత్త ఫీల్డింగ్.. నేపాల్కు కలిసొచ్చింది. అనంతర టీమిండియా 20.1 ఓవర్లలో వికెట్ నష్టపోకుండా 147 పరుగులు చేసి సునాయస విజయాన్నందుకుంది. 231 పరుగు ల లక్ష్యంతో బరిలోకి దిగిన టీమిండియా ఇన్నింగ్స్కు వర్షం అంతరాయం కలిగిచింది. ఆట ఆగిపోయే సమయానికి భారత్ 2.1 ఓవర్లలో 17 పరుగులు చేసింది. భారీ వర్షం కారణంగా మ్యాచ్ గంట పాటు నిలిచి పోయింది. వర్షం తగ్గడంతో మ్యాచ్ను 23 ఓవర్లకు కుదించి భారత్ లక్ష్యాన్ని డక్వర్త్ లూయిస్ ప్రకారం 145గా నిర్ణయించారు.

మ్యాచ్ పున:ప్రారంభమైన తర్వాత భారత ఓపెనర్లు శుభ్మన్ గిల్, రోహిత్ శర్మ ధాటిగా ఆడారు. ఓవర్కో బౌండరీ బాదుతూ టీ20 ఫార్మాట్ తరహాలో చెలరేగారు. సందీప్ లమిచ్చనే బౌలింగ్లో సిక్సర్ బాదిన రోహిత్.. తన అసలు సిసలు ఆట చూపించాడు. గిల్ సైతం సిక్సర్తో వేగంగా ఆడే ప్రయత్నం చేశాడు. ఈ ఇద్దరి ధాటికి టీమిండియా 9 ఓవర్లలోనే 61 పరుగులు చేసింది. లమిచ్చనే వేసిన 11వ ఓవర్లో 4, 6 బాదిన రోహిత్.. మరుసటి ఓవర్లో మరో సిక్సర్ బాదాడు. ఇదే జోరులో మరో బౌండరీ బాదిన రోహిత్ 39 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. ఆ వెంటనే శుభ్మన్ గిల్ కూడా బౌండరీ బాది 46 బంతుల్లో అర్ధశతకం సాధించాడు. ఇదే జోరును చివరి వరకు కొనసాగించి మ్యాచ్ను ముగించారు.

మనం సినిమా
manamcinema

అసిస్టెంట్ పెళ్లిలో రష్మిక..

స్టార్ హీరోయిన్ రష్మిక మందన్న తన అసిస్టెంట్ పెళ్లికి హాజరైన సంగతి తెలిసిందే. హైదరాబాద్‌లో జరిగిన తన అసిస్టెంట్ సాయి పెళ్లికి రష్మిక హాజరవ్వడం, ఆమె రాకతో అక్కడున్న వారు ఆనందంతో పొంగిపోవడం అందర్నీ ఆకట్టుకుంది. ఐతే, నూతన జంటను ఆశీర్వదించే క్రమంలో రష్మిక ఇచ్చిన రియాక్షన్స్ నెటిజన్లను సైతం ఆకట్టుకుంటున్నాయి. ప్రస్తుతం దానికి సంబంధించిన ఫొటోలు, వీడియో వైరల్ అవుతున్నాయి. మొత్తమ్మీద తన అసిస్టెంట్ పెళ్లికి వెళ్లి రష్మిక తన పెద్ద మనసును చాటుకుంది. అన్నట్టు రష్మిక మందన్న ఇటు సౌత్ సినిమాలతో పాటు అటు బాలీవుడ్ సినిమాలను సైతం చేస్తోంది. ఇప్పటికే రష్మిక మందన్నకి పాన్ ఇండియా హీరోయిన్ ఇమేజ్ వచ్చింది. పైగా నేషనల్ క్రష్ ఇమేజ్‌తో తనదైన ఇమేజ్ సొంతం చేసుకుంది. ఇక రష్మిక హీరోయిన్‌గా నటించిన యానిమల్ రిలీజ్‌కి రెడీ అవుతోంది. ఇందులో రణ్ భీర్ కపూర్ హీం సందీప్ వంగా దర్శకత్వం వహించారు. అలాగే ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ పాన్ ఇండియా మూవీ పుష్ప 2లోనూ ఈ శాండిల్ వుడ్ బ్యూటీ నటిస్తోంది.

పవన్ వీరమల్లు రిలీజ్ అప్పుడే

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ దే కాల్ హిమ్ ఓ మరియు ఉస్తాద్ భగత్ సింగ్ చిత్రాలలో తదుపరి కనిపించనున్నారు. మరోవైపు క్రిష్ జాగర్లమూడి దర్శకత్వంలో హరిహర వీరమల్లు అనే పీరియాడికల్ ఫ్లిక్ చేస్తున్నాడు. రూల్స్ రంజన్ ప్రెస్ మీట్ సందర్భంగా చిత్ర నిర్మాత ఏఎమ్ రత్నం కొన్ని ఆసక్తికరమైన విషయాలను పంచుకున్నారు. హరి హర వీరమల్లు సినిమా షూటింగ్, విడుదల తేదీకి సంబంధించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. పవన్ కళ్యాణ్ గారు ఇతర సినిమాలు , రాజకీయాలతో కూడా బిజీగా ఉన్నారు. ఈలోగా, హరిహర వీరమల్లు పీరియాడికల్ డ్రామా కాబట్టి సెట్స్ వేయడానికి సమయం పడుతుంది. కాబట్టి సినిమా పూర్తి కావడానికి ఇంకొన్ని నెలలు పడుతుంది అని అన్నారు. 2023 చివరి నాటికి షూటింగ్ మొత్తం పూర్తి చేసి, ఎన్నికలలోపు సినిమాను విడుదల చేస్తాం అని తెలిపారు.

చీరకట్టులో అనసూయ సింగారం

లేటెస్ట్ ఫోజులతో ఎప్పటికప్పుడు యువతని చిత్తు చేస్తూనే ఉంది అనసూయ భరద్వాజ్. సోషల్ మీడియాలో అనసూయ భరద్వాజ్ శారీలో దిగిన ఫోజులు ప్రస్తుతం వైరల్‌గా మారాయి. చీరకట్టులో అనసూయ సింగారం.. ముఖ్యంగా ఆమె సొగసుల అందాల మయం నెటిజన్లను చాలా బాగా ఆకట్టుకుంటుంది. ఆ ఆకు పచ్చని పల్చటి చీరలో తన అందా లను చూపించింది అనసూయ. పైగా ట్రెడిషనల్ ఫోటో షూట్‌లో కూడా ఫైరింగ్ పోజులివ్వడం ఒక్క అనసూయకే చెల్లింది. దీంతో, అనసూయ ఫోటోలు సామాజిక మాధ్యమాలను షేక్ చేస్తున్నాయి, ఏది ఏమైనా అనసూయ అందాల డోస్ రోజురోజుకు పెరుగుతూ పోతుండటంతో నెటిజన్లు బెంబెలెత్తి పోతున్నారు. ఆమె అందాల దాడికి ఉక్కిరి బిక్కిరి అవుతున్నారు.

మీనాక్షి అందాల విధ్వంసం

సూపర్ స్టార్ మహేష్ బాబు హీరోగా త్రివిక్రమ్ దర్శకత్వంలో 'గుంటూరు కారం' సినిమా చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ సినిమాలో మీనాక్షి చౌదరి హీరోయిన్‌గా నటిస్తోంది. దాంతో మీనాక్షి చౌదరికి సోషల్ మీడియాలో ఫుల్ క్రేజ్ వచ్చింది. ఇప్పుడు ఆ క్రేజ్‌కి తగ్గట్టు మీనాక్షి చౌదరి మోస్ట్ గ్లామరస్ పిక్స్ సోషల్ మీడియాని షేక్ చేస్తున్నాయి. ముఖ్యంగా ఎరుపు అందాల లుక్స్‌లో మీనాక్షి చౌదరి మెరిసిపోతూ కనిపించింది. దీనికితోడు ఈమె హాట్ నెస్ చూస్తే ఐటమ్ హీరోయిన్లకి కూడా అసూయ కలుగుతుంది. ఆ స్థాయిలో మీనాక్షి చౌదరి గ్లామర్ హైలైట్ అయ్యింది. అసలు గత కొంత కాలంగా ఎప్పటికప్పుడు ఘాటు ఫోజులతో ఒక ఊపు ఊపేస్తోన్న మీనాక్షి చౌదరి.. ప్రస్తుతం మరో హాట్ ఫోటోషూట్‌తో కుర్రాళ్లకు పిచ్చెక్కించింది. మీనాక్షి చౌదరి ఫిట్‌నెస్ అండ్ గ్లామర్ విషయంలో ఎప్పుడూ కేరింగ్‌గా ఉంటుంది. అందుకే, మతిపోగొట్టే ఒంపు సొంపులతో తెగ ఆకట్టుకుంటోంది. రెడ్ కలర్ డ్రెస్‌లో నిలువెల్లా పరువాల మోత మోగిస్తూ మీనాక్షి చౌదరి ఇచ్చిన ఆ ఫోజులు విధ్వంసం ఐతే సృష్టిస్తున్నాయి. ముఖ్యంగా ఆమె క్లీవేజ్ అందాలు నాజూకైన హీరోయిన్లకు సైతం చెమటలు పట్టించే విధంగా ఉన్నాయి. మొత్తమ్మీద మీనాక్షి చౌదరి ప్రస్తుతం రచ్చ చేస్తోంది.

Printed and Published by VUPPARI RAMESH KUMAR on behalf of Navatharam Publications Private Limited, Printed at Sree Seshasai Enterprises D.No: 3-88, Gosala village, Penamaluru Mandal, Krishna District 521151(AP), And Published at H.No. 23-3-46, 1st Floor, Katamaraju vari Veedhi, Amaravathi Road, Naidu pet, Guntur (District), AP-522002. CHIEF EDITOR: VUPPARI RAMESH KUMAR. RNI Reg No.APTEL/2016/73939. Phone No.040-27819999. E-mail Id: editor@manamnews.com.